Vol. No. V
Book No. (3)

29th June, 1977
(Wednesday)
8 Ashadh, 1899 S.E.

# THE ANDHRA PRADESH

# Legislative Assembly Debates

## OFFICIAL REPORT

CONTENTS

| | PAGES |
|---|---|
| Oral Answers to Questions. | .. 257 |
| Short Notice Questions and Answers. | .. 278 |
| Written Answers to Questions (Starred) | .. 279 |
| Matters Under Rule 329 re: | |
| (1) Strike in Barium Chemicals at Kothagudem. | .. 281 |
| (2) Results of Intermediate and 7th Class examinations | .. 282 |
| (3) Strike by the workers of Indian Express | .. 284 |
| (4) Irregularities in the working of the Agricultural Development Bank, Repalle | .. 286 |
| (5) Non-availabilities of Text Books for students, in the market | .. 288 |
| (6) Implementation of the revised U.G.C. scales for the staff of the Engineering colleges | .. 289 |
| Calling Attention to Matters of Urgent Public Importance: | |
| (1) Decision of the Government on the report submitted by the study team on sugar cane | .. 295 |
| (2) Collection of tax under the Additional wet Assesment Act from the ayacutdars in Parvathipuram Taluq | .. 297 |

[Contd, on 3rd cove

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH,
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD.
197[illegible]

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Principal Officers*

***Speaker*:**

Sri R. Dasaratharama Reddy

*Deputy Speaker*:

Sri Syed Rahmat Ali

*Panel of Chairmen*:

1. Sri Kaza Ramanadham
2. Sri M. Narayan Reddy
3. Smt. T.E.S. Ananda Bai
4. Sri Vanka Satyanarayana
5. Smt. N. Vijayalaxmi
6. Sri Appanna Dora

*Secretary*:

Sri K. Sriramachari

*Deputy Secretaries*:

1. Sri E. Sadasiva Reddy
2. Sri D. L. Narasimham

*Assistant Secretaries*:

1. Sri M. Ramanadha Sastry
2. Sri S. Purnananda Sastry
3. Sri K. Satyanarayana Rao
4. Sri K. Kutumba Rao
5. Sri Md. Ghose Khan
6. Sri T.L. Balaram
7. Sri M. Viswanatham
8. Sri J.V. Ramana Murthy

***Chief Reporter*;**

Sri Habeeb Abdur Rahman

CONTENTS— (Contd.)

PAGES

Papers laid on the Table :

(1) Amendment to the Andhra Pradesh Excise (Intimation of unwillingness to tap the excise trees) Rules, 1974 .. 298

(2) Amendment to the Andhra Pradesh Rectified Spirit Rules, 1971 .. 298

(3) Annual Programme, The Budget for 1976-77 and the schedule of the staff of the A.P. Housing Board .. 298

Papers placed on the Table:

Report of the Decision of the B.A.C. ... 300

Presentation of the Report of the Committee on Welfare of Scheduled Castes .. 303

Messages from the Council ... 304

Announcement re :

Schedule of time for the receipt of amendments to Bills ... 304

Annual Financial Statment (Budget) for 1977-78, Voting on Demands for Grants ... 304

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

Ninth day of the Tenth Session of the Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 29th June, 1977.

The House met at half-past Eight of the Clock

( Mr. Speaker in the Chair )

## ORAL ANSWERS TO QUESTIONS

### DEVELOPMENT OF INDIAN MEDICINE

106—

*8672 Q.—Sri Ch. Parasuram Naidu (Parvathipuram):— Will the Minister for Health and Medical be pleased to state:

(a) in view of the great need of development of Indian Medicine and that too quite quickly, and effeciently is it not highly necessary and proper that a Director with high qualification in Indian Medicine is posted for the job; and

(b) whether the Government will allot more funds and institute extensive research into Ayurveda, and restore its past glory and utility ?

The Minister for Health (Sri K. Rajamallu) :—(a) The Department of Indian Medicine and Homoeopathy consists of different branches-each independent and separate from the other. The question of appointing a technical officer as the Head of Department was examined and a selection grade Deputy Collector was appointed for the present.

(b) The budget provision is made with reference to need for and availability of funds, The research Unit will be developed further, subject to availability of funds.

Sri Ch. Parasuram Naidu:— What are the qualifications of the present Director? Why a person who is competent in the job, that is, who is himself an expert in Indian Medicine is not posted on the job?

*An asterisk before the name indicates confirmation by the Member.

Will the Government be pleased to consider posting such a man so as to develop this indegenous medicinal system? What are the funds allotted now ?

Sri K. Rajamallu;— He has no any medical qualification. I have already explained in my answer that in view of the different branches of medicine, we have thought of appointing an executive officer. He belongs to the Deputy Collectors' cadre.

Sri Ch. Parasuram Naidu:— Indian medicine has gone out of use almost and also is not being well utilised. In view of that why should there be a person non qualified for the job. Simply an executive officer has been appointed. Instead, why not a person who is competent, qualified and who can very well develop the system and make suggestions for the purpose, be appointed ?

Mr. Speaker;— It is a repetition of the same question.

Sri K. Rajamallu;—In principle, I agree with the hon. member But the difficulty we are facing is that it does not consist of one particular medicine to appoint a particular man belonging to a particular medicine, There are four or five branches; Ayurveda, Unani, Homoeopathy, Yoga and Naturopathy. If we keep one officer belonging to one particular medicinal system, he must look after all other medicinal systems also. Keeping in view that particular point we have preferred to appoint an executive officer. That is the reason. Any how I will certainly keep in mind the suggestion made by the hon. member and examine it further.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ) :— అధ్యక్షా, 5 వైద్యాలకు సంబంధించి నటువంటి దానికి ఇన్‌ఛార్జిగా వేయడానికి స్పెషలిస్టు లేకపోవడం వల్ల వీరిని అడ్మినిస్ట్రేటరుగా వేసామని మంత్రిగారు అంటున్నారు. ఏ డిగ్రీ లేకుండా కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లకు చిట్కా వైద్యంలోను, ఇతర వైద్యాలలోనూ ప్రావీణ్యం ఉంటుంది. అలాగే ఈయనకు కూడా ఆయుర్వేదంలో డిగ్రీ లేకపోయినా చిట్కా వైద్యంలో ఎక్స్‌పీరియన్సు ఏమైనా ఉందా ? అడ్మినిస్ట్రేషనుకు జాయింటు సెక్రటరీ కాడరులో గతంలో రిటైరు అయిన డి. ఎమ్. ఎస్ లాంటి వారిని ప్రమోట్ చేసేవారు. ఇప్పుడు అటువంటి వారు అక్కరలేదని వీరిని వేసారా ? ఆయనకు ప్రావీణ్యత ఉందా ? లేకపోతే ఆ వైద్యంలో ప్రావీణ్యత ఉన్నవారిని వేయడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ కె. రాజమల్లు:—ఈ చిట్కాలలో ప్రావీణ్యత వీరికి అక్కరలేదు. ఆయన చూసేది కేవలం అడ్మినిస్ట్రేషన్. అది అడ్మినిస్ట్రేటివ్ పోస్టు. వారు వేరువేరు డిపార్టుమెంటు ఆఫీసర్లతో మాట్లాడి అక్కడ ఎటువంటి అభివృద్ధి చేయాలో అది చేస్తున్నారు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (యల్లారెడ్డి) :— ఇప్పుడు మనకు ఇండియన్ మెడిసిన్ చాలా అవసరం ముఖ్యంగా రూరల్ ఏరియాలలో చాలా అవసరం. చాలా మందికి ఆయుర్వేదంపైన నమ్మకం ఉంది. ఇప్పుడు ఒక నాన్ ఎక్స్‌పీరియన్స్‌డ్ మాన్‌ను తీసుకొని వచ్చి అక్కడ పెడితే ఆయన ఏమి చేయగలడు ? ఒక డిప్యూటీ కలెక్టరును తీసుకొని వచ్చి వేయడం బాగుండదు క్వాలిఫైడ్ పర్సన్స్ దొరకకపోతే రిటైరు అయినవారిని వేస్తే బాగుంటుంది కదా ?

శ్రీ కె. రాజమల్లు:— రిటైరు అయిన ఆఫీసర్సులో 4,5 సబ్జక్టులలో ప్రావీణ్యత ఉన్నవారు ఎవరూ లేరు. అందుకే అలాగ చేయవలసి వచ్చింది. ఇండియన్ మెడిసిన్ అభివృద్ధి చెందడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నాము. ఎక్కడైతే ఇండియన్ మెడిసిన్‌కు సంబంధించిన హాస్పిటల్సు ఉన్నాయో వాటిని అలోపతిక్ హస్పిటల్సుగా కన్వర్టు చేయాలని చాలామంది గౌరవసభ్యులు చెబుతున్నారు అందువల్ల అందరి సహకారంతో దానిని అభివృద్ధి చేయడానికి అవకాశాలు ఉన్నాయి.

శ్రీ కోన ప్రభాకరరావు (బాపట్ల) :— ఇప్పుడు ఈ ఆయుర్వేదం రిసెర్చి సెంటర్సు ఎక్కడెక్కడ ఉన్నాయి ? వాటికి ఏ స్టాటస్ ఇచ్చాము మనం. ఇయర్లీ వాటికి ఎంత ఎలాట్‌మెంటు జరుగుతున్నది ?

శ్రీ కె. రాజమల్లు :— 1956–57 లో 30 పడకల ఆయుర్వేద హాస్పిటలు ఒకటి హైదరాబాద్‌లో స్థాపించబడింది. రీసెర్చి ఆఫీసర్సు ఇద్దరు అసిస్టెంట్సు ఉన్నారు. అడిషనల్‌గా చిల్డ్రన్ డిసీజెస్‌కు 10 బెడ్సు శాంక్షన్ చేయడం జరిగింది. సూల నొప్పులలో కూడా వారు చేస్తున్నారు. కమల అండ్ ఎలాయిడ్ కండిషన్, ప్రమేయ అండ్ ఎలాయిడ్ కండిషన్, ప్వాయిదు ఆఫ్ అలాయిడ్ కండిషను, గర్భిణీ జనియా ప్వాయదు, గర్భిణీ జనియా పాండు, పక్కా వైద్య ఆఫ్ చిల్డ్రన్, ఎతిసార్ ఆఫ్ చిల్డ్రన్.

శ్రీ ఎన్. వెంకటరత్నం (గుంటూరు-2) :— అది ఏ లాంగ్వేజి ?

శ్రీ జె. వెంగళరావు : — అది ఆయుర్వేద లాంగ్వేజి.

*శ్రీ జి కోటయ్య (చీరాల) :— అధ్యక్షా, ఆయుర్వేదంలో మూలికలు చాలా ప్రధానమైన పాత్ర వహిస్తాయి మన ఆంధ్ర దేశంలో ఏ ఏ మూలికలు ఎక్కడెక్కడ దొరుకుతాయి ? ఈ మూలికలు ఏ ఏ రోగాల మీద పని చేస్తాయో పరిశీలన చేయించారా? చేయించకపోతే పరిశీలన చేయించి దానిమీద ఒక రిపోర్టు తీసుకొని వస్తారా ?

శ్రీ కె. రాజమల్లు :— మరొక ప్రశ్న వేయండి. తప్పకుండా ఆ సమాచారం తెప్పిస్తాము.

Sri Ch. Parasuram Naidu :— My question in clause (b) is with regard to research. Therefore there can be no separate question. It should be answered as an immediate supplementary in this question itself.

శ్రీ డి. వెంకటేశం (కుప్పం) :— ఆయుర్వేదంలో ఎక్కువ క్వాలిఫైడ్ పర్సన్సును పోస్టు చేసామని అన్నారు. ఇప్పుడు ఆయుర్వేద శాస్త్రం ఉందా ? ఉంటే ఎవరికైనా కోచింగు ఇస్తున్నారా ? ఈ ఆయుర్వేదం రోజారోజుకు దిగజారి

తున్నది. దీనిని ఆలోపతిక్‌గా కన్వర్టు చేయాలనే ఉద్దేశం కూడా తమకు ఉందని అన్నారు. ఈ ఆయుర్వేదం చాలా ముఖ్యమైనది. కనుక మీ దగ్గర ఎటువంటి గ్రంధాలు ఉన్నాయో చెబుతారా ?

శ్రీ కె. రాజమల్లు :— ఆయుర్వేదం సంపూర్ణంగా బ్రతికి ఉంది. దానికి సంబంధించి ఏ ఏ గ్రంధాలు ఉన్నాయి అనే ఇన్ఫర్మేషను ఇప్పుడు నా దగ్గర లేదు. గౌరవ సభ్యులు వేరే ప్రశ్న వేస్తే ఏ ఏ గ్రంధాలు ఉన్నాయనే సమాచారాన్ని తెచ్చి పెడతాను.

*శ్రీ బి. రామశర్మ (దేవరకొండ) :— ఆయుర్వేదానికి సంబంధించి మన రాష్ట్రంలో వన మూలికలు దొరికే అవకాశాలు విస్తారంగా ఉన్నాయి. శ్రీశైలం ప్రాంతంలో నల్లమల అడవులలో ఉన్నాయి. ఈ ఆయుర్వేద వైద్యాన్ని అభివృద్ధి చేయడానికి ఎక్కువ సెంటర్సు స్థాపించడం జరుగలేదు. ఇకముందైనా దీనిని అభివృద్ధి చేయడానికి అలాంటి సెంటర్సు స్థాపించి గ్రామీణ ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రయత్నం చేస్తారా ?

శ్రీ కె. రాజమల్లు:—ప్రభుత్వ కార్యక్రమం కూడా దానిని అభివృద్ధిచేయాలనే.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి (గురజాల) :—ఈ ఆయుర్వేదంలో సిద్ధమకర ధ్వజం అని ఒకటి ఉంది అట కదా. దానిని కొంచెము బాగా తయారు చేయించి గట్టిగా జవాబులు చెప్పడానికి మంత్రులకు కూడా సప్లయి చేస్తారా ?

8-40 a.m శ్రీ జె. వెంగళరావు :—మంత్రులకే ఎందుకు, గౌరవసభ్యులకు కూడా సప్లయి చేస్తారు.

శ్రీ సి.వి.కె. రావు (కాకినాడ) :— ఇండియన్ మెడిసన్ అన్నప్పుడు ఇది వెస్ట్రన్ మెడిసన్‌కు కౌంటర్ పార్టుగా ఆలోచిస్తున్నారా? మెడిసన్ అన్నప్పుడు రోగాలను నిర్మూలించేది, ఆరోగ్యం కలుగచేసేది అన్నప్పుడు, ప్రపంచంలో ఎంతోమంచిది అయినటువంటి పరిశోధనకు ఈ దేశం, ఈ దేశంలోని ఆరోగ్యవేత్తలు పూనుకోడం మంచిదిగానీ ఈవిధమైనటువంటి సెక్టేరియన్ దృక్పథంతో వ్యవహరించడం ఏమిటి? ఎప్పుడైనా ప్రభుత్వం దీని విషయంలో పరిశీలించిందా ?

శ్రీ కె. రాజమల్లు :— సెక్టేరియన్ దృక్పథం ఎక్కడ ఉందో నాకు కనిపించడము లేదు. గౌరవసభ్యులు ఎక్కడన్నా చూసి ఉంటే, నాకు చూపిస్తే నేనుచూస్తాను.

శ్రీ జె. దామోదరరావు (బుగ్గారం) :—హోమియోపతికి ఒక డిప్యూటీ డైరక్టరునో, జాయింట్ డైరెక్టరునో క్వాలిఫైడ్ హోమియోపతి వాళ్ళనో, క్వాలిఫైడ్ నేచురోపతి వాళ్ళనో వేసి ఒక డైరక్టరును ఇండియన్ మెడిసన్‌కు ఆయుర్వేదంలో అనుభవం ఉన్నవారిని వేయడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ కె. రాజమల్లు :— వేరే వేరే డిపార్టుమెంట్సుకు దేనికి దానికి డెప్యూటీ డైరక్టర్సు ఉన్నారు. హోమియోపతికి వేరే, ఆయుర్వేదానికి వేరే ఉన్నారు. ఒక్కొక్క దానికి డైరక్టరును వేయాలన్నదే సమస్యగా ఉన్నది.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— మందులు తయారు చేయడానికి వన మూలికలు మన ప్రాంతంలో నల్లమల అడవులలో ఉన్నాయా, ఎక్కడెక్కడ ఉన్నాయి అనేది పరిశీలన చేయించారా ? ఈ చెట్లు ఎట్లా ఉంటాయో గుర్తించడానికి విద్యార్థులకు నేర్పుతున్నారా ?

శ్రీ కె. రాజమల్లు :— ఈ సమాచారం ఉన్నది. ఇప్పుడు నా దగ్గర లేదు ఇదివరకే సర్వే చేశారు. ఎక్కడెక్కడ ఏ మూలికలు దొరుకుతాయి అనేది తరువాత ఆ సమాచారం మీకు అందచేస్తాను. ఆ చెట్లూ, ఆకులు ఎట్లా ఉంటాయి అనేది తెలుసుకునేందుకు విద్యార్థులకు నేర్పుతున్నారు.

### DERECOGNITION OF ANDHRA AYURVEDA PARISHAD, VIJAYAWADA BY THE GOVERNMENT

107—

*9264 Q.—Sri Nissankara Rao Venkata Ratnam :—Will the Minister for Health and Medical be pleased to state:

(a) whether the Government derecognised the Andhra Ayurveda Parishad, Vijayawada in its G. O. Ms. No. 100, Health, Dated 21-2-1976,

(b) whether procedure laid down under Section 21 of Indian Medicine Central Council Act of 1970 was followed before derecognising the Parishad;

[c] whether Vidya Vidwan of the parishad is recognised under second schedule of Indian Medicine Central Council Act of 1970, and

(d) the number of qualified candidates from the parishad awaiting registration by State Board ?

Sri K. Rajamulu :—(a) Yes, Sir.

(b) No Sir. The Central Council for Resharch in Indian Medicine has to follow the procedure for derecognition of any qualifications under sec. 21 of Ind'an Medicine Central Council Act, 1970. So far as Andhra Act XXVI of 1956 is concerned, Board of Ayurveda constituted under that Act has to send a report to the Government for derecognition of any institution and the Government have to issue orders in the light of the report of the Board of Ayurveda, The Andhra Board is defunct· The State Government have taken action on the recommendation of the Director of Indian Medicine and issued orders derecognising "Vaidya Vidwan" qualification.

(c) Yes, Sir.

(d) 13 (Thirteen)

శ్రీ ఎన్. వెంకటరత్నం :— చాలా గ్రేవ్ ఇర్రెగ్యులారిటీ, ఈ ఇండియన్ మెడిసన్‌లో జరుగుతున్నది. దీ కి సమాధానం చెబుతూ నో అన్నారు. ఇండియన్ మెడిసన్ సెంట్రల్ కౌన్సిల్ ఏక్టు 1970 అనే సెంట్రల్ ఏక్టు ఉంది. అందులో సెక్షన్ 21 లో డిరికగ్నిషన్ చేయాలంటే ఫాలో కావలసిన ప్రొసీజర్ ఉంది. దాని ప్రకారం ఒక ఇన్స్పెక్టరుగాని, విజిటర్ గాని కేంద్ర ప్రభుత్వానికి ఒక రిపోర్టు

ఇవ్వాలి. దానిమీద కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి వ్రాయాలి దానిమీద రాష్ట్ర ప్రభుత్వం ఆ సంస్థకు నోటీసు ఇవ్వాలి వాళ్ల దగ్గిర సంజాయిషీ తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి వ్రాయాలి డిరికగ్నయిజ్ చేయమని. అప్పుడు కేంద్ర ప్రభుత్వం చేయాలి. ఇదీ ప్రొసీజర్. ఆ ప్రొసీజర్ ఫాలో కాలేదు. ప్రొసీజరు ఫాలో కానప్పుడు ఇది ఎట్లా డిరికగ్నయిజ్ చేశారు ?

శ్రీ కె. రాజమల్లు :— బోర్డు ఆఫ్ ఆయుర్వేద ఏక్టు 26 ఆఫ్ 1956 క్రింద కాన్‌స్టిట్యూట్ చేశారు. ఆ ఏక్టు క్రింద వాళ్ళు రికమెండు చేయాలి. కాని అది రికమండు చేయడానికి అది డిఫంక్టు అయింది. అందువల్ల డిపార్టుమెంటు వాళ్ళే ఏక్షన్ తీసుకున్నారు.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— ఇది సెంట్రల్ ఏక్టు. మన ఏక్షన్ దీనికి లోబడి ఉండాలి. ఇందులో సెకండు షెడ్యూలులో ఈ బెజవాడ సంస్థ గుర్తించబడింది. దీనిని డిరికగ్నయిజ్ చేయాలంటే సెక్షన్ 21 ప్రకారం దానిలో ఉన్న ప్రొసీజర్ ప్రకారం చేయాలి. ప్రొసీజర్ ప్రకారం చేయలేదని మంత్రిగారు ఒప్పుకొంటున్నారు. ప్రొసీజరు ప్రకారం చేయనప్పుడు దానిని ఎట్లా డిరికగ్నయిజ్ చేస్తారు?

శ్రీ కె. రాజమల్లు :— మన దగ్గిర కూడా ఒక ఏక్టు ఉంది ఈ ఏక్టు 26 ఆఫ్ 1956 ప్రకారం ఈ బోర్డు ఆఫ్ ఆయుర్వేద కాన్‌స్టిట్యూట్ అయింది. వాళ్ళు రికమెండు చేయందే మనం ఏక్షన్ తీసుకోడానికి వీలు లేదు. రికమెండు చేయడానికి అది డిఫంక్టు అయివుంది అదే కారణం.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— ప్రొసీజరు ఫాలో కాలేదని మీరు అంటున్నారు కాబట్టి, చేసింది ఇల్లీగల్ కాబట్టి, దానిని మళ్ళీ రికగ్నయిజ్ చేయడానికి చర్య తీసుకుంటారా ?

శ్రీ కె. రాజమల్లు :— చేస్తామండి.

Sri A. Sreeramulu (Eluru) ;—There are two aspects in the question. One is the Central Act. The second is the State Act No. 26 of 1956. According to the State Act any title or Degree can be derecognised on the recommendation of the State Board of Ayurveda is defunct. I want to know why the State Board has been kept defunct and what steps the Government is taking to revive the Board.

Sri K. Rajamallu :—A number of times I have said, Sir that it was derecognised when the Board was not functioning. In order to remove all these difficulties I was about to introduce an Integrated Bill in the House last time. I requested you and the members also. For want of time it was not allowed to be introduced in the House. If that Bill is introduced and passed we can remove all these difficulties.

శ్రీ ఎ. శ్రీరాములు :— స్టేటు ఏక్టు 29 ఆఫ్ 1956 క్రింద బోర్డు ఆఫ్ ఆయుర్వేద కాన్‌స్టిట్యూట్ అయింది. అది డిఫంక్టు అయింది అని చెప్పారు. దానిని రికాన్‌స్టిట్యూట్ చేయడానికి డిఫికల్టీ ఏమి ఉంది ? మరొక కాంప్రహెన్సివ్ బిల్లు రావలసిన అవసరం ఏమి ఉంది ?

శ్రీ కె. రాజమల్లు:—రీ ఇన్‌స్టిట్యూట్ చేయడానికి, ఆంధ్రకు ఒక బోర్డు ఉంది. తెలంగాణాకు ఒక బోర్డు ఉంది ఆ రెండింటిని కలిపి ఒక బిల్లు తీసుకురావాలని అనుకున్నాం. ఆ బిల్లు సిద్ధంగా ఉంది ఆ బిల్లు అయిపోతే ఈ ఇబ్బందులు లేకుండా పోతాయి.

## STUDENTS ADDICTING TO DRUGS

108—

*9146 Q.—Sri Nissankara Rao Venkata Ratnam :—Will the Minister for Health and Medical be pleased to state :

(a) whether it is a fact that addiction to drugs and free access to pornography has since increased in teenage boys and girls of Universities and urban areas,

(b) whether it has been causing insanity and mental imbalance among them,

(c) whether it has also been causing great concern to medical authorities of Mental Health Hospitals of our State; and

(d) the steps taken to prevent its accessibility ?

Sri K. Rajamallu : —

(a) Yes, Sir,

(b) Dependence on drugs during situational stress leads to habituation and addiction which becomes a definite psychiatric problem.

(c) Yes, Sir.

(d) In addition to treatment by drugs usual psychotherahutic procedures are being adopted in dealing with these cases by way of counselling and proper guidance. As regards pornography, the Inspector Generol of Police has been requested to issue suitable instructions to all concerned to eradicate the evil.

శ్రీ ఎన్. వెంకటరత్నం :—ఎ.బి. కి ఎస్ అన్నారు. సమస్య మీ దృష్టికి తీసుకురావడానికి ఒక చిన్న పేపేజి మే 25న ప్రెస్‌లో వచ్చింది చదువుతాను

"Addiction to drugs free access to pornography had been leading the teenaged boys and girls in the University and urban areas to insanity and mental imbalance, which had been causing great concern to the authorities in Andhra Pradesh.

Superintendent of the institute of Mental Health and Mental Hospital Dr. G. Neelakantharaj Yadav told Samachar here today that of late several cases of teenaged boys who had developed mental illness were being reported to the institute.

He said that this has increased due to the addiction to drugs like LSD and other intoxicants among the students.

He said that with an easy access to drugs and full exposure to pornographic literature and liquor, mental imbalances were becoming prevalant among students specially the teenagers. . ..

Besides 'social permisiveness and inadequate parental supervision' was further aggravating the problems.

Deputy Superintendent of the Hospital Dr. P.T. Chandramouli said that 'social permisiveness'' had led the girls to take to the 'pill' for prevention of pregnancies'' పోర్నోగ్రఫి, డ్రగ్స్ స్లీప్ కాజింగు, స్లీపు ప్రివెంటింగ్ పిల్సు ఇవన్ని ఉన్నాయని డాక్టర్లు ఆందోళన పడుతున్నారు. కాబట్టి దీని మీద ఏమి స్టెప్సు తీసుకుంటున్నారు?

Sri K. Rajamallu:— The Director of Medical Services has reported that from the case histories of mentally ill patients it is evident that a tendency to take drugs like calmpose or liquor at the time of stressful situation is on the increase. We have alerted the police to see where these drugs are sold, the places are detected and punishment given to those people who indulge in their sale. At the same time, we will have to educate the students. We are doing it, Sir.

8-50 a. n. శ్రీ ఎన్. వెంకటరత్నం :— ఇందులో ప్రత్యేకంగా ఉన్నది పరీక్షల టైములో నిద్ర రాకుండా ఉండడానికి, పరీక్షలు అయిపోయిన తరువాత నిద్రరావడానికీమాత్రలు వేసుకుంటున్నారని. దీనివల్ల యువతీ యువకుల ఆరోగ్యం చెడిపోతోందని కనుగొన్నారు. అలాగ ఈ నిద్ర మాత్రలు వేసుకోకుండా ఉండడానికి ఇవి దొరక్కుండా చేయడంగాని లేకపోతే డాక్టర్లుచేత ప్రిస్క్రిప్షన్సు నిరోధించమని గాని మొదలైన చర్యలు తీసుకుంటున్నారా?

శ్రీ కె. రాజమల్లు :—నేను మా మెడికల్ డిపార్టుమెంటు అధికారులతో మాట్లాడాను. They are expressing their difficulties. It is difficult. Some very important officer's children have been addicted to these drugs. The parents are very much worried. We have only to counsel the children to see that these drugs are not taken and that part of work is being done.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— పరీక్షల టైములో నిద్రరాకుండా ఉండడానికి మాత్రలు తీసుకుంటారు. తరువాత మళ్లీ నిద్ర రావడానికి తీసుకుంటారు. ఇది నేను స్వయంగా చూశాను. In foreign countries my children used to take అందువల్ల వారి ఆరోగ్యము పాడయినట్లు కనబడలేదు. ఇది కాకుండా వేరే కేడ్రిన్ మొదలైన డ్రగ్సు ఉన్నాయి. ఈ హాస్పిటల్సులో కూడా రోగులకు ఇచ్చేవాటిని డాక్టర్లు కూడా తీసుకోవడానికి అలవాటు పడ్డారు. ఆ విషయం మీకు తెలుసా?

శ్రీ కె. రాజమల్లు :— మీకన్నా బాగా తెలుసు. ఈ సమస్య ఆఫీసర్లతో మాట్లాడడం అనేకసార్లు జరిగింది. పోలీసులను కూడా ఎలర్టు చేశాము. దొంగతనంగా ఇటువంటివి అమ్మేవారిని పట్టుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నాము. తీసుకోవలసిన అన్ని చర్యలు తీసుకుంటున్నాము.

Sri K. Prabhakara Rao (Bapatla) :— What exactly the instructions you have given to the Police and When? What is the follow-up action made by the Police ?

Sri K. Rajamallu :— They are searching for these places where the drugs are being sold.

Sri K. Prabhakara Rao :—When have you given instructions to the Police.

Sri K. Rajamallu :—A year ago I had a discussion with them. They are keeping a constant watch.

Sri A. Sriramulu : —This is a stupeadous problem relating to the social-economic set-up of our country. We have to go deeper into the problems of youth. Mere restrictions on the use of sedatives is not going to solve the problem, That is why the question must be addressed to the Chief Minister and Education Minister. These are the two concerned Ministers who should answer. Is the Government prepared to take some action in regard to the free circulation of this pornographic material; I think it is possible under the Objectional Press Act or some such thing, Goverument has got power to prohibit the circulation.

శ్రీ జె. వెంగళరావు :—అన్ని ఫ్రీడమ్స్ రెస్టోర్ అయ్యాక మనము ఎక్కడ చేయగలము; all freedoms are restored.

Sri A. Sriramulu :—The Chief Minister is not understanding the question. Even after restoration of freedoms, reasonable restrictions ean be imposed in the interests of the security of the State and the nation. This is what is contained in the fundamental rights of the Constitutions. The Government has always the power to impose reasonable restrictions for the growth of the nation and circulation of such obscene material is certainly going to harm the interests of the youth. Government has always the power, Is the Government thinking on these lines and prohibit the circulation of this ponographic material.

Sri K. Rajamallu :—I will certainly examine this aspect.

Sri A. Sriramulu :—It is not for the Health Minister, there is precious little that he can do.

Sri E. Ayyapu Reddy :— The Chief Minister has said that because now freedoms have been restored, it is not possible to prohibit pornography. It is the opinion of the Government that the restoration of the freodoms disables them from taking action and imposing reasonable restrictions. It is Chief Minister's observation a

reflection onthe Central Government. Is this the way in which the Chief Minister understands the freedoms.

శ్రీ జె. వెంగళరావు :— రిఫ్లెక్షను ఏమీలేదు. వారిని ఆటంక పెట్టాలంటే లాయర్సు యొక్క సలహా తీసుకోవాలి. తీసుకుంటే కాని ఏమీ చేయలేము.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— గవర్నమెంటు యొక్క ఉద్దేశము ఫ్రీడమ్సు వచ్చేశాయి కనుక వారిని ఏ విధంగాను రిస్ట్రిక్టు చేయడానికి వీలులేదనేనా. దొంగతనాలు, ఖూనీలు, పోర్నోగ్రఫీ మొదలైన అక్రమాలు అరికట్టడానికి వీలులేదనేనా తమరిభావం రాజ్యాంగము యొక్క ఫ్రీడమ్సు అలాంటిదనేనా తమరు అర్థము చేసుకున్నారు.

శ్రీ జె. వెంగళరావు :— ఇప్పుడు ఉన్న లా ప్రకారం ఏదయినా ఉంటే చేయగలుగుతాము, కొత్తగా ఏమీ చేయలేము.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— లా ప్రకారం రీజనబుల్ రిస్ట్రిక్షను పెట్టవచ్చు. పోర్నోగ్రఫీ రిస్ట్రిక్టు చేయవచ్చు. So long as they do not impede the progress of the people, freedoms will be there, but if they are going to impede.

శ్రీ జె. వెంగళరావు :— ఎగ్జిస్టింగు లా ప్రకారం తప్ప మనము కొత్తగా లా ఏమీ చేయలేము.

శ్రీ కోన ప్రభాకరరావు :— పాయింట్ ఆఫ్ ఆర్డరు. నా పాయింటు ఆఫ్ ఆర్డరు ఏమిటంటే అసలు పాయింటు ఆఫ్ ఆర్డరుకు స్కోపు ఏమిటి ? ఎందుకంటే ఇప్పుడు దాదాపు ఈ ఎసెంబ్లీలో ప్రతి మెంబరు పాయింట్ ఆఫ్ ఆర్డరు అనడం ఉపన్యాసాలు ఇవ్వడం జరుగుతోంది.

Sri S. Jaipal Reddy :— It is not a point of order.

Mr. Speaker:— It is not for you to say; it is for me to say.

Sri Kona Prabhakara Rao:—I have not finished my point of order.

Mr. Speaker:— This is a matter which has defied solution. I do not think it can be solved in future either. This is one of the privileges being abused. That is all what I can say.

Sri C.V.K. Rao:— From the Chair it should not come like that, Sir. It is left to the discretion of the Speaker.

Mr. Speaker:— I am only saying that members are abusing the privilege. You are aware and I am aware of it.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి):— ఒక సంవత్సరం క్రింద ఆదేశాలు ఇచ్చారు. పోలీసు డిపార్టుమెంటు వారు చెక్‌చేసి ఈ సంవత్సరంలోపల ఒక కేసయినా పట్టుకున్నారా ?

శ్రీ కె. రాజమల్లు:— సమాధానము నా దగ్గర లేదండి.

Sri A. Sriramulu:— On a point of order, Just now the Hon'ble Chief Minister has said that because extraordinary powers conferred on the Executive in the wake of Emergency have been withdrawn and because freedoms have been restored, there is nothing that the Chief Minister can do in regard to preventing the circulation of such obscene matters. Can the Chief Minister say like that ?

Mr. Speaker:— The Chief Minister said that immediately he is not in a position to do anything unless he gets legal opinion.

Sri A. Sriramulu:— That, I agree. There are two parts of his statement. The first part relates to his comment in regard to restoration of freedoms; the second part relates to his not having knowledge of the position of law.

Mr. Speaker:— A point of order is one which gives an opportunity for the Speaker to give a ruling. Is this a matter on which I can give a ruling?

Sri A. Sriramulu:— You can certainly give a ruling.

Mr. Speaker:— How ?

Sri A. Sriramulu:— Whether the Chief Minister can plead helplessness ?

Mr. Speaker:— He can plead anything I have nothing to interfere with.

Sri A. Sriramulu:— Can a Chief Minister plead helplessness to administer a State just because freedoms have been restored.

Mr. Speaker:— If he pleads helplessness, I also plead helplessness.

Sri A. Sriramulu:— If you plead helplessness, we will have to quit.

Mr. Speaker:— If hon. Members, responsible Members of Opposition say that I can give a ruling I feel only helpless.

Sri N. Venkataratnam:— You can at least give advice.

Mr. Speaker:— It is not part of the business of the Speaker to give advice.

Sri S. Jaipal Reddy (Kalvakurty):— Since you are disguested with points of order. I am putting a supplementary. Is it the opinion 9-00 a. m. of the Chief Minister that Emergency should be restored so that he can administer the State. It the Chief Minister aware that these drugs are also being taken by girls. I am quoting the opinion of an expert: "The Deputy Superintendent of the Hospital, Sri Chandramouli that social permissiveness had led the girls to take to the

pill for prevention of pregnancies. Even a day's abstinence from the pill would make the girl more fertile which was leading to complications and mental imbalances".

శ్రీ జె. వెంగళరావు :— జైపాల్‌రెడ్డి గారు చెప్పినట్లుగా, ఆ పిల్స్‌ను. ఆ డ్రగ్స్‌ను అరికట్టడానికి సంబంధించి లీగల్ ఒపీనియన్ తీసుకోవలసి వుంటుందని నేను చెప్పాను.

Sri S. Jaipal Reddy :—There is already a law prohibiting such use. The Chief Minister cannot be allowed to display such amazing ignorance of the law of the land. I want the Chief Minister to answer whether he feels the restoration of Emergency is necessary for administering his laws.

శ్రీ జె. వెంగళరావు :- అధ్యక్షా, దీనికి ఆన్సర్ చెప్పనక్కరలేదు.

BAN OF STRIKES, LOCKOUTS ETC., IN THE FACTORIES

109—

*9063 Q.—Smt. J. Eswaribai:- Will the Minister for Labour be pleased to state:

(a) whether there is any proposal before the Government to ban strikes, lock-outs and go-slow work etc. in the factories to give incentive to greater Production and also to save man hours; and

(b) if not, whether the Minister expressed such views at the Labour Minister's conference?

The Minister for Labour:—(Sri T. Anjiah)

(a) There is no question of banning the strikes or lock-outs permanently. But they can be effectively prevented if Government revise the wage rates periodically as is being done in the case of Scheduled employments under the Minimum Wages Act.

(b) Lock-outs should be effectively prevented if they are due to mis-management or Labour troubles. There is already a provision in the Industrial Disputes Act prohibit the strikes or lock-outs.

Smt. J. Eswari Bai :— The Minister for Labour attended the conference called by Sri Raghunatha Reddy, Union Labour Minister during the period of Emergency.

ఈ పీరియడ్‌లో ఐ.డి.పి.యల్. ఇతర ఫ్యాక్టరీస్‌లో ఏమైనా జరిగిందా? దానికి సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

Sri T. Anjaiah : —During 1976-77 there were 27 strikes and one lock-out. Number of workers involved in the strikes 12,800, No. of workers involved in lock-outs 3005, man-days lost due to strikes

81,063, man-days lost due to lock-outs 21,035. From January, 77 to may, 77 there were 14 strikes and 5 lock-outs.

శ్రీ పంకా సత్యనారాయణ :— అధ్యక్షా, స్ట్రయిక్స్ చేస్తే మేనేజిమెంటు, గవర్నమెంటు కూడా వర్కర్స్‌పై చర్యతీసుకోవడం, లేదా కొంత మంది ఇంపార్టెంట్ వర్కర్స్‌ను తీసివేయడం జరుగుచున్నది. గవర్నమెంటు యొక్క ఇన్‌స్ట్రక్షన్స్‌కు భిన్నంగా లాకౌట్స్ ప్రకటించారు ఇంతకు ముందు ఒక కేసు, ఇప్పుడు అయిదు కేసులని మంత్రిగారు చెప్పారు. వారిని ప్రాసిక్యూట్ చేశారా? లేక లాకౌట్స్‌కు పర్మిషన్ యిచ్చి, స్ట్రయిక్ చేయడంపై మాత్రం నిషేధం పెట్టారా? స్ట్రయిక్ జరిగినప్పుడు తీసివేసిన వర్కర్స్‌కు తిరిగి ఉద్యోగాలు యిప్పించడానికి ప్రభుత్వం ఏమైనా ప్రయత్నం చేసిందా? లాకౌట్ ప్రకటించిన ఏ యజమానిపైన అయినా యాక్షన్ తీసుకున్నారా? తీసుకుంటే, ఆయన పేరు చెబుతారా?

Sri T. Anjiah:—We have already prosecuted 12 managements, I don't have details. We have never prosecuted workers. Though illegal strikes are there we have never prosecuted.
ఆ డిటెయిల్స్ ప్రస్తుతం నావద్దలేవు.

శ్రీ పి సన్యాసిరావు : (విశాఖపట్నం-2) : — ఇండస్ట్రియల్ డిస్ప్యూట్స్ యాక్టు ప్రకారం కార్మికుడికి సమ్మె చేసే హక్కు ఉందిగదా. కాని యీ మధ్యకాలంలో జరుగుచున్న ప్రచారం—కార్మికుడు సమ్మెచేసినా, ఘెరావ్ చేసినా అది హింసాయుత చర్యగా భావించే అభిప్రాయాలు వస్తున్నవిగదా. దానిపై మీ అభిప్రాయం ఏమిటి?

శ్రీ. టి. అంజయ్య :—నా అభిప్రాయం ఏమిటో మీకు మీకు తెలుసు మేము ట్రేడ్ యూనియన్ నాయకులను కోరింది ఒక్కటే. స్ట్రయిక్ చేసే అధికారం వారికి వుంది. అయితే నోటీసు లేకుండా వారు చేస్తున్నారు.

శ్రీ పి. సన్యాసిరావు :—మంత్రిగారు అట్లా చెబుతారేమిటి? వెళ్లంగానే ఒకరిని తీసివేస్తారనుకోండి వెంటనే సమ్మె చేస్తాడు. దానికి నోటీసు కావాలంటే ఎట్లా?

Sri T. Anjaiah ;—I read Jyothi Basu's statement; he has seen it also.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు (అమలాపురం) :—ఏ సమ్మెచేసినా, ఏవిధంగా తమ అసంతృప్తిని ప్రకటించినా, జపాన్ లాంటి దేశంలో ఫ్యాక్టరీస్ ప్రొడక్షన్ మాత్రం స్టాప్ చేయకుండా వారియొక్క అసంతృప్తిని తెలియజేస్తున్నట్లుగా తెలుస్తున్నది. అక్కడ వుండే మంచి విషయాలను అవగాహన చేసుకోనడానికిగాను మన రాష్ట్రంలో వుండే ట్రేడ్ యూనియన్ లీడర్సును ఆ దేశానికి పంపించి ఆ మంచి విషయాలను అవగాహన చేసుకునే అవకాశం కలగజేస్తారా?

శ్రీ టి. అంజయ్య :—ఈ విషయమై కేంద్ర ప్రభుత్వంతో కూడా మేము మాట్లాడుతున్నాము. స్ట్రయిక్ చేసే అధికారము వారికి వుంది. There are less lock-outs and less strikes. They have got power to strike but without notice they cannot go on strike.

శ్రీ కుదుపూడి ప్రభాకరరావు :—నాది చాలా స్పెసిఫిక్ క్వొశ్చెన్. నేను అడిగిందేమంటే —జపాన్ లాంటి దేశంలో స్ట్రయిక్ జరిగినా, ప్రొడక్షన్ స్టాప్ అవదని, ఇలాంటి మంచి విషయాలు తెలుసుకొనడానికి గాను మన ట్రేడ్ యూనియన్ లీడర్సును అక్కడికి ప్రభుత్వ ఖర్చుతో పంపించి ఆ అవకాశం కలగజేస్తారా ? అని.

శ్రీ జె వెంగళరావు :—కేంద్ర ప్రభుత్వం కొన్ని డెలిగేషన్స్ పంపిస్తున్నది పంపించినప్పటికి ఇటువంటి మంచి విషయాలు వారు అవగాహన చేసుకోకుండా వస్తున్నారు.

శ్రీ ఎం. నాగిరెడ్డి :— అధ్యక్షా, ఆంధ్రలో ఇండస్ట్రియల్ మాగ్నెట్స్‌లో ఒకరైన ముళ్లపూడి హరిశ్చంద్రప్రసాద్ గారి అధ్వర్య లో వున్న ఆంధ్ర షుగర్స్‌లో గవర్నమెంటు డైరెక్షన్‌కు భిన్నంగా, హైకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా లాకౌట్ చేయడము జరిగింది దానిపై ఏమి యాక్షన్ తీసుకున్నారు ? ఇది స్పెసిఫిక్ క్వొశ్చెన్. దీనికి సమాధానం చెప్పాలి.

శ్రీ టి. అంజయ్య :—మేము ప్రాసిక్యూట్ చేశాము.

శ్రీ వంకా సత్యనారాయణ :—దాని రిజల్ట్ ఏమిటి ?

Sri T. Anjaiah :—I am not a judge to pass orders.

Smt. J. Eswari Bai :—The Minister says he has no complete information when Mr. Sanyasirao has put a supplementary మేము ఇక్కడ క్వొశ్చెన్ వేసినప్పుడు, మేము చిన్న పిల్లలలాగా క్వొశ్చెన్సు వేస్తున్నట్లుగా వారు అనుకోకూడదు రాజమల్లు గారు కూడా యిదే ధోరణిలో చెబుతున్నారు. వీరు కూడా అట్లాగే చెబుతున్నారు. మేము క్వొశ్చెన్ వేసినప్పుడు— The Ministers should come with facts and figures.

శ్రీ టి. అంజయ్య :—వారు అడిగిన దానికి సమాధానం చెప్పడానికి నేను సిద్ధంగానే వున్నాను.

## Levy of 20 Percent cess on Land revenue for the welfare of Agricultural Labour

110—

*8778 Q.—Sri M. Nagi Reddy:—Will the Minister for Labour be pleased to state:

(a) whether there is any proposal to levy 20 per cent on land Revenue to build-up a fund for the welfare of the Agricultural labour in the State:

(b) if so, the details of the said scheme and the manner in which the amounts will be spent; and

(c) the total estimated amount?

Sri T. Anjaiah:— (a) There is a proposal under consideration to create an Agricultural Workers' Welfare Fund to provide for sickness, accidents maternity benefits.

(b & c) The funding and other details of the Fund are under consideration of Government.

శ్రీ ఎం. నాగిరెడ్డి :— ప్రశ్నలో ఏ భాగములో లాండు రెవిన్యూ మీద సెస్ వేస్తారా అని దానికి స్పెసిఫిక్‌గా చెప్పలేదు. రైతాంగం మీద పన్నులు ఎక్కువై పోయినాయి కనుక లాండ్ రెవిన్యూమీద సెస్ వేయడం కాకుండా సినిమాహాల్స్ మీద ఎంటర్‌టెయిన్‌మెంటుటాక్సు వసూలు చేసి అగ్రికల్చరల్ లేబరర్స్‌కు వినియోగిస్తారా? 9-10 a.m.

శ్రీ టి. అంజయ్య :— ఏదైనా చేసే ముందు అసెంబ్లిలో వస్తుంది గదా ?

శ్రీ ఇ. అయ్యపురెడ్డి (పాణ్యం) :—అగ్రికల్చరల్ లేబర్ కొరకు ఏదైనా రిలీఫ్ ఫండ్, రిహాబిలిటేషన్ ఫండ్ ఉండాలనేదానిలో ఈ సభలో ఎవరూ వ్యతిరేకించరు. ప్రభుత్వం ఎందుకు అలాంటి కార్యక్రమం తలపెట్టలేదు ? వారు ముఖ్యంగా త్రాగుతూ ఉన్న కల్లులో వచ్చిన 16 కోట్ల రూపాయలలోనైనా వారికి కేటాయించేదానికి ప్రయత్నం చేస్తారా ? లాండ్ లెస్ లేబర్, అగ్రికల్చర్ లేబర్ కుటుంబాల నుంచి వచ్చినవారికి ఉద్యోగావకాశాలలో ప్రిఫరెన్సు యివ్వడం, హాస్టల్స్‌లో, విద్యా సౌకర్యాలలో ప్రిఫరెన్సు యివ్వడం, అలాంటి జి. ఓస్ పాస్ చేయగలరా ?

శ్రీ సి.దాస్ :— గౌరవ సభ్యులు మాట్లాడిన దాని ప్రకారం వ్యవసాయ కూలీలే త్రాగేది మిగతావారు త్రాగేది లేదా ? గౌరవసభ్యులు కూడా త్రాగుతారు.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— దాస్‌గారు చాలా చక్కగా చెప్పారు గాని నేను చాలా స్పెసిఫిక్‌గా చెపుతున్నాను.

Sri Nallapureddi Srinivasul Reddy :— On a point of order, Rule 40 says, 'No discussion shell be permitted during the time for questions under Rule 39 in respect of any question or of any answer given to a question''.

ఇందాకటి నుంచి క్వశ్చన్ అవర్ అంతా ఎక్స్‌ట్రాక్ట్సు తెచ్చి చదువుతున్నారు. వెనక ఉండే మా వంటి అమాయకులంతా ఓర్చుకొని ఉన్నాము. కాలం అంతా ఎక్స్‌ట్రాక్ట్సు తెచ్చి చదవడం రూల్సుకు వ్యతిరేకం కాదా ?

Sri E. Ayyapu Reddy :— That is not a point of order. In order to bring home the sum and substance of what the Member is trying to elicit from the Covernment only he has to put forward his explanatlon.

Sri N. Srinivasul Reddy :— What is the ruling Sir ?

Mr. Speaker :—The ruling is that Hon'ble Members including the Hon'ble Member Sri N. Srinivasul Reddy did not even observe the rules in strictness and so I find it very difficult to control every experienced Hon'ble Members when they transgress the rules. I invite

their attention to that and request them that the rules are observed as faithfully as they can: If the leader of the opposition and other members make a statement, though I have got the power to control them, I find it very difficull to do so, but indirectly I am bringing it to their notice and request them to conform to the rules and help the debate

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—ఎక్కడనుంచి సంపాదించినా సరే, సెస్‌లో నుంచి తెచ్చినా సరే, ఎక్సైజ్ ఫండ్‌లో నుంచి తెచ్చినా సరే ఫండ్స్ అనేది క్రియేట్ చేస్తారా లేదా ?

శ్రీ టి. అంజయ్య :—ఆ ప్రపోజల్ వున్నది.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—ఆ ప్రపోజల్‌కు రూపం యిస్తారా లేదా ? యింప్లిమెంట్ చేస్తారా లేదా ? ప్రపోజల్ ఫారమ్‌లోనే ఉంటుందా ?

శ్రీ టి. అంజయ్య :—కేరళ రాష్ట్రం విజిట్ చేశాను. కర్ణాటక స్టేట్ కూడ చూసి తొందరలో చేయాలనే అభిప్రాయం వున్నది.

శ్రీ ఎస్ జైపాల్‌రెడ్డి —ఈ ప్రపోజల్ ప్రభుత్వం ముందు ఉండి కనీసం రెండు సంవత్సరాలు అయింది. ఇంకా ఎన్ని సంవత్సరాలకు ఫైనలైజ్ అవుతుంది ?

శ్రీ జె. వెంగళరావు : – లేబర్ మినిష్టర్‌గారు కేరళ వెళ్లి వచ్చారు. కర్ణాటక వెళ్లి చూసి వచ్చిన తరువాత చేస్తారు.

Sri S, Jaipal Reddy :--Will it take two more years ?

శ్రీ టి. అంజయ్య :—కేరళ గవర్నమెంట్ వారు వారి యాక్టు ఉన్నా గాని అమలులోకి తీసుకురాలేదు. There are 18 lakhs of ag-icultural labouress in Andhra Pradesh,

శ్రీ వంక సత్యనారాయణ :—మీ డైరక్షన్స్‌ను, మీ రూలింగ్స్‌ను యిన్‌క్విజిటివ్‌గా అమలు జరిపే సభ్యుడిని కదా ? నాకు సప్లిమెంటరీస్‌కు అవకాశం యివ్వడం లేదు. యితరులకు అవకాశం యిస్తున్నారు.

Sri S. Jaipal Reddy :-On a point of order, Sir, I would like the Hon'ble Speaker to tell the House under what rule the Hon'ble Minister made a statement ?

శ్రీ వంకా సత్యనారాయణ :—ఇందులోకి వచ్చిన తరువాత మంత్రులు ఎవరో సభ్యులు ఎవరో వారికి తెలియకుండా పోతున్నది.

Mr. Speaker :-These are all things which are not provided by the rules

శ్రీ వంకా సత్యనారాయణ :—ఇది కన్‌సిడరేషన్‌లో వున్నదని చాల కాలంగా చెపుతున్నారు. రైతులకు పన్నులు పెన్నులు కట్టలేక బరువు ఎక్కువ అయిపోయింది. వారి మీద కాకుండా, స్టేట్‌లో ఉండే అందరి ప్రజలకు సంబంధించిన టాక్సేషను మీద

సెస్ వేయడానికి ఆలోచిస్తారా? స్పెసిఫిక్‌గా చెప్పాలి. ఒక సెక్షన్ ఆఫ్ ది పీపుల్ మీద బర్డెన్ పడితే కష్టం అవుతుంది. అది ఆలోచిస్తారా?

శ్రీ టి. అంజయ్య :—కేరళ యాక్టులో కూడ వర్కర్స్ అండ్ లాండ్ లార్డ్స్ యిద్దరు కంట్రిబ్యూట్ చేస్తున్నారు. మన దగ్గర రెవెన్యూ నుంచి సెస్ తీసుకొని బెనిఫిట్ యివ్వాలని ఆలోచనలో వున్నది.

OPENING OF REGIOINAL OFFICES OF STATE COOPERATIVE APEX BANK

111—

*8844 Q.—Sri M. Nagi Reddy:—Will the Minister for Co-operation be pleased to state:

(a) whether the Government have taken a decision to open regional Offices of State Co-operative Apex Bank in Tirupati, Vijayawada, Kakinada and Warangal to improve the facilities of Co-operative Banks:

(b) if so, when they will be opened; and

(c) the various Districts which will be attached to different regional offices?

The Minister for Co-operation (Sri B. Subbarao):—(a) The State Co-oprative Bank has taken a decision to open its Regional Offices:

(b) One Regional Office was opened at Tirupathi on 29-11-76 Other Regional Offices are proposed to be opened shortly.

(e) The districts to be attached to the proposed Regional offices will be as follows:—

| | | |
|---|---|---|
| (i) | Tirupathi | —Nellore, Chittoor, Cuddapah and Anantapur |
| (ii) | Kakinada | —Srikakulam, Visakhapatnam, and East Godavari |
| (iii) | Vijayawada | —Krishna, Guntur, West Godavari and Prakasam |
| (iv) | Warangal | —Nizamabad, Adilabad, Warangal, —Khammam and Karimnagar. |

The remaining districts of Hyderabad, Nalgonda, Medak, Mahboobnagar and Kurnnool will be served directly by the Head Office.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :— ఇప్పుడు రీజినల్ ఆఫీసెస్ పెడుతున్నారు. ఈ రీజినల్ ఆఫీసెస్ ఫంక్షన్ ఏమిటి? సేట్‌లో ఉండే ఫంక్షన్ ఏమిటి? ఏమేమి పవర్స్ రీజినల్ ఆఫీసెస్‌కు డెలిగేట్ చేస్తున్నారు?

శ్రీ బి. సుబ్బారావు :— లోన్స్ అప్లికేషన్స్ శాంక్షన్ చేయడం. డిస్ట్రిక్టు నుంచి హెడ్ ఆఫీస్‌కు రావడం కష్టం అవుతోంది రీజినల్ ఆఫీస్ దగ్గరగా ఉంటుంది. త్వరగా అవుతుంది ఎక్కడైనా యిన్‌స్పెక్షన్ జరగడానికి అవకాశం ఉంటుందని దీని ఉద్దేశ్యం.

శ్రీ జె. దామోదరరావు :— ఇప్పటికే రిజర్వు బ్యాంకు యిచ్చిన యింటరెస్టుకు యిక్కడ యాక్చుయల్‌గా రైతులకు వచ్చేటప్పటికి చాల తేడా వస్తున్నది. ఆరు రూపాయలు తేడా వస్తున్నది. అక్కడ ఒక రీజినల్ ఆఫీస్ ఉన్నందువల్ల ఎక్స్‌ట్రా యింట్రెస్టు పెంచే యోచన వున్నదా ?

Mr. Speaker:— Those margins are fixed by the Government and the Reserve Bank.

Question Nos 112, 113 are postponed.

NON-AVAILABILITY OF URDU MEDIUM SOCIAL SCIENCE BOOKS FOR MATRICULATION

114—

* 8882-Q.-Smt. J. Eshwari Bai:-Will the Minister for Education and Cultural Affairs be pleased to state:

(a) whether Urdu Medium Social Science Books for Matriculation are still not available (September, 1976); and

(b) if so, the steps taken to make them available ?

The Minister for Education (Sri M. V. Krishna Rao): (a) Yes Sir.

(b) In view of the decision taken at the Nationalised Text Book Committee Meeting, for the introduction of National Council of Educational Research and Training syllabus on the 10 & 2 pattern of education from the year 1977-78 no steps were taken to get the books translated during 1976. All the teachers handling Urdu Medium Social Studies class, for Matriculation were however, instructed to follow the English Medium Social Studies Text Book and to explain it in Urdu.

9-20 a.m. శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— నేను సంవత్సరం క్రితం ఇచ్చిన ప్రశ్న. అప్పట్లో ఉర్దూ మీడియం పిల్లలకు పుస్తకాలు దొరక్క చాలా కష్టమైనది. ఇప్పుడు దొరుకుతున్నాయి. ఇటువంటివి వెంటనే ఎందుకు ఛేకప్ చేయరు ?

(జవాబు లేదు)

*Sri Syed Hasan (Charminar) :— How do you expect those students who are not well-versed in English to follow the english text-books ?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :— ఇంగ్లీషు పాఠ్య పుస్తకాల నుంచి ఉర్దులో చెబుతారు. Teachers translate English into Urdu.

### RELEASE OF GRANT TO PANCHAYAT SAMITHIS

115-

*7607 Q — Sri Nallapareddi Sreenivasul Reddi :- Will the Minister for Education and Cultural Affairs be pleased to state :

(a) whether there is any proposal to consider the release of grant to the Panchayat Samithies this year immediatly in view of the fact that the Government has enhanced the scales of pay of Elementary School teachers with effect from 1-11-58 and the arrears have not yet been paid to them from 1-11-58 to 31-3-68; and

(b) if not, whether the Government propose to provide for the amount in the Budget for 1976-77?

Sri M. V. Krishna Rao :—(a) Yes, Sir.

(b) The matter is under the consideration of the Government.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— నేను ఈ ప్రశ్న పంపి రెండు సంవత్సరాలైనది. రెండు సంవత్సరాలైనప్పటికి బడ్జెటులో ప్రొవైడ్ చేయలేదు. పంచాయతీ సమితులకు సంబంధించిన టీచర్లకు యివ్వవలసిన బకాయిలు ఎంత మేరకు ఉన్నాయి. ఎప్పటిలోగా చెల్లిస్తారు. ?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :— పంచాయితీ సమితి స్కూల్స్‌కు సంబంధించి 50 లక్షలు జిల్లా పరిషత్తు స్కూల్సుకు సంబంధించి 18 లక్షలు ఉంది. సప్లిమెంటరీ బడ్జెటులో పెట్టాలని ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ బి. రామశర్మ :— పంచాయతీ సమితికి ఇవ్వవలసిన గ్రాంట్లు గూర్చి సంవత్సరం పైగా దేవరకొండ పంచాయతీ సమితి మెమొరాండం. ఇవ్వడం జరిగింది. ఇంతవరకు రిలీజ్ చేయడం జరుగలేదు. ఫండ్స్ లేక చాలా ఇబ్బందులకు గురిఅవుతున్నారు. దీనిని త్వరగా పరిష్కారం చేస్తారా ?

శ్రీ ఎం. వి. కృష్ణారావు:— రూ. 1,21,87,231 లు ఇదివరకే రిలీజ్ చేయడం జరిగింది. ఎడిషనల్‌గా 67 లక్షలు రిలీజ్ చేయాలనే ప్రయత్నం జరుగుతోంది.

### Misapropriation of Compulsory Deposit Amounts of the Staff by the Aided Private Educational Institutions at Vakadu and Vidyanagar

116—

*7738-(X) Q.- Sri Nallapareddi Srinivasul Reddi:—Will the Minister for Education and Cultural Affairs be pleased to state:

(a) whether it is a fact that the managements of the aided private educational institutions at Vakadu and Vidyanagar in Nellore district have failed to remit in bank the compulsory deposit amount deducted from the increased D.A of the staff members;

(b) how much amount has thus been misappropriated:

(c) since how long this is happening, and

(d) the action taken by the State Government in this regard?

Sri M.V. Krishna Rao:—(a) Yes Sir. The management has failed to remit 50% of the Additional Dearness Allowance of the staff working in the institutions at Vakadu and Vidyanagar, Nellore District, at the time the deductions were made but they remitted the amounts at a later time.

(b) No amount has been misapropriated in this regard. There is however delay in the remittance.

(c) This happened from 1-1-1975 to 28-2-1976.

(d) The District Educational Officer, Nellore has issued necessary instructions in February 1976 and the management has remitted the amount in the Bank.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :—సంవత్సరం రోజులు తీసుకున్న 50% డిపాజిటు చేయలేదని ఖచ్చితంగా ఒప్పుకుంటున్నారు. ఇది మిస్‌ఎప్రాప్రియేషను కాదంటున్నారు. ఎంత డబ్బు సంవత్సరం రోజులు మేనేజిమెంటు వద్ద పెట్టుకున్నారు? ఎందుకు కట్టలేదు? వారి భాషలో ఇది టెంపరరీ మిస్‌ఎప్రాప్రియేషను కాదా? ఖచ్చితంగా చెప్పండి.

శ్రీ ఎం వి. కృష్ణారావు:—వడ్డీతో సహా కట్టేశారు. రూ. 640 లు వడ్డీతో సహా వారు కట్టడం జరిగింది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :—సంవత్సరం రోజులు వారివద్ద డబ్బు పెట్టుకున్నారని వారే ఒప్పుకుంటున్నారు. ఆ డబ్బు ఎంత? వారి వద్ద ఎందుకు పెట్టుకున్నారు? ఎందుకు బాంకులో కట్టలేదు? టెంపరరీ మిస్‌ఎప్రాప్రియేషను కాదని ఎట్లా ఆర్గ్యూ చేస్తున్నారు?

శ్రీ ఎం.వి. కృష్ణారావు :—సీనియర్ ఎన్‌ఫోర్స్‌మెంటు ఆఫీసరు, తిరుపతి ఇన్‌స్పెక్టు చేశారు. ఆయన చెప్పిన ప్రకారం కట్టడం జరిగింది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :—మొత్తం ఏంతో చెప్పడం లేదు. ఎందుకు సొమ్ము దగ్గర పెట్టుకున్నారో చెప్పలేదు.

శ్రీ ఎం.వి. కృష్ణారావు :—రూ. 29,280 లు.

శ్రీ వంకా సత్యనారాయణ :—మంత్రిగారి సమాధానం చూస్తే వడ్డీ కట్టారు కనుక టెంపరరీ మిస్‌ఎప్రాప్రియేషను కాదన్నట్లు ఉంది. రాష్ట్రం మొత్తం మీద అందరు ఎయిడెడ్ సంస్థల వారు వాడుకుని వడ్డీ కట్టుకోవచ్చుననే రాంగ్, ఎరోనియస్ ఇంప్రెషన్ అందరికి కలుగుతుంది. దీనిపై ఎందుకు చర్య తీసుకోడం లేదు? టెంపరరీ మిస్‌ఎప్రాప్రియేషను కాదా?

శ్రీ ఎం వి. కృష్ణారావు :—డిటైల్డ్ ఇంక్వయిరీ చేశారు. మిస్‌ఎప్రాప్రియేషను అయితే చర్య తీసుకోడం జరుగుతుంది.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్—ఏ డిపార్టుమెంటులో నైనప్పటికి కట్టవలసిన టైంలో కట్టకుండా తనవద్ద కొంతకాలం ఉంచుకుని

కడితే దానిని టెంపరరీ మిస్‌అప్రాప్రియేషను క్రింద పరిగణిస్తారు? ఎ. జి కూడా అదే వైఖరి అవలంబిస్తున్నాడు. పి.ఏ.సి ముందు వచ్చే స్టేటుమెంటు కూడా అట్లాగే చెబుతున్నాయి. There is a word like that and this can be considered as a temporary misappropriation. అందుకు భిన్నంగా సమాధానం చెప్పకూడదు.

Sri A. Sriramulu:—The object of that compulsory deposit scheme is to withdraw money from circulation and check inflationary trends. It is a Central Statute. If a particular Management violates the Central Statute, there are penal provisions, why the Government did not initiate penal action because this Management acted against the abjectives set forth by the Central Statute? Who are the persons connected with this Management? Are they politically very influential and what exactly is the inside story?

శ్రీ ఎమ్ వి. కృష్ణారావు:—కంపల్సరీ డిపాజిటు స్కీము క్రింద పెనాల్టీ వేయవలసినదిగా ఉంటే తప్పనిసరిగా వేస్తాం.

Sri A. Sriramulu:—What is the penal action that has been taken or proposed to be taken? Who are the persons connected with this Management because one congress Member of Parliament is very much interested. The Minister will have to come out with the inside story.

శ్రీ ఎమ్.వి. కృష్ణారావు:-బాలకృష్ణారెడ్డి గారు. వారు కాదు. జనార్దనరెడ్డి గారికి బాబాయి అవుతారు.

Sri A Sriramulu:—What about the violation of the Central Statute? What action has the Government taken? Why are you showing such a soft corner to this Management?

శ్రీ ఎమ్.వి. కృష్ణారావు:—వయలేషను ఉంటే తప్పనిసరిగా చర్య తీసుకుంటామని చెబుతున్నాను. 9-30 a.m.

శ్రీమతి జె ఈశ్వరీబాయి.—మంత్రిగారు ఒప్పుకున్నారు. ఒక సంవత్సరము కట్టలేదు. వడ్డీతో సహా బ్యాంకులో మళ్లీ కట్టేశారు. అది పొరపాటు అని ఎందుకు ఒప్పుకోనడం లేదు. వాళ్లు మీకు ఏమైనా చుట్టాలా? కాంగ్రెసు వాళ్లని వాళ్లపైన దయా దాక్షిణ్యం చూపిస్తున్నారా? మిస్ అప్రాప్రియేషన్ క్రింద ఇది వస్తుందా? రాదా? చెప్పండి?

శ్రీ ఎమ్.వి. కృష్ణారావు :—వాళ్లు చుట్టాలూ కాదు బంధువులూ కాదు. సీనియర్ ఇన్స్పెక్టరు వాళు విజిట్ చేసిన తరువాత డిలే చేసినందుకు పీనల్‌గా 12 1/2 పర్సంటు ఇంటరెస్టుతో కట్టమని చెప్పారు. అట్లా కట్టారు. అసలు ఏమి జరిగింది అనేది ఎన్‌ఫోర్సుమెంటు ఆఫీసరుని ఎన్‌క్వయిర్ చేయవలసి ఉంటుంది.

Mr. Speaker:—Answers to the remaining Questions will be placed on the Table. Now, Short Notice Question put by Sri A. Sreeramulu. Labour Minister to answer.

Sri A Sreeramulu :—I put the question. Sir.

(Pause)

(The Labour Minister was not present)

Is this not the contempt of the House, Sir? What is the punishment that should be given to the Minster for dis-regaring the House and not being present, or answering the question, in the House?

(The Labour Minister rushed into the House)

Sri T. Anjaiah :—I am sorry, Sir. I just went outside to get the latest reply, Sir. I am sorry, Sir.

Short Notice Question and Answer.

Implementation of wage rates, recommended by the management of East coast Commercial Company, Vizianagaram.

120—A.

S N.Q No.10094—U Sri A. Sreeramulu: —Will the Minister for Labour be pleased to State

(a) whethere the Management of the East Coast Commercial Company Limited, Vizianagaram has implemented the wage rates recommended by Government in G.O.Ms. No. 370, Dated 2—5—75·

(b) if not, the reasons for the delay;

(c) the steps, the Government propose to take to ensure enforcement of the now wage pattern?

Sri T. Anjaiah: (a) No, Sir.

(b) & (c) —The Management filed Writ Petition in the High Court which is pending, The Management pleased financial inability. However they agreed to implement the wage rates recommended by the Jute Committee. Subsequently the Management and Union agreed before me that they would leave this question for my decision. So far neither party filed their contentions, However, I am convening a Joint Meeting shortly to resolve the dispute, if no settlement could be arrived at before the Commissioner of Labour to day.

ఇప్పుడే నేను చెప్పాను. రిట్ పిటిషన్ ఉంది. వాళ్లు రిట్ ఫైలు చేశారు. ఈ వేళ కూడా మీటింగు ఉంది. మేము కూడా మళ్ళీ పిలచి మాట్లాడుతున్నాము. వారు అవార్డును ఛాలెంజి చేస్తున్నారు.

Sri A. Sreeramulu:- This is practically the award of the Government. It is in regard to wage rates. It seems the entire people of the State is on one side and this particular Management is on the other side. If the Management is not prepared to accept the award of the Government, what exactly is the strength of this Management to flout the award of the Management ?

శ్రీ టి. అంజయ్య:— ఈ దినమే మీటింగు ఉన్నది. లేబర్ కమీషనర్ దగ్గర మళ్ళీ నేను ఒక మీటింగు పిలిపించి సెటిల్ చేయాలి అనుకుంటున్నాను

వారు ఒకసారి ఒప్పుకుంటున్నారు. అక్కడ రిట్ పిటీషన్ ఉన్నందుకు వాళ్ళు చాల టాక్టుఫుల్‌గా మేనేజిమెంటు చేస్తున్నారు. నేను జాయింట్ మీటింగు పిలుస్తున్నాను.

Sri A. Sreeramulu:—This award came after a prolonged consultations. There was also a committee set up with the workers and Management. The recommendations of the committee were being Supported by the Government and if the mangement is challenging the award of the Government, let he Minister interfere and finalise the whole issue within 10 days time, Sir.

Sri T. Anjaiah:— I am thinking to call for a joint meeting.

Mr. Speakar:—S.N.Q. NO. 120. B & 120C are Postponed.

## Written Answers to Questsons

## (Starred)

### Master Plan for the Development oF Tribals in the State

117—

* 8913 Q.— Sri P. V. Ramana (Anakapalli):— Will the Minister for Tribal Welfare and Technical Education be pleased to state :

(a) whether it is a fact that Government prepared a master plan for 20 years for the Development of 9 lakhs tribals in 7 districts of Andhra Pradesh ,

(b) if so, the main features of the plan ;

(c) when it will be started ; and

(d) the expected expenditure for the implementation of the plan ?

A.—

The following decisions were taken by the Business Advisory Committee at its meteing held on 28th June, 1977 in regard to the Business to be transacted in the Assembly :

| | | |
|---|---|---|
| 30-6-1977 (Thursday) | XXXV | .. Minor Irrigation. |
| | XLIV | .. Multipurpose River Projects. |
| | XLV | .. Irrigation. |
| | XLVI | Power Development. |
| 1-7-1977 (Friday) | | .. 1. The Andhra Pradesh Revenue Recovery (Amendment) Bill, 1977. |
| | | .. 2. The Andhra Pradesh Commercial Crops (Special Assessment) Repeal Bill, 1977. |
| | | .. 3. Private Members Business. |
| 2-7-1977 (Saturday) | | .. No. sitting. |
| 3-7-1977 (Sunday) | | .. Holiday. |
| 4-7-1977 (Monday) | XXXV | .. Minor Irrigation. |
| | XLIV | .. Multipurpose River Projects. |
| | XLV | .. Irrigation. |
| | XLVI | .. Power Development. |
| 5-7-1977 (Tuesday) | XI | .. Transport Department. |
| | XVI | .. Public Works. |
| | XLVII | .. Minor Port Development. |
| | XLVIII | .. Road Development. |
| 6-7-1977 (Wednesday) | XXI | .. Medical and Health Services. |
| 7-7-1977 (Thursday) | XXXIII | .. Co-operation. |
| | XXXIV | .. Agriculture. |
| | XXXVI | .. Animal Husbandry. |
| | XXXVII | .. Dairy Development. |
| | XXXVIII | .. Fisheries. |
| | XXXIX | .. Forests. |
| 8-7-1977 (Friday) | | 1. Government Business. |
| | | 2. Private Members Business. |

| | | |
|---|---|---|
| 9-7-1977 (Saturday) | | .. Holiday. |
| 10-7-1977 (Sunday) | | .. Holiday. |
| 11-7-1977 (Monday) | XXXIII | .. Co-operation. |
| | XXXIV | .. Agriculture. |
| | XXXVI | .. Animal Husbandry. |
| | XXXVII | .. Dairy Development. |
| | XXXVIII | .. Fisheries. |
| | XXXIX | .. Forests. |
| 12-7-1977 (Tuesday) | XXII | .. Housing. |
| | XXIII | .. Urban Development. |
| 13-7-1977 (Wednesday) | .. XL | .. Community Development. |
| | L | .. Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions. |
| 14-7-1977 (Thursday) | XXV | .. Labour and Employment. |
| | XXXI | .. Relief and Rehabilitations. |
| 15-7-1977 (Friday) | | .. 1. Government Business. |
| | | .. 2. Private Members Business. |
| 16-7-1977 (Saturday) | .. | .. No sitting. |
| 17-7-1977 (Sunday) | | .. Holiday. .. |
| 18-7-1977 (Monday) | III | .. Administration of Justice. |
| | .. XIII | .. Police Administration. |
| | XIV | .. Jails Administration. |
| | XV | .. Stationery and Printing Department. |
| | XVII | .. Fire Service. |
| 19-7-1977 (Tuesday) | XX | .. Education. . |
| 20-7-1977 (Wednesday) | | |
| 21-7-1977 (Thursday) | XXVII | . Social Welfare. |
| | XXVIII | . Tribal Welfare. |
| | XXIX | . Women and Child Welfare. |

| | | |
|---|---|---|
| 22-7-1977 (Friday) | | .. 1. Government Business.<br>.. 2. Private Members Business. |
| 23-7-1977 (Saturday) | | .. No sitting. |
| 24-7-1977 (Sunday) | | .. Holiday. |
| 25-7-1977 (Monday) | XXVII | .. Social Welfate. |
| | XXVIII | .. Tribal Welfare. |
| | XXIX | .. Women and Child Welfare. |
| 26-7-1977 (Tuesday) | XLI | .. Industries. |
| | XLII | .. Village and Small Industries. |
| | XLIII | .. Mines and Minerals. |
| 27-7-1977 (Wednesday) | I | .. State Legislature. |
| | IV | .. Govenor and Council of Ministers.<br>.. Elections. |
| | V | .. General Administrative Services. |
| | XXIV | .. Information and Publicity. |
| | XLIX | .. Tourism. |
| | LI | .. Other General Economic Services. |
| 28-7-1977 (Thursday) | | .. The Andhra Pradesh Appropriation Bill, 1977. |

## PRESENTATION OF THE REPORT OF THE COMMITTEE ON WELFARE OF SCHEDULED CASTES

*Dr. K. Lingaiah* (Cheriyal) :—I beg to present the *first report of the Committee on Welfare of Scheduled Castes on the representation of Scheduled Castes in services of various departments, Public Under takings, Corporations and other statutory bodies under the Government of Andhra Pradesh Educational facilities for Scheduled Castes and cases of untouchability and atrocities on Scheduled Castes".

*Sri C.V.K. Rao* :—On a point of order Sir- I have brought to your notice on a previous occasion also the matter that each member should be supplied with a copy of the report. Why just two copies be put on Table ? Each member must be apprised of the contents of it. Should we run after some body and then to study it ?.

*Mr. Speaker* :—You will be supplied copies. Report presented.

---

*2 copies of the Report are kept on the Table of the House.

*Sri C.V.K. Rao* :—Last time also we were told that copies will be supplied. Till today we have not received.

*Mr. Speaker* :—Wht are the copies that you did not receive, I will find out.

*Sri C.V.K. Rao* :—Do we get it before the......

*Mr. Speaker* :—I hope you will get it. I will let you know tomorrow.

MESSAGES FROM THE COUNCIL

*Mr. Speaker:* I–have received the following message from Council: "In accordance with Rule 147 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I transmit a copy of the Rangaraya Medical College (Taking Over of Management) Bill, 1977 (L.A.BillNo. 18 of 1977) as passed and agreed to by the Legislative Council on 28th June 1977 without any amendment and signed by me.

N. VENKATA SUBBAIAH,
*Chairman*".

ANNOUNCEMENT
*re* : SCHEDULE OF TIME FOR THE RECEIPT OF AMENDMENTS TO THE BILLS.

*Mr. Speaker* :–I have to announce to the House that amendments to the following two Bills will be received up to 5 p.m. on 30-6-1977:—

1. The Andhra Pradesh Revenue Recovery (Amendment) Bill, 1977
2. The A.P. Commercial Crops Special Assessment Repeal Bill, 1977.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1977-78.
VOTING ON DEMANDS FOR GRANTS.

Commercial Taxes Administrtion, Treasury and Accounts Admn. Pensions, Political and other Pensions, Loans to Govt. Servants, and other Misc. Loans, Admn. of Relegious Endowments, Dist. Administration, Land Revenue Dept., Stamps and Registration, Relief on Account of Natural Calamities, Civil Supplies Dept., Excise Administration.

*Mr. Speaker* :–There are 17 Members who have given their names to speak. Mr. Rangadas will wind up. The time at our disposal is

limited. Some of the members will have to forego their chance. Otherwise you will have to agree to some time limit of 7 to 8 minutes each.

*Sri C.V.K. Rao* :—Every body should get a chance. If necessary we may sit a bit late.

*Mr. Speaker* :—Every Member cannot speak every day. Some must forego and some must speak on some other day. Sri Ch. Parasuram Naidu may speak now.

*Sri Ch. Parasuram Naidu* :—Mr. Speaker, Sir. For a long 30 years, the Congress has ruled the State as also the Country and I don't like to extenuate myself whether the rule is satisfactory or unsatisfactory. I will leave it to my friends to understand this or appreciate by themselves whether the people are profoundly satisfied with the administration as it is.

One thing I would like to draw the attention of the Government to, is that the standard of living of the people is hopelessly low, miserably low. It has been much more miserable than it was yesterday. The standard of wage of the agricultural labourer is only Rs. 3 to 5 (male) Rs. 2 or 1½ (female) i.e., when the labour is available. There is no living index for them. What are the amenities and what are the facilities available to them. After 30 years of continuous administration, unchecked, the Government has failed to deliver goods for the happiness of the common man—the largest manual working population both urban as also agricultural. For this reason,I have been urging all the while during the last 5½ years that there shall be reform of the administration, that the administration shall be over-hauled and there has been no promise fior over-hauling the administration. Inspite of all their wishes and desires to bring about reform in administration, nothing has come out It is confession of their inability or incapacity to do the thing which they wanted. It is not as though I am charging. I am making an allegation. On the floor of the House several times many promises had been made to bring about administaative reforms and what is done ? One thing has been done, namely, abolition of the Board of Revenue. Nothing is more bogus than the abolition of the Board of Revenue. It is simply distribution of a group of persons to different functions,but remaining in the same authority, and same capacity and at Hyderabad and presiding in their lordly fashion over the administration of the State.

The corner stone of the administration is district administration. They are the persons to deliver the goods, who are in contact really with the people. The village officers and the tahasildars are the real persons

whom most of the villagers know as the Government and they continue as before. They were very much corroded with the mental attitude of people during the period of Emergency. Although Emergency has gone, their mental attitude has not gone. It is still continuing. I am sure my good friend, Mr. P. Narsa Reddy will bear this in mind and bring about a change to check them in order to fit them to the needs of the welfare society. You are running a welfare society and the State. The Constitution has enshrined a socialistic objective. But the British type of bureaucracy still continues as before and is not giving satisfaction to the people.

10.50 a.m. It was stated that there would be abolition of the institution of village officers and that there would be refoiming of the village administration. How many times was it stated. Year after year it was repeated but why was it not brought into being. It is a petty matter. My friend, Mr. Narasareddy can do it with one stroke of the pen ; it can be done with one or two lines enactment. These village officers are relics of feudalism they are still representatives of the feudal type of oppression of the people ; they shall go and that is agreed to. When that is agreed to, why my friend is not doing. I am unable to see. We are at the fag end of things when Government is about to go it is sure to go ; it is a matter of short time. When that is so, even now please summon courage, please summon all your boldness and intelligence and bring about some administrative reforms which are very much needed for the welfare of the people.

Now we have been promised merger of Panchayati Raj admministration and Revenue administration. Proposals had been brought out for formation of smaller taluks. Affairs of men have become comlicated and the population has become too much ; the needs of men are many. Here is a socialistic State wherein we have undertaken so many responsibilityes. Administrative unit is bound to be small and has to be made small and it has to be within the reach of the common man and you have agreed to it. There is no controversy about it. You have called for the proposals and they are shelved. Why ? The merger of Panchayat Raj Department as also the Revenue department at the lower level is an inevitability. It is a consummation of history. Why with your hands do not enact history. Why dont's you go into history by enacting this piece of salutory reform of bringing down these bureaucrats into democratic control and under the whole some principal of democratisation and decentralisation of administration wichh has been long established and long accepted. In how many books have we read it and in how many statements we have read it. We wanted these subordinates of ours to be subordinate of the Panchayat Raj system.

Why should they be independent and why should they be left far off from the main stream of the people's organisations. So, Sir, please bring about the merger of the Panchayati Raj Department; please bring about the decentralisation of administration. People may commit wrongs and mistakes. After all how many mistakes are we committing; how many mistakes is the Government committing. For 30 years you are here and you have been administering the country. Have you succeeded in giving satisfaction to the people. So mistakes should not be a deterrent for implementing a scheme which we deemed a good one and therefore I request the Hon'ble Minister to implement th's part of it.

There is the Tottenham's manual. the Tottenham's manual still rules the procedures of administration. It is a wooden thing and a rotten one. It is something which is for the purpose of delaying things. The delay is the mother of all evils of corruption and irregularities. After all we have clerks; although one may be a graduate, still we know it is our sorrowful experience that the man cannot write a page. When that is so, ineffiency is there inherent in the recruitment system. We are burdening him with this sort of thing which is outmoded and unwanted. Therefore please apply your mind; courage of conviction is necessary. It is not as though I am sermonising to you. You know fully well you are not implementing it.

With regard to sales-tax I want to say one thing. The sales-tax is not collected to the extrnt that the merchant is callecting from the citizen. What is to be done? I have one suggestion apart from all other suggestions, i.e., pre-stamping and printing of the receipts to be given to the public by the merchant; the departmental authorities must enforce this. That will to a large extent mitigate the mischief of the merchant, At least let us take that amount which the merchant is collecting from the citizen. Thank you.

(Sri Kaza Ramanadbam in the Chair)

శ్రీ సి. పీటర్ పాల్ :— అధ్యక్షా, రివెన్యూ మంత్రిగారు ఇతర మంత్రులు ప్రవేశ పెట్టిన డిమాండ్లను బలపరుస్తూ ప్రభుత్వ దృష్టికి కొన్ని విషయాలు తీసుకురావాలని భావిస్తున్నాను. ప్రజా క్షేమం దృష్ట్యా ప్రభుత్వం తాను అనుకుంటున్న కార్యక్రమాలు సక్రమంగా నెరవేర్చాలనే ధ్యేయంతో ఉండే పరిస్థితులలో రివెన్యూ డిపార్టుమెంటులో చాలా మార్పులు రావలసిన అవసరం ఉంది. రివెన్యూ బోర్డును తీసివేసి కమిషనర్లను ఏర్పాటుచేసారు. కాని బోర్డు కంటె మెరుగైన పరిస్థితులు అందులో కనపడటం లేదు. పాత పరిపాలనా విధానం అట్లాగే ఉండిపోయింది. రివెన్యూ శాఖకు కలెక్టర్లు బాధ్యత ఉండడం, వారికే జిల్లా పరిపాలన, తాలూకా పరిపాలన, చివరకు గ్రామ పరిపాలనలో కూడా సుప్రమసీ ఉండడంవల్ల చాలా అన్యాయాలు జరుగుతున్నాయి.

క్లీన్ ఎడ్మినిస్ట్రేషను కావాలంటే ప్రత్యేకమైన ఆర్గనైజేషన్సుచేత రెవెన్యూ కలక్టర్లు పరిపాలనా విధానం నిర్వహింపబడాలని ప్రభుత్వానికి నేను విజ్ఞప్తిచేస్తున్నాను హరిజనులకు బలహీన వర్గాలవారికి పేదలకు అనేకమైన లక్షల ఎకరాలు ఎసైన్ చేస్తున్నాము కాని వారు ఎంతవరకు పొజిషనులోకి వచ్చారు, లేదా డి-ఫారం పట్టా ఎంతమందికి యిచ్చారు, వారినుంచి కలెక్షన్లు మొదలు పెట్టారా, వారి చేతికి పొలం వచ్చిందా, దానిని బాగుచేసుకున్నారా—ఇటువంటివి చూసేవారులేరు. గ్రామాధికారులు చేసే చిన్న ట్రిక్స్, చిట్కాలతో చాలా ఇబ్బందులు వస్తున్నాయి వేరే వారికి బి-ఫారం వ్రాయడం, మూడు నాలుగు సంవత్సరాలైన తరువాత పేదలు ఆక్యుపై చేసుకోలేదనడంతో దానిపై విచారణ లేకుండా తహసీల్దారులు వ్యవహరించడం—ఇటువంటివి చాలా విచారకరమైన విషయాలు. వరగాని అనే గ్రామం ఉంది. 30 సంవత్సరాలుగా హరిజనులు చేసుకుంటున్న భూములున్నాయి. తహసీల్దారు రెవెన్యూ ఇనస్పెక్టరు చెకింగ్ కూడా లేకుండా ధనం వున్నవారికి చెడడానికి మిలటరీ అనే పేరుతో మరొకరికి ఎలాట్ చేయడం జరిగింది పొజీషనులో మిలటరీవారు లేరు. దీనిపై అనేకమైన రిప్రెజెంటేషన్లు చేయడం జరిగింది. చెరువులోనికి నీళ్ళు వస్తూంటాయి, పోతూంటాయి. 30 సంవత్సరాలుగా హరిజనులు చేసుకుంటూనే ఉన్నారు తహసీల్దారు తాను మారేముందు హై హాండెడ్‌గా రికార్డు ఇంక్వయిరీ లేకుండా మరొకరికి టెంపరరీ పట్టా యివ్వడం చాలా విచారకరమైన విషయం. ఇటువంటి సందర్భాలలో హరిజనులకు యిచ్చిన భూములు వారి స్వాధీనములోనికి వచ్చేట్లు, వారే వాటిని సాగు చేసుకునేటట్లు చూడాలని, ఇది కనీస బాధ్యతగా తీసుకుని ప్రజల మన్ననలను పొందుతారని విశ్వసిస్తున్నాను. జిల్లా ఎడ్మినిస్ట్రేషనులో కలెక్టరు క్రింద ఉన్నవారిలో సరైన సుహృద్భావం, సహకారం కనపడడంలేదు

**11-00 A.M.** ఏనిమల్ హజబెండరి డిపార్టుమెంటువారు గేదెలను ఇచ్చేదానికి సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు వారు గ్రాంటుచేసిన లోన్సు తెచ్చుకోవాలి అంటే మిల్చి కేటిల్ దొరకని పరిస్థితులలో అది కొనుక్కొని తెచ్చుకోడానికి అయ్యే ఖర్చులుకూడా దానిలోనే ఇస్తే ఇచ్చిన ఎమవుంటు సరిగా వినియోగ పడక ఇచ్చిన లోన్సు సరిగా ఉపయోగించడం లేదు అనే బ్లేము వాళ్లమీద వేయడం జరుగుతూ ఉంది. అధ్యక్షా, సరిఅయిన థింకింగు లోటి కేవలం లేబరు ఓరియంటెడ్ ప్రాజెక్టులను టేకప్ చేసి ప్రతి గ్రామంలోను గ్రామీణ సంబంధమైన పరిశ్రమలు నెలకొల్పేటట్లు కనీసం గ్రామానికి ఒక 50 మందికి అయినా ఉద్యోగాలు దొరికేట్లు చేయాలి. పట్టణాలకు పరుగెత్తే అవకాశం లేకుండా పోతుంది అని మనవి చేస్తున్నాను కోపరేషన్ డిపార్టుమెంటు లాండు రెవిన్యూ డిపార్టుమెంటుతో సహకరించాలి. లాండు రెవెన్యూ డిపార్టుమెంటు అన్ని డిపార్టుమెంటులకు మేమే తలమానికంగా ఉన్నామని అన్నిటిమీద వాళ్ల ఉద్దేశాలు రుద్దడం జరుగుతూ ఉంది. అటువంటిది జరగకుండా చూడాలని మనవి చేస్తున్నాను. సివిల్ సప్లయిస్‌కు సంబంధించి కమిటీలు వేస్తున్నారు. రెవ్యూ కమిటీలు వేశారు అవి ఏవిధంగా పనిచేస్తున్నాయో తెలియదు. ఎక్కడెక్కడ కమిటీలు వేస్తున్నారో తెలియదు. మేము జిల్లా పరిషత్తు మీటింగులలో చెబుతున్నా కూడాను ఇంతవరకు కమిటీలను గ్రామాలలో ఫారమ్ చేయడం జరగలేదు. పట్టణాలలో అయినా చేస్తామని అన్నారు. అసలు 20 పాయింట్ల పార్ములా పేద ప్రజానీకానికి ఉపయోగపడుతుందనే

ఉద్దేశంతో దీనిని జరగనీయకుండా చేయాలని కొందరు అధికారులు ఇట్లా చేస్తూ ఉన్నారేమో అని నేను అభిప్రాయ పడుతున్నాను. ఏయే జిల్లాలలో అయితే, ఏయే పట్టణాలలో అయితే ఇటువంటి కార్యక్రమం జరిగకుండా అనవసరంగా ఆలస్యం చేస్తున్నారో అటువంటి అధికారులమీద తగు చర్య తీసుకొని వారికి తగినటువంటి గుణపాఠము నేర్పాలని మనవి చేస్తున్నాను. పేరు లేని వారికి పేళ్లు ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ముఖ్యంగా జిల్లా పరిపాలనలో జరిగే అవకతవకలను సరిదిద్దక పోయినట్లయితే ప్రజలకు ప్రభుత్వానికి ఉన్నటువంటి సన్నిహిత సంబంధాలు మాసిపోతాయని విజ్ఞప్తి చేస్తూ నేను ముందు చెప్పిన గ్రామాలలో సెపరేటు అడ్మిని స్ట్రేషన్ ఇచ్చేసి లాండు రెవిన్యూ కలెక్షన్స్ వారినీన్ని వీరికి సంబంధం లేకుండా చేయాలని సర్వే డిపార్టుమెంటువారిని ఎక్కువగా వేయాలని కోరుతున్నాను.

కుమారి ఎం. కమలమ్మ (నక్రెకల్).—అధ్యక్షా, రెవెన్యూ శాఖామాత్యులు ఆబ్కారీ శాఖామాత్యులు ప్రవేశపెటిన పద్దులను బలపరుస్తూ కొన్ని సూచనలు చేయ దలచాను. పతన్‌దారీ సిస్టమును రద్దుచేసి క్లర్కులను నియమించాలని పదే పదే కోరుతూ వచ్చాము. కనీసం ఇప్పుడైనా దానికి బిల్లు రూపంగా తెచ్చి చట్టం పాసు చేయాలి. పాసుబుక్స్ కావాలి. పాస్‌బుక్స్ లేకపోతే అతను ఎంత భూమి కొన్నాడు, ఎంత భూమి వున్నది, ఎంత అప్పు తీసుకున్నాడు అనేది చెప్పడానికి పటేల్ పట్వారీ లకు సాధ్యపడదు. మహారాష్ట్రలో ఈ పాస్‌బుక్స్ సిస్టమ్ ఉంది. మొన్ననే కోపరేటివ్ సొసైటీ వారు అక్కడకు వెళ్ళి చూసారు. కాబట్టి మన దగ్గర కూడా ఈ పాస్‌బుక్స్ అమలులోనికి తీసుకు వచ్చినట్లయితే బాగుంటుంది. ఒక అప్లికేషన్ పెడితే అది తాసీల్‌దార్ నుండి ఆర్. డి. ఓ., ఆర్. డి. ఓ నుండి డి. ఆర్. ఓ ఇట్లా అందరికి పోవలసివస్తుంది. ఇది కాకుండా చెప్పినది వెంటనే అమలు చేయడానికి వీలుగా ఎడ్మినిస్ట్రేషన్‌లో మార్పు రావాలి. పన్నులు వసూలు చేసేప్పుడు అతను కట్టకపోతే అతని మోటారుని, తింటిగింజలను, విత్తనాలు ఉంటే వాటిని లాక్కు పోతున్నారు. అట్లా అతనిదగ్గర వాటిని తీసుకుపోయినట్లయితే అతను మళ్ళీ వాటి కొరకు ఇంకొకచోటికి బిక్షానికి పోవలసి వస్తుంది. అందుచేత దీనిని ఇ కాకుండా పంట వచ్చినప్పుడే పైరు ఉన్నప్పుడే వాళ్లు వచ్చి అక్కడ ఉండి కలెక్షను చేసుకునే టట్లు చూడాలి. లేకపోతే వాళ్లకు చాల కష్టము అవుతుంది. లాండ్సు ఎసైన్‌మెంటు చేయడానికి ఎమ్. ఎల్. ఏలతో సహా ఒక కమిటీని వేశారు. కాని అది అంతటితో సరిపోదు. భూములు ఇచ్చేటప్పుడు అక్కడ ఎవరికి ఇస్తున్నారు అనేది పటేలు పట్వారీకి లేకపోతే రెవిన్యూ ఇన్‌స్పెక్టరుకి తెలుస్తుంది కనీసం ఎవరికి, ఎటు వంటి వారికి అవి చెందుతున్నాయి అనేది తెలియదు. అందుచేత ఎమ్.ఎల్.ఏ లకు కూడా భూములు పంచేప్పుడు అక్కడ ఉండే అవకాశం కలుగజేయాలి. ఇట్లా పంచిన ఎసైన్‌మెంటు లాండ్స్ అన్నీకూడా మళ్ళీ ప్రభుత్వం దగ్గరే ఉంటున్నాయి. వాళ్ళకు ఇవ్వడం లేదు. ఉదాహరణకు అగామోతుకూరు అనే గ్రామంలో లాండు ఎసైన్‌మెంటు జరిగింది. పట్టాలు ఇచ్చారు. మూడు సంవత్సరాలు అయింది. కాని ఆ పట్టాలు హరిజనులకు లేకుండా పోయింది. కాబట్టి ఏదైనా ఒక పని తల పెట్టినప్పుడు అది అమలు జరిగేట్లు కూడా చూడాలి. ఫనం గీసేవాడిదే చెట్టు అన్నాము. సొసైటీలు ఫారమ్ చేశాము. కాని దానిలో మళ్ళీ పాత పాడమున్నారు.

మళ్ళీ ఈ పాటల్లో పడితే ఎవరికి డబ్బు ఎక్కువ ఉంటే వాడు వేసుకు పోతున్నాడు. కల్లు, సారాయి, ఫారిన్ లిక్కరు అని మూడు రకాలు ఉన్నాయి. ఫారిన్ లిక్కరుకి ఒకే ఒకసారి టాక్సు పడుతుంది. కాని కల్లు అట్లాకాదు. ఈ ఊరిలో 6 రూపాయలు ఉంటే ఇంకొక ఊరిలో సారా 12 రూపాయలు ఉంటుంది. ఇంకొక ఊరిలో 20 రూపాయలు ఉంటుంది. దీనివల్ల కల్తీ సారా చేసి అమ్మడం, దానివల్ల ప్రజలు చనిపోవడానికి అవకాశం కలుగుతుంది. దీనిమీద రమారమి వందకోట్లు సంపాదిస్తున్నారు. కనీసం గీసేవాళ్ళకి ఏదైనా వెల్‌ఫేర్ గురించి ఆలోచిస్తున్నారా? ఇప్పుడుకూడా దీంట్లోకూడా ఆలోచిస్తాము అని అంటున్నట్లే ఉంది. మనం పేదం కోసమే నని చెబుతూ ఆలోచించడం అనే మాట ఎందుకు? ఎంతకాలం ఆలోచించాలి, 5 సంవత్సరాలుగా ఆలోచిస్తున్నాము. వాళ్ళకు వెల్ఫేరు ఫండు పెట్టాలి, హకేమాలీ పన్ను రెండు రూపాయల నుంచి 4 రూపాయలు చేశారు. చాలా థాంక్సు మేము ఒప్పుకుంటాము. కాని ఆంధ్రలో ఒక పద్ధతి తెలంగాణా ఒక పద్ధతి ఉంది. ఆంధ్రలో డైరెక్టుగా రైతుకు చెందుతుంది. కాని ఇక్కడ మాత్రం ఆఫీసర్ల చుట్టూ తిరగాలి. ఆంధ్ర ప్రదేశ్ అనుకున్నప్పుడు రెండు చోట్ల ఒకే పదతి వుండాలి. ఏదైనా ఒక పద్ధతి పెట్టండి. ఇట్లానే దేవాదాయ భూములు దున్నుకునేవాడికే ఆ భూమి ఇస్తే బాగుంటుంది.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— అధ్యక్షా, నేను ముఖ్యంగా కల్లుసారాయి మీద తీసుకుంటున్నాను. కాంగ్రెస్ గవర్నమెంటు ప్రొహిబిషను ఇంటర్‌డ్యూస్ చేయడంలో ఫేవరబుల్‌గా లేనట్టు కనబడుతోంది. ఒకప్పుడు వాళ్ళు ఎగ్జిబిషన్ గ్రౌండ్సులో ఒక కాన్ఫరెన్సు తీసుకున్నారు. సుశీలా నయ్యరు అధ్యక్షతన మోహన్‌లాల్ సుఖాడియా, చీఫ్ మినిష్టరు, పురుషోత్తమరెడ్డి అంతా కలిసి కాన్ఫరెన్సు పెటారు. వాళ్ళ లీడరే శ్రీమతి గాంధి పెట్టిన 12 పాయింట్ల ప్రోగ్రాంపైన మనం కట్టుగా పనిచేయాలి అనేసి ఎన్నోసార్లు ప్రెస్ కాన్ఫరెన్సు తీసుకున్నారు. పబ్లిసిటీ ఇచ్చారు ఇది అంతా ఒక స్టంట్ మాత్రమే పబ్లిసిటి గురించి ఈ పనులన్ని చేశారుగాని ప్రొహిబిషను మినిష్టరు పురుషోత్తమరెడ్డి కల్లు దుకాణాలు స్కూల్సు దగ్గరే ఇచ్చారు. ఇది గవర్నమెంటుకి సిగ్గుచేటు. స్కూల్సు ప్రక్కన కల్లు సారాయి దుకాణాలు పెడితే వాటి ప్రభావం పిల్లల పైన పడుతుంది. ఎన్ని పిటీషన్సు పెట్టినా వినిపించుకోలేదు. పేదవాళ్ళు పనులు చేసుకుని కట్టెలు, మిరపకాయలు, అవి తీసుకుని వెడుతూ భార్యభర్త ఇద్దరూ వచ్చి అక్కడ తాగుతూ ఉంటారు. చిన్న బిడ్డలను కూడా త్రాగు బిడ్డా అని త్రాగిస్తూ

11-10 a.m. వుంటారు. నేను ఇది 11 సంవత్సరాల నుండి చెబుతున్నాను 100 కోట్లు ఆదాయం రావాలనే చూస్తున్నారు కాని వారి ఆరోగ్యం గురించి ఆలోచించడం లేదు. ఈ 100 కోట్లు ఆదాయం మనకు పేదల నుండే వస్తున్నది. కల్లులో ఏమి కలుపుతున్నారో మంత్రులు గమనించారా అని అడుగుతున్నాను. వారి కళ్ళు కనిపించడం లేదా అని అడుగుతున్నాను. గ్రుడ్డివారు అయ్యారా అని అడుగుతున్నాను. కల్లు త్రాగిన మనిషిని ఒక దెబ్బ కొడితే క్రింద పడి చనిపోతాడు. మొత్తం శరీరం అంతా పాయిజన్ అవుతుంది. అయినా మంత్రిగారు శ్రద్ధ తీసుకోవడంలేదు. పేదవారికి సహాయం చేస్తున్నామని చెబుతున్నారు. ఏమి సహాయం చేస్తున్నారని అడుగుతున్నాను. లక్షల

ఎకరాలు పంచామని చెబుతున్నారు. ఎక్కడ పంచారని అడుగుచున్నాను. కేవలం కాగితాలు మీద తప్ప పట్టాలు ఇంకెక్కడా కన్పించవు. ఎకనమికల్లీ బ్యాక్‌వర్డుకు ఇస్తున్నారు, షెడ్యూల్డు జాతుల వారికి ఇస్తున్నారా, ఎవరికి భూములు ఇస్తున్నారని అడుగుతున్నాను. మంత్రులు టూర్స్‌కు వెడితే పట్టాలు పంచడం కన్నా వేరే ప్రాముఖ్యత గల పని ఏమీ వుండదు. పట్టా తీసుకొని భూమి దగ్గరకు వెడితే పట్టాదారు భూమి నుండి వెళ్ళగొడతారు. పేదవారు కూడా మనుష్యులుగా బ్రతికేటట్లు చూడండి. వారికి వుండటానికి ఇల్లు వుండేట్లు చూడండి. వారూ తమ భార్యా బిడ్డలను సరిగా పోషించుకొనే పరిస్థితి కల్పించండి. వారికి వ్యవసాయం చేసుకోటానికి ఎద్దులు, ఎరువులు, విత్తనాలూ అన్నీ ఫ్రీగా ఇవ్వండి. నేను ఛాలెంజి చేస్తున్నాను. ఒక్క మినిష్టరును సమాధానం చెప్పమనండి. ఏ గ్రామంలో ఎవరికి, ఎంతెంత భూమికి పట్టాలు ఇచ్చారో, ఎన్ని పశువులు ఇచ్చారో చెప్పమనండి గట్స్ వుంటే చెప్పమనండి. మంత్రులకు అలా చెప్పేదమ్ములు లేవని చెబుతున్నాను. వారు చేతకాని మినిష్టర్లు అని చెబుతున్నాను.

ఒక గౌరవ సభ్యుడు :— రంగారెడ్డిగారికి కూడా లేవా ?

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—రంగారెడ్డిగారికి కూడా లేవని చెబుతున్నాను.

శ్రీ పి. రంగారెడ్డి :—దేనిలో చేతకాలేదని చెబుతున్నారు ?

శ్రీమతి ఈశ్వరీబాయి :—భూములు పంచడంలో చేతకాలేదు. చేతకాని మినిష్టర్లని ప్రూవ్ అయ్యారు. అరక్ షాప్స్ స్కూల్సు దగ్గర నుండి, టెంపుల్స్ దగ్గర నుండి తీసివేయాలని చెప్పుతున్నాను. 12 పాయింట్ల ప్రోగ్రాం ప్రజలను మోసం చేయటానికి, ప్రెస్‌లో పెద్దగా పబ్లిసిటీ చేసుకోవటానికి పెట్టారు. అంతేకాని వాస్తవంగా అమలు చేసే ఉద్దేశం మీకు లేదు. ఇలిసిట్ లిక్కర్ త్రాగి ఎంతమంది చనిపోయారో మీకు తెలుసు. ఎంతమందిని అరెస్టు చేశారు, ఎంతమందిపై చార్జి షీటు పెట్టారు, ఎంత మందిపై కేసులు పెట్టారు, ఎంత మందిపై విచారణ జరిగిందని అడుగుతున్నాను. కొంత మంది మినిష్టర్లు ఎందుకు వారిని విడిపిస్తున్నారని అడుగుతున్నాను. కొంతమంది మినిష్టర్లు పోలీసు వారికి చెప్పి విడిపిస్తున్నారు వారిచేతిలో డబ్బు పెడితే వదిలిపెడుతున్నారు

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :— మినిష్టరుచేతిలో డబ్బుపెడితే వదిలిపెడుతున్నారనేది వైల్డ్ ఎలిగేషన్........

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—ఐయాం నాట్ ఈల్డింగు. ఏమీ తప్పులు చేయనివారిని 18నెలలు జైలులో పెట్టారు. దొంగసారాయి కాశారని ఇండ్లులూటీచేశారని ఇండ్లుతగుల పెట్టారని ఏమి చేశారని ఎమర్జన్సీలో18 నెలలు భార్యా పిల్లలను దూరంచేసి అమాయకులను జైలులో పెట్టారు. దొంగసారాయి అమ్ముతున్నవారిని ఎందుకు విడిపిస్తున్నారని అడుగుతున్నాను. (బెల్) ఇంతకంటే ఎక్కువ సమయం లేదు కనుక ఇంతటితో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి (మునుగోడు) :— అధ్యక్షా, ప్రవేశపెట్టిన డిమాండులు కాంగ్రెసు పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా వున్నాయి కనుక, అన్ని వర్గాలవారికి,

ముఖ్యంగా బలహీనవర్గాల వారికి దోహదం చేసే విధంగా వున్నాయి కనుక నేను ఆ ఆ మంత్రులను అభినందిస్తూ వారిని బలపరుస్తున్నాను. జిల్లా ఎడ్మినిస్ట్రేషన్ విషయంలో శాసన సభ్యులు అనేకసార్లు ఇక్కడా, బయటా ఒక విషయం చెప్పటం జరిగింది. జిల్లాలో నాన్ అఫిషియల్స్‌కు ప్రాముఖ్యత లేకుండా పోయింది. కలెక్టర్లు మంత్రుల కంటే ఎక్కువ పవర్స్ అనుభవిస్తున్నారు. నెలలో పదిహేనురోజులు మీటింగులోనే వుంటారు. ఎప్పుడు వెళ్ళినా
11-20 a.m. కలవరు. దానివల్ల ప్రజల పనులు జరగటంలేదని చెప్పటం జరిగింది. అదేవిధంగా జిల్లాలలో కూడా యాన్వల్ ప్లానింగు తయారు చేసేటప్పుడు శాసన సభ్యులనుగాని యితర అధికారులను గాని యిన్‌వాల్వ్ చేయటంలేదు, పూర్తిగా ప్రజలకు అనుకూలంగా లేకుండా వుంటున్నది. యీ విషయాన్ని ముఖ్యమంత్రిగారు గమనించాలి. డిలేయిన్ యింప్లిమెంటేషను ఆఫ్ వీకర్ సెక్షన్స్ ప్రోగ్రాం, వుంది. కరప్షన్ విపరీతంగా పెరిగిపోయింది. హౌస్ సైట్సు యిచ్చే కార్యక్రమం నెలలు నెలలు తీసుకుంటున్నది. పట్టాలు గ్రాంటు చేసినా పంచి యిచ్చే కార్యక్రమం సక్రమంగా జరగడంలేదు. జిల్లా అడ్మినిస్ట్రేషన్ పూర్తిగా ఓవర్‌హాలు చేయాలి. ఫామిన్ రిలీఫ్ వర్క్స్ గురించి చెప్పాలి. మా వద్ద గత సంవత్సరము సరిగా పంటలుపండకపోతే ఖరీఫ్ శిస్తును మాఫ్ చేశారు. కమర్షియల్ క్రాప్స్ మీద మాఫ్ చేశారు. అయినప్పటికి కరువు పనులు మొదలు పెట్టలేదు. ఈ సంవత్సరము జిల్లాలో నూటికి 90 వంతులు భాగంలో వర్షాలు పడలేదు. ప్రజలు అనావృష్టికి గురి అయినారు. వెంటనే ఫామిన్ రిలీఫ్ కార్యక్రమాలు చేపట్టాలని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా టెనన్సీ విషయములలో ఆందోళనకరంగా వుంది. టెనన్సీ యాక్టు 54లో బూర్గుల రామకృష్ణారావుగారు వున్నప్పుడు చేయటం జరిగింది అప్పుడు అమలు జరగలేదు 30 సంవత్సరాలు తరువాత 38 ఇ సెక్షన్ అమలు జరుపుతున్నామన్నారు. దానివల్ల టెనన్సీ దొరికినవారని చాలా మందిని యిదివరకు బేదఖలు చేశారు. తహసిల్దార్లను పట్టుకొని, మళ్ళీ పల్లాదారులు పొసెషన్ అమలు చేసుకున్నారు. టెనన్సి క్రింద వంద ఎకరాలు దొరికినవారున్నారు. వారి నుంచి బీద ప్రజలు కొన్నారు. కమర్షియల్ బ్యాంకుల నుండి కోఆపరేటివ్ బ్యాంకుల నుండి అప్పులు తెచ్చుకొని బావులు త్రవ్వుకొని ఆ భూములను డెవలప్ చేసుకున్నారు అమ్మినవారు చిన్నరైతులు మాత్రము మిగిలిపోయారు, పెద్దరైతులందరు గ్రామాలలో. లేకుండాపోయారు. హైద్రాబాదులో యిండస్ట్రీస్ పెట్టుకొని యిండ్లు కట్టుకున్నారు. ఇప్పుడు బేదఖలు అయ్యేవారు రెండు ఎకరాలు వున్నవారు. చాలా గ్రామాలలో బీద రైతులను టెనన్సీ పేరు మీద బేదఖలు చేస్తున్నారు. అందుకని ప్రభుత్వం వెంటనే పరిశీలించి 5 ఎకరాలు పదిఎకరాలువున్న బీదరైతులను టెనన్సి నుండి తొలగించడానికి అవకాశం లేకుండా చేయాలని రెవిన్యూ మినిస్టరుగారిని కోరుతున్నాను. ఎబాలిషన్ ఆఫ్ కమర్షియల్ టాక్సెస్‌ను బీద ప్రజలు కోరడం వల్ల ప్రభుత్వం అంగీకరించింది. అందుకు ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. టెంపుల్ అడ్మినిస్ట్రేషన్ విషయంలో చాలా అవకతవకలు జరుగుతున్నాయి. టెంపుల్ లాండ్సు ధనవంతుల చేతుల్లో వున్నాయి. వాటివల్ల టెంపుల్స్‌కు ఆదాయం రావడంలేదు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి వాటిని ఆక్షన్ వేస్తే ఆదాయం రావడానికి వీలుంది. వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఆ విధంగా చేయాలి. ఐ వుడ్ కంగ్రాచ్యులేట్ ది ఎక్సయిజ్

మినిష్టరు. మొత్తం డిపార్టుమెంటును రీ ఆర్గనైజ్ చేశారు. ప్రమోషన్సు రావను కాని నిరాశజనకంగా వున్నటువంటివారికి ప్రమోషన్సు రావడానికి అవకాశం కలిగింది అందులోనిస్టాఫ్‌కు ట్రేనింగ్ ప్రోగ్రాంఅనేది బడ్జెటులోయింక్లూడ్ చేశారు.ఎస్.ఐ.,వి.ఐ.లు డిపార్టుమెంటులో వున్నారు, క్రమశిక్షణ లేకుండా వుంది, కరప్షన్ విపరీతంగా పెరిగింది సక్రమంగా పనిచేయడం లేదు జవాన్సుకు. ఆఫీసర్సుకు సక్రమమైన పద్ధతిలో ట్రేనింగు యిచ్చి ఆంధ్ర ఏరియాలో మాదిరిగా గన్స్‌తో ట్రేనింగు యిచ్చినందువల్ల దేశానికి అత్యవసర పరిస్థితి వచ్చినప్పుడు యితర విషయాలలో కూడా తోడ్పడడానికి వీలుంటుంది. క్రమశిక్షణ పొందడానికి వీలుంటుంది. ఆ విధంగా చేస్తున్నందుకు మినిష్టరుగారిని అభినందిస్తున్నాను. పోతే రిజిస్ట్రేషను డిపార్టుమెంటులో విపరీతంగా కరప్షను వుంది మంత్రి అయినా, శాసన సభ్యులు అయినా, పెద్ద ఆఫీసర్లు అయినా భూములు అమ్ముకున్నప్పుడు రిజిస్ట్రేషను ఆఫీసులో కొంత సమర్పించుకోవలసిందే. దానిని ఏ విధంగా కంట్రోలు చేయాలో నాకు అర్థంకావడం లేదు. ఒకటి రెండుసార్లు రిజిస్ట్రేషను చేసేప్పుడు ఐ రెప్యూజ్డు టు పే. అందుకని దాదాపు ఒకటి రెండునెలలు అది లేదు, యిది లేదు అని త్రిప్పారు, ఆఖరుకు పట్వారీ నాకు తెలియకుండా పోయి సమర్పించుకున్న తరువాతనే రిజిస్ట్రేషను జరిగింది. ఈ విషయం క్షుణ్ణంగా పరిశీలించి ఆ డిపార్టుమెంటులో కరప్షన్ లేకుండా చేయాలని కోరుతున్నాను. ఇనాం ఎబాలిషన్ యాక్టు 1973 లో మొదలు అయింది. 1977 వరకు కూడా తఖ్తాలు మా జిల్లాలో తయారుకాలేదు, పనిసాగడం లేదు, ఇనాం ఎబాలిషన్ యాక్టుకు టైము లిమిట్ పెట్టి యీ సంవత్సరము డిశంబరులోగా పూర్తి చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను జైహింద్.

శ్రీ కె శాంతయ్య (పాలేరు):—అధ్యక్షా, రెవిన్యూ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ముఖ్యంగా వాణిజ్య పంటలపై అదనంగా విధించిన శిస్తును రద్దు చేసినందుకు వ్యవసాయదారుల పక్షాన ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతున్నాను. గత 16 సంవత్సరాల నుండి యీ సభలో సర్వీసు యినామ్సు గురించి చెబుతున్నారు, ప్రభుత్వం వాటి అన్నింటిని రద్దుచేసి పట్టాలు యివ్వడానికి నిర్ణయించినందున ప్రభుత్వానికి ధన్యవాదాలు చెబుతున్నాను. కాని పట్టాలు ఎవరికి చేసేది పూర్తిగా అస్పష్టంగా వుంది, నైజాం కాలములో గ్రామాలలో వెట్టిచాకిరి చేసే మంగలి, చాకలి, కుమ్మరి, కమ్మరిలాంటి వారికి యినాం భూములు యిచ్చారు. ప్రభుత్వానికి, ప్రజలకు సేవచేసే నిమిత్తం ఎప్పుడు పిలిస్తే అప్పుడు హాజరు అయ్యే విధంగా వుండేదానికి అని ఆ విధంగా చేశారు. నేటికీకూడా వారు తెలంగాణా ప్రాంతములో వెట్టిచాకిరి చేస్తున్నారు। ఉదాః కొన్ని గ్రామాలను మినహాయిస్తే, యిది ఉండనే వుంది. ఈ యినాం భూములను వెట్టిచాకిరి నిమిత్తం యిచ్చారనే వుద్దేశము వారిలో పోలేదు. ఆ నాడు యిచ్చిన భూములు. ఎవరికి అమ్మకూడదు. తాకట్టు పెట్టకూడదు అని యిచ్చారు, అమ్మిన

చెల్లదని కూడా చెప్పారు. అయినప్పటికి కొంత మంది సర్వీసు యినాముదారులు అమ్ముకోవడం, కౌలుకు పెట్టడం జరిగింది. ఆ భూములు అమ్ముకున్నా, కౌలుకు పెట్టుకున్నా, ఆ భూములు వారి చేతిలో లేకపోయినప్పటికి యీ నాటికి ఆ విధంగానే పని చేస్తున్నారు. అందుకని పట్టాలు చేసేప్పుడు పూర్వము నైజాం కాలములో యినాం దారులుగా గుర్తించబడిన సర్వీసు యినాముదారులకు పట్టాలు యిస్తేనే న్యాయం 11 30 a.m. జరుగుతుంది. ఎందుంచేత కొన్ని ప్రాంతలనుంచి ఉన్న ఆస్తిపాస్తులను అమ్ముకొని ట్రైబల్ ఏరియాస్‌కు పోయినవారు వున్నారు. అక్కడ భూములు కొనుక్కున్నారు. అయితే ట్రైబల్స్ భూములు యితరులు కొనకూడదనే శాసనం వుంది. యిక్కడ ఆస్తిపాస్తులు అమ్ముకొని అక్కడికి పోతే అక్కడి నుండి ఏమి ఆస్తిలేకుండా నిస్సహాయంగా తిరిగి రావడం జరుగుతున్నది. ఆ దేవిధంగా ఆర్థిక యిబ్బందుల వల్ల హరిజనులు, హరిజనేతరులకు అమ్మినటువంటి బలవతా యినాము భూములను తిరిగి హరిజనులకే యిప్పించినట్లయితే ప్రభుత్వం న్యాయం చేసినట్లవుతుందని భావిస్తున్నాను. ఈ విషయంలో తెలంగాణా ప్రాంత శాసనసభ్యులందరూ ఏకీభవించి మార్చి 30 వ తేదీనాడు మంత్రిగారికి మెమోరాండం సమర్పించాము. దానిమీద ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకొంటుందనే ఆశ నాకు ఉంది. దానివల్ల గ్రామాలలో అల్లకల్లోలం ఏర్పడే అవకాశాలేమీ లేవు. ఇనాముదార్లకు ఇనాము భూములున్నాయనే ఉద్దేశంతో ప్రభుత్వం కలుగజేస్తున్నటువంటి సహాయం ఏమీ వారికి అందలేదు. వారికి ఇంత వరకు బంజరు భూములు లభించలేదు. ఆనాడు ఇచ్చినటువంటి బంజరు భూములలో ఇనాముదార్లకు ఒక్క ఎకరం కూడా లభించలేదు. ఎట్టివారు ప్రభుత్వానికి నమ్మకమైన బంటులుగా పనిచేసారు. ఈనాడు 5 సంవత్సరాలు శాసనసభ్యులుగా ఉన్న వ్యక్తికి పెన్షను ఏర్పాటు చేశారు. తరతరాలుగా వెట్టిచాకిరీ చేసినటువంటి హరిజనులకు కాని కమ్మరవారికి కాని, కుమ్మరి వారికి కాని, చాకలి వారికి కాని ఎందుకు పెన్షను ఏర్పాటు చేయరో అర్థం కావడంలేదు. 15, 20 సంవత్సరాలు స్వీపర్‌గా పనిచేస్తే వారికి ప్రభుత్వం పెన్షను ఇస్తున్నది. భర్త లేకపోతే భార్య పనిచేసింది, భార్య లేకపోతే పసిపిల్లలచేత చేయించుకున్నారు. వారిచేత పశువులకు గడ్డి తెప్పించుకున్నారు, కట్టెలు తెప్పించుకున్నారు. ఖజానా దగ్గర బంటులుగా పని చేసినవారికి, ఇనాందార్లకు పెన్షను ఏర్పాటు చేయాలని కోరుతూ తమరు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ నిమ్మల రాములు (చిలకుర్తి) :— అధ్యక్షా, రెవిన్యూ మంత్రిగారు ప్రవేశపెట్టిన రెవిన్యూ డిమాండును, మిగిలిన డిమాండును బలపరుస్తూ కొన్ని విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకొని రాదలచుకున్నాను. గ్రామ వ్యవస్థలో రైతాంగం దగ్గర రెవిన్యూ శిస్తు వసూలుచేసే విధానంలో ఎలాంటి మార్పులూ రాలేదు. గ్రామాలలో పట్వారీలు కలెక్షన్ డిమాండులు తయారు చేయకుండా ఇష్టం వచ్చినట్లు రైతాంగం దగ్గర వసూలు చేస్తున్నారు. కాని అది ప్రభుత్వానికి చెల్లించకుండా తిరిగి రైతును బకాయి ఉన్నావని కట్టమంటున్నారు. ఈ విషయాలు ఎన్నో సార్లు స్థానిక అధికారులకు, ప్రభుత్వం దృష్టికి తీసుకొని వచ్చినా దానిమీద ఎలాంటి చర్యలు తీసుకోలేదు. రైతాంగం చెల్లించిన శిస్తును మళ్ళీ చెల్లించమంటూ ఉంటే వారు కట్టలేక ఇబ్బందుల పాలు అవుతున్నారు. మిర్యాలగూడెం తాలూకాలో

బుర్రాయిపాలెంలోని పట్వారీ శేషగిరి రావుగారు 2 లక్షల రూపాయలు శిస్తు క్రింద వసూలు చేసి ప్రభుత్వ ఖజానాకు జమకట్టకుండా మరల తిరిగి రైతాంగాన్ని ఆ రెండు లక్షల రూపాయలు కట్టమంటున్నారు. అదేవిధంగా గ్రామాలలో కలెక్షన్ డిమాండ్సును, బాలెన్సు సీట్సును తయారు చేయకుండా శిస్తులు వసూలు చేస్తున్నారు. అలాగ చేయడంవల్ల ఒక్కొక్క రైతు కొన్ని వేల రూపాయలు తిరిగి చెల్లించవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. దాని వల్ల వారి ఆస్తులను, పశువులను జప్తు చేసే పరిస్థితి ఏర్పడుతున్నది. అందుచేత రెవిన్యూ విధానంలో సమూలమైన మార్పులు తీసుకొని రావలసిన అవసరం ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను. అందులో పట్వారీ విధానాన్ని పూర్తిగా మార్చి రైతాంగానికి మేలు చేయకపోతే రైతాంగం ఇబ్బందులపాలు అవుతారని మనవి చేస్తున్నాను. 38 ఇ క్రింద పట్టాలు ఇచ్చారు. కాని ఒక్క కౌలుదారు కూడా భూమిమీద ఉండలేకపోయారు. అదేవిధంగా బంజరు భూములను పంచిపెడుతున్నారు. అవి కూడా సరిగంగా పంచిపెట్టడం లేదు. కొన్ని వందల రూపాయలు ఖర్చు పెడితేనే కాని సౌకర్యం లేదు. ఇది అంతా గూడుపుఠానీ క్రింద జరుగుతున్నది జిల్లా పరిపాలనా వ్యవస్థ, తాలూకా పరిపాలనా వ్యవస్థ, గ్రామ పరిపాలనా వ్యవస్థలలో చాలా అన్యాయాలు, అక్రమాలు జరిగిపోతు న్నాయి. వీటివల్ల రైతాంగం ఇబ్బందులకు గురి అవుతున్నారు. అందుచేత ఇప్పటికైనా ఈ శిస్తు వసూళ్లలో రైతు కు రశీదులు అందేట్లు, వారు ఇంకా ఎంత కట్టవలసి ఉందో తెలిసేట్లు ఆ వ్యవస్థను మార్చాలని మనవి చేస్తున్నాను. ఎడ్యుకేషను విషయంలో కూడా చాలా అన్యాయాలు, అక్రమాలు జరుగుతున్నాయి. తరువాత, ఎక్సైజులో పూర్వం నిరంకుశ నిజాం ప్రభుత్వ కాలంలో ఎటువంటి చట్టాలు వున్నాయో నేటి వరకు అవే చట్టాలు అమలు జరుపబడుతున్నాయి. ఇప్పటికి కూడా హర్రాజుల పద్ధతిని అవలంబిస్తున్నారు. అది సరైన పద్ధతి కాదు. ఇప్పుడు ఎక్సైజులో ప్రత్యక్షంగా దోపిడి విధానం జరుగుతున్నది. ప్రభుత్వానికి అద్ద చెల్లించవలసి వస్తున్నది. డిపార్టుమెంటు ఉద్యోగస్థులకు అద్ద చెల్లించవలసి వస్తున్నది, హకేమాలి అనే పేరుతో వారు చెట్లు గీసుకొనడానికి చెల్లించవలసింది ఈ విధంగా మూడు రకాలైన అద్దులను వారు చెల్లించవలసి వస్తున్నదని చెప్పడానికి విచారిస్తూ ఈ పద్ధతిలో మార్పులు తీసుకొని రావాలని కోరుతూ తమరు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎమ్ నాగిరెడ్డి :— అధ్యక్షా, లాండు రెవిన్యూకు సంబంధించి, డిస్ట్రిక్టు అడ్మినిస్ట్రేషనుకు సంబంధించి ఇదివరకు అనేకసార్లు చర్చలకు రావడం జరిగింది. గ్రామం, పంచాయతీ, సమితి, తాలూకా, రెవిన్యూ డివిజను, కలెక్టరేట్, రెవిన్యూ బోర్డు, సెక్రటేరియట్ - ఇన్ని అంతస్థులు ఉండడంవల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు, దీనిని తగ్గించాలని చెప్పడం జరిగింది. అనేక చర్చలు జరిగిన తరువాత చివరకు పంచాయతీరాజ్ డిపార్టుమెంటును, రెవిన్యూ బోర్డును క్లబ్ చేసి కోఆర్డినేషన్ చేయాలనే నిర్ణయం చేసినప్పటికీ ఇంతవరకు అమలు చేయకుండా కోల్డు స్టోరేజిలో పెట్టడం అన్యాయం. ఇప్పటికైనా, ప్రభుత్వం హయాములోనైనా కోఆర్డినేషన్ తీసుకొని రావాలని కోరుతున్నాను. మినిష్టరుగారు ఇచ్చిన నోటులో 27.66 లక్షలు జాయింటు పట్టాలు ఇంకా

ఉన్నాయని,11.87లక్షల పట్టాలు పరిశీలనలో ఉన్నాయని, చెప్పారు. ఇంకా 15.79లక్షల పట్టాలు పరిశీలించవలసినవి ఉన్నాయి. అవి ఎన్ని సంవత్సరాలకు విడగొడతారు? ఈవేళ గ్రామాలకు సంబంధించినటువంటి విలేజిమాప్పు కూడా దొరకడంలేదు. కావాలి అంటే బ్రిటిష్ వారు ప్రింటు చేసినటువంటి విలేజి మాప్పు తప్ప వేరొకటి లేవు ఈ ప్రభుత్వానికి విలేజి మాప్పు ప్రింటు చేయించే సాహసం కూడా లేకపోవడం అనేది చాలా విచారకరమైన విషయం. పట్టాదారు పాస్ బుక్కు కావాలని ఎప్పటినుంచో ఉంది. కాని ఇంతవరకు ఇవ్వలేదు. వాటిని యిస్తామని అనేక సంవత్సరాల నుంచి ప్రభుత్వం చెబుతున్నది. బ్యాంకు లోన్సు కావాలని అంటే పాస్ బుక్కు లేకపోవడంవల్ల రైతులు అనేక ఇబ్బందులకు గురిఅవుతున్నారు కాబట్టి ఆ పాస్ బుక్కు తయారు చేయించి, సబ్ డివిజన్ రికార్డ్సు తయారు చేయించాలి. లోన్సు కోసం గ్రామోద్యోగుల దగ్గరకు, రెవిన్యూ ఇనస్పెక్టరు దగ్గరకు పోయి సర్టిఫికేట్ తీసుకొని రావాలనే పద్ధతి లేకుండా పట్టాదారు పాస్ బుక్ చూపిస్తేనే ఏ బ్యాంకు అయినా లోను ఇచ్చే పరిస్థితి కలుగ జేయాలి. లేకపోతే రైతాంగం అనేక ఇబ్బందులకు గురి అవుతారు. కాబట్టి దాని మీద సత్వరంగా చర్యలు తీసుకోవాలని

11-40 a.m. కోరుతున్నాను. అలాగే శిస్తు విషయంలో అనేక రకాలైన శిస్తులు విధించడం జరుగుతున్నది. ఒకోసారి డబుల్ చేయడం జరుగుతున్నది. అలాంటి రెవిన్యూ మీద వాటర్ రేట్, దాని మీద సెస్సు, బి. ఫారములు, బి ఫారాల మీద శిస్తులు, వాటికి సెస్సులు ఇలాంటి అనేక రకాల శిస్తులతో రైతుకు అర్థం అయ్యే స్థితిలో లేదు. అందుకని కన్సాలిడేటెడ్‌గా ఎసెస్‌మెంటు వేసి ఎకరానికి, అయిదో, పదో, ఇరవయ్యో అని వేయదలుచుకుంటే వేసి అందులో నుంచి, పంచాయితీ రాజ్‌కు ఇవ్వవలసిందో, ఎడ్యుకేషన్ డిపార్టుమెంటుకు ఇవ్వవలసిందో ఇవ్వాలి తప్ప, ఇన్నిరకాల శిస్తులు వేసిన తరువాత గ్రామాలలో రైతాంగానికి తనకుకట్టవలసిన శిస్తు ఎంత, వాటరు రేటు ఎంత, తెలియకుండా విపరీతంగా దోపిడికి గురి అవుతున్నారు. అందువల్ల దీనిని ఆరూపంలో తీసుకురావాలని పదేపదే చెబుతున్నాము. నాగార్జునసాగర్ క్రింద 8 1/2 సంవత్సరాలుగా నీళ్లు వస్తూంటే ఇప్పటికి కన్సాలిడేటెడ్ వెట్ ఎసెస్‌మెంటు ఏది వెయ్యరు. కరణము, మునసబులకు డబ్బు ఇస్తే 10 ఎకరాలకు 5, ఎకరాలని డబ్బు ఇవ్వకపోతే 5 ఎకరాలకు 10 ఎకరాల వరి అని వ్రాస్తున్నారు. అందుకని ఐ. డి. అని వెట్ అని లోకలైజేషన్ జరిగిన తర్వాత కన్సాలిడేటెడ్ వెట్ ఎసెస్‌మెంటు వేసి ఎకరానికి ఇంత శిస్తు అని వేసినట్లయితే రైతులకు సులభంగా ఉంటుంది. విలేజి ఆఫీసర్లకు రెవిన్యూ ఎకవుంట్సు కూడా సులభం అవుతాయి. అందుకని ఇప్పటికైనా వెట్ ఎసెస్‌మెంటు కన్సాలిడేటెడ్‌గా వేయాలని కోరుతున్నాము మంత్రిగారు పట్టాలు ఇచ్చేశాము, కబేళాలు అన్ని ఇచ్చేశాము ఇళ్ళ స్థలాలకు అని చెబుతున్నారు, మొన్న కొన్ని గ్రామాలకు సంబంధించిన మెమొరాండం ఒకటి దాఖలు చేశాను. 12 వందల మందికి పట్టాలు రాలేదని దాఖలు చేశాను. నా నియోజకవర్గంలోనే 10 వేల మందికి పట్టాలు ఇవ్వవలసి ఉన్నదని పిటిషనులు రాబోతున్నాయి. ఇక్కడ చెప్పే ఫిగర్స్ వాస్తవమైనవి కావు. పట్టాలు కన్వర్షన్ చేసే విషయంలో పెద్ద ఆలజడి చేసిన తరవాత కలెక్టరు నుంచి కన్వర్షన్ చేసే అధికారం ఆర్.డి.ఓ.కు ఇచ్చినారు, ఆర్. డి. ఓ.లకు ఇచ్చాక అంతే ఉంది. తాసిలారకు కన్వర్షన్-

పవర్సు ఇవ్వడంతో మీకు వస్తున్న ఇబ్బంది ఏమిటి? బంజర్లను చేయడానికి తాహ ల్దారకు అధికారం ఇచ్చినట్లయితే అక్కడ పట్టాలు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. అందుకని దీనిని దృష్టిలో పెట్టుకొని అలాంటిది కూడా చేయాలి. అగ్రికల్చరు లేబరుకు కూడా హవుస్ సైట్స్ మీద హక్కు ఇవ్వాలని నేను మరేపదే చెప్తున్నాను. ఈ విషయం మొన్న షెడ్యూల్డు ట్రయిబ్స్ వెల్ఫేర్ కమిటి మాదగ్గర వచ్చినప్పుడు కూడా రిప్రజెంటు చేసినారు. ఎగ్రికల్చరు లేబరు కాదనిచెప్పి వాళ్ళు ఇండస్ట్రియల్ ఫ్యాక్టరీలలో పనిచేసే లేబర్ అయినా, మిషన్ కుట్టుకునే వాళ్లు అయినా, ఆర్టిజన్సు అయినా వాళ్ళను ఎలిమినేట్ చేసి, ఫోర్సుబుల్‌గా ట్రాక్టర్లను పెట్టి వాళ్ళను ఎవిక్టు చేసిన విషయం కూడా మొన్న ఆ కమిటీ ముందుకు వచ్చింది. అందుకు హవుస్ సైట్సు ఏక్టులో మార్పులు తీసుకవచ్చి పేద ప్రజలందరూ దాని క్రింద కవర్ అయ్యేట్లు చూడాలి. అట్లా అవుతేనే అందరికి వచ్చే అవకాశం ఉంటుంది. ఇప్పటికి కూడా ప్రతి పిటిషన్ మీద 2 రూ.ల స్టాంపు పెట్టాలనే నిబంధన ఉంది దానివల్ల పేదవారికి చాలా ఇబ్బందిగా ఉన్నది. బంజరు కోసం దరఖాస్తు పెట్టాలంటే 2 రు.ల స్టాంపు పెట్టాలంటే అది చాలా అన్యాయం ఇది తీసివేయాలి, పేద వర్గాలు అప్పులకు వెళితే ఎన్‌కంబరెన్సు సర్టిఫికేట్ కావాలంటున్నారు. దానికి సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో లంచాలుకాక 16 రు.లు కడిగితే గాని అది రాదు. 50 రు లు ఖర్చు పెట్టుకొని తీరా ఎన్‌కంబరెన్స సర్టిఫికేట్ తెచ్చుకుంటే అప్పు ఇస్తారన్న గ్యారంటీ లేదు. ఈ ఎన్‌కంబరెన్స సర్టిఫికేట్ పీ.ర్ సెక్షన్సు మీద తీసివేయక పోతే వాళ్ళు అనవసరంగా ప్రతి దరఖాస్తుకు 50 రు లు ఖర్చు పెట్టుకోవలసి వస్తుంది. అది వెంటనే తీసివేయాలి. మీరు ఎన్నాళ్ళకు పట్టాలు ఇవ్వరు. పట్టాలు ఉంటేనేగాని లోన్ ఇవ్వరు. టెంపరరీ పట్టాలు యిచ్చాము కదా అంటారు మంత్రిగారు. కనుక టి.బి.ఎఫ్.ల మీద కూడా పేదవర్గాల వారికి లోన్సు ఇచ్చే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. టెనెన్సీ సొసైటీస్ చాలా యిబ్బందులకు గురి అవుతున్నాయి. ఈ దుస్థితికి వచ్చిన తర్వాతే మంత్రి వర్గం లంక లాండ్సు ఆఫీ్ని ఇవ్వాలని కోరినారు. అదేవిధంగా కోపరేటివ్ టెనెంట్సు సొసైటిస్ అనేకం చాలా చోట్ల ఉన్నాయి. సాగర్ క్రింద నీళ్ళు పెట్టు కున్నవాళ్ళు ఉన్నారు లేనివాళ్ళు ఉన్నారు. మొత్తం శిస్తు వసూలు చేసే దానిలో ఇబ్బందులు ఉన్నాయి. అందువల్ల కోపరేటివ్ టెనెంట్సు సొసైటీస మెంబర్సు అందరకూ కూడా ఇన్‌డివిడ్యువల్‌గా పట్టాలు ఇస్తే వాటిని బాగుచేసుకొనటానికి, అప్పులు తెచ్చుకొనడానికి అవకాశం వుంటుంది. కమర్షియల్ క్రాప్సు ఈ సంవత్సరం పోయాయి కనుక పుల్ రెమిషన్ ఇవ్వాలి, కేంద్రంలో ఉన్న జనతా ప్రభుత్వం వారి ఎలక్షన్ మేనిఫేస్టోలో 2 1/2 హెక్టార్ల భూమి మీద శిస్తు రద్దుచేయాలని ఉంది. పదే పదే క్రాంగెస్ ప్రభుత్వం కూడా దీని విషయం వత్తిడి చేస్తున్నది, కనుక ప్రభుత్వం 2 1/2 ఎకరాల మాగాణి, 5 ఎకరాల మెట్ట ఉన్నటువంటి రైతాంగం మీద శిస్తు రద్దుచేయాలి. దానిని పూడ్చుకొలేము, స్టేటు బడ్జెటు చాలదుఅనుకుంటే కేంద్రంలో ఉన్న జనతా ప్రభుత్వాన్ని దీనికి సబ్సిడైజ్ చేయమని కోరిఅయినా సరే చేయాలని కోరుతున్నాము. కమర్షియల్ డిపార్టుమెంటులో లైసెన్సు ఇచ్చే విషయంలో చిన్న వాళ్ళకు పెద్దవాళ్ళకు ఒకే రకమైన ఫీజు పెట్టారు. ఎడల్టేషన్ అనే పేరు మీద చాలా లంచగొండితనం జరుగుతున్నది. ఎడల్టేషన్ అనేది హోల్‌సేల్ వాళ్ళమీద ఉండాలి

కాని చిన్న వ్యాపారస్తుల మీద ఉండకూడదు. సబ్ ట్రెజరీ ఒక చోట, బ్యాంకు ఒక చోట ఉండటం వల్ల చాలా ఇబ్బందిగా ఉంటున్నది. బ్యాంకు ఎక్కడ ఉంటే సబ్ ట్రెజరీ కూడా అక్కడ పెట్టాలి. దేవాలయాల భూముల విషయంలో చాలా ప్రకటనలు వస్తున్నాయి. ఒకసారి అమ్ముతామని. ఒకసారి వేలం వేస్తామని, ఒకసారి పేదవారికి ఇస్తామని అందుకని లాండ్‌లెస్‌పూర్‌కు ఈభూములన్నీ ఇవ్వాలని కోరుతున్నాను. అమ్మదానికి పెడితే మళ్ళీ భూస్వాములే కొంటారు. అందుకని ఆ భూములను పేదలకు ఇవ్వాలి.

శ్రీ కె. రంగదాసు (కొల్లాపూర్):-అధ్యక్షా, జిల్లా పరిపాలన విషయంలో మంత్రి గారు ప్రవేశపెట్టిన డిమాండు ఈ ఇచ్చిన చిత్తుకాగితాలలాగానే ఉంది జిల్లా పరిపాలనకు ఒక కలెక్టరు, ఒక రెవెన్యూ అధికారి, ఒక పి ఎ. ఇంకా కొన్ని దౌర్భాగ్య జిల్లాలలో డి. పి. ఎ. పి కి ఒక స్పెషల్ ఐ. ఎ. ఎస్. ఆఫీసరు ఉంటారు. జిల్లా కలెక్టరు విధులు చూస్తే పంచాయితి సమితిలు, జిల్లా పరిషత్తులు అమలులో ఉన్న కాలంలో నాన్ అఫీషియల్స్‌ను కాస్త, అదుపుపెట్టే ఉద్దేశ్యంతో కలెక్టరును లైజాన్ ఆఫీసరుగా ఉండేటట్లు ఉంచారు. రెవెన్యూ అధికారికి ల్యాండు రెవెన్యూ భూములకు సంబంధించిన కేసులు విచారి చే అధికారం ఇచ్చారు. ఇప్పుడు జిల్లా పరిషత్తుల పరిస్థితులు మారాయి. వీటికి ప్రత్యేకంగా ఒక అధికారిని చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును పెట్టారు కనుక వారికి ఇప్పుడు ఆ ప్రత్యేక అధికారాలు లేకుండా పోయాయి. కనుక ఇప్పుడు జిల్లా రెవెన్యూ అధికారికి ఉండే అధికారాలు జిల్లా కలెక్టరుకు మళ్ళీ బదిలీచేసి, ఈ జిల్లా రెవెన్యూ అధికారి పోస్టు లేకుండాచేసి ప్రతి జిల్లాలో అనవసరంగా ఐ.ఎ.ఎస్ ఆఫీసర్లతో కూడిన ఒక కూటమిని ఏర్పాటు చేసి, బ్రహ్మాండముగా పరిపాలన చేస్తున్నామని అనుకునేకంటే, ప్రజల మీద వేస్తున్న ఈ ఖర్చు భారాన్ని కాస్త తగ్గించి ఉన్నవారితోనే సర్దుకునే విధానం ఏదన్నా అమలు చేస్తారని నేను విశ్వశిస్తున్నాను. జిల్లా రెవెన్యూ అధికారి కూడా దాదాపు ఐ ఎ. ఎస్. ఆఫీసరే ఉంటారు కనుక వారిని తొలగించండి. జిల్లా పరిషత్తుకు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును వేస్తున్నారు కనుక అక్కడికి మారిస్తే బాగుంటుంది. జిల్లా పరిషత్తుకు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగా ఒక ఐ ఎ ఎస్. ఆఫీసరును తెచ్చిపెట్టే అవసరం వుండదు ఉన్నవారితోనే సర్దుకొనే ప్రయత్నం చేస్తారని విశ్వశిస్తున్నాను. జిల్లా కలెక్టర్లు పొలిటికల్ లీడర్లుగా తయారయ్యారు. ఎసెంబ్లీలో చాలా సార్లు చెప్పడం జరిగింది. పొలిటికల్ లీడర్లుగా తయారైన జిల్లా కలెక్టర్లు నిజంగా న్యాయం చేస్తారనుకోవడానికి వీలులేదు కాంగ్రెసుకు, కాంగ్రెసు మంత్రులకు వాళ్ళు తొత్తులుగా తయారైనారు. కాంగ్రెసుకు వ్యతిరేకంగా ఉన్నవారి విషయంలో చాలా అన్యాయాలు జరుగుతున్నాయని ఈ సభలో చాలాసార్లు చెప్పడం జరిగింది. అనేక విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. స్పెసిఫిక్‌గా ఇవ్వమన్న కేసులుకూడా ఇవ్వడం జరిగింది. వాటిమీద ప్రభుత్వం చర్య తీసుకోకపోవడంతో కేవలం తనయొక్క అసమర్థతను, బలహీనతను కనబరుస్తున్నదే తప్ప వేరేకాదు. ఐ.ఏ.ఎస్. ఆఫీసర్లను మంత్రులు ముఖ్యమంత్రుల దగ్గర నుంచి భుజాల మీద, నెత్తి మీద ఎత్తికొని, వాళ్ళు ప్రజలను పూర్తిగా హింసించినా పట్టించుకోకుండా

పబ్లిక్ మీటింగులలో వాళ్ళను పొగుడుతూ ఉండడమే ఈ ప్రభుత్వ కర్తవ్యం అయితే, ప్రజల ఇబ్బందులు ఏమాత్రము పట్టించుకోని కలెక్టర్లను మందలించలేనటువంటి బలహీనమైన ప్రభుత్వాన్ని ఏమనాలో అర్థం కావడం లేదు. ఈ మధ్య నా నియోజక వర్గంలో ఒక గ్రామంలో భూములకు కొన్ని పట్టాలు ఇవ్వడం జరిగింది. మంత్రులు వచ్చినప్పుడు ఏదో కల్పించి ఫలానా చోట భూములు ఉన్నాయని చెప్పి, ఐదువేలు సర్టిఫికేట్లు తయారు చేసి ఆ టికంగా పంచి పెట్టారు. అక్కడికి వెళ్ళి చూస్తే భూమి లేదు. భూమి లేకపోతే పట్టాలకు పెగడ్డారు. అప్పుడు పట్టాదారులు కేసు పెట్టారు. డి ఆర్. ఓ. దగ్గరకు వచ్చారు. కలెక్టరు దగ్గరకు వచ్చారు. చివరకు మాకు ఉన్న పట్టా భూములు మాకు ఉండాలి, ఏమ్మెల్యేగా డిపాజిట్ చేస్తాము మా పట్టా భూములు మాకు చూపించి మధ్యలో ప్రభుత్వ భూములు కలిసి ఉంటే తప్పకుండా మీరు తీసుకొని వాళ్ళకు పట్టాలు ఇవ్వవలసిందని డబ్బు కూడా చెల్లించి కేసులు పెట్టారు. రెండు సంవత్సరములు అయినా పరిష్కారము కాలేదు. చివరకు ఎవరికైతే పట్టాలు ఇవ్వబడ్డాయో వారు ఆ భూముల మీద దాడి చేశారు. ఆ దాడి చేసినప్పుడు వారికి వీరికి ఘర్షణ జరిగితే ఒక మంత్రిగారు కలెక్టరును ఆ గ్రామానికి తక్షణమే వెళ్ళి వారికి భూములు ఇప్పించవలసిందని, కలెక్టరుగారు స్వయముగా ఆ గ్రామానికి వెళ్ళి పట్టాలు, గిట్టాలు అవి అన్నీ ఇప్పుడు మేము చూసే పరిస్థితిలో లేము, ఇచ్చిన సర్టిఫికేట్ల మీద మాకు గౌరవము నిలవాలి కాబట్టి ఒక సర్టిఫికేటు భూమి కూడా లేదు. అనడానికి వీలులేదు కనుక మొత్తము భూములు ఈ సర్టిఫికేట్ల ప్రకారంగా ఇవ్వాలి అని ఆదేశించి వచ్చారు. ఆ ప్రకారంగా ఈ భూముల నుంచి తీసి ఇవ్వమన్నారు. ఇది హిరణ్యాక్ష ప్రభుత్వమా, హిరణ్యకశిపుడి ప్రభుత్వమా ? ఇదేనా ప్రజాప్రభుత్వం అని నేను ప్రశ్నిస్తున్నాను. మరి కేసులు ఉన్నాయి. పరిష్కారం కాలేదు. పరిష్కారం కాని పరిస్థితులలో కూడా ఈ రకంగా చేస్తూ ఉంటే ఇంక దిక్కెవరు. ఈ రైతులు ఎవరితో చెప్పుకోవాలి. తలలు పగులకొట్టుకోవలసిన పరిస్థితులు ఈ కలక్టర్లు కల్పిస్తూ ఉంటే ఇందుకేనా వీరు ఉన్నదని ప్రశ్నిస్తున్నాను. అందువల్ల ఈ విషయంలో ప్రభుత్వం ఎటువంటి ఉదాసీనతతో ఉండకూడదు. ప్రభుత్వం ఈ ఐ.ఎ.ఎస్ అధికారులు అంటే గజగజలాడిపోతుంది. ఇది ఎందుకో నాకు అర్థం కావడం లేదు. మీరు వారిని మందలించకుండా ఉంటే ప్రజలు బాధపడుతూ ఉంటారు. ప్రజలు ప్రతి విషయమూ మీదగ్గరకు వచ్చి మొరపెట్టుకోవాలంటే చాలా కష్టంగా ఉంటుంది కాబట్టి మీరు వారిని కాస్త మందలించాలని నేను పలుమారులు కోరుతున్నాను. ప్రభుత్వం పట్టించుకోని సందర్భాలు చాలా చాలా ఉన్నాయి. ప్రభుత్వం అంటే సెక్రటరీలు ఇచ్చిన ఉత్తరువు, మంత్రులు డైరక్టుగా ఆర్డర్ ఇచ్చినా క్లీరు పరిష్కరించరు. మాకు ప్రభుత్వం అంటే సెక్రటరీను అనే నినాదము నాటి నుంచి నేటి వరకు ఉంది. కాబట్టి సెక్రటేరియట్ నుంచి ఏదైతే విడుదలయివస్తుందో ఆ కాగితము వచ్చి ఆరు మాసాలు అయినా కూడా లక్ష్యపెట్టకుండా ఉంటే వాటి మీద చర్య తీసుకోండని ఎన్నోపర్యాయాలు ఎక్స్‌ప్లనేషన్ కాల్ ఫర్ చేస్తే ఎవ్వరైనా ఎక్స్‌ప్లనేషన్ అడుగుతారా, ఎవరి దరఖాస్తులు ఇచ్చినా నాదగ్గరకే రావాలి కదా నేను చెప్పినట్లు వినాలి కాని ఏ మంత్రులకు చెప్పుకుంటే ఏమవుతుందో చూస్తానని ఏ సామాన్య ఉద్యోగస్తుడో, ఎల్ డి సీయో లేక అటెండరో అన్నే

11-50 a.m.

మాటలు కలెక్టరు అంటున్నారు అంటే వీరిని ఎందుకు ఉంచాలి అన్నది నాకు అర్థం కాకుండా ఉంది. ఒక తాహసిల్దారు ఏదో కేసులో ఒక పార్టీకి నష్టం కల్పించాడు అనుకున్నప్పుడు ఒప్పుడు అపీలు చేసుకోవచ్చు. కలెక్టరుకు ఉన్న అధికారాలు కలెక్టరుకు ఉంటాయి, డి. ఆర్. వో కుండే అధికారాలు డి ఆర్. వోకి ఉంటాయి. వీరి దగ్గర అపీలు చేసుకుంటాయి. ఏదో ఒక పక్షానికి న్యాయమో, అన్యాయమో, చేసేస్తారు. దానిమీద బోర్డు ఆఫ్ రెవిన్యూకో లేక గవర్నమెంటుకో అపీలు చేసుకుంటారు. అట్లా అప్పీలు చేసుకొని వారిని క్రోధముగా చూస్తే తాహసిల్దారు తీర్పు మీద మీకు అపీలు చేసుకుంటే మీరు తీర్మానము చేసేసి ఉంటే వారు పైకి పోవలసిన అవసరం ఏమీ ఉండదు కదా. ఆ అవకాశమే లేకుండా ఉండేది కదా. మీరు చేసిన దానికి పై అధికారుల దగ్గరకు పోవడమే వారితప్పయితే మీరు కక్షతో వారిని నాశనము చేయ డానికి పూనుకుంటున్నారు అంటే మీరు ప్రజాసేవకులా లేకపోతే ప్రజా చావు కోరే వారా అని నేను ప్రశ్నించవలసి వస్తోంది. ఏ మాత్రము అనుభవము లేని వారిని కలెక్టర్లుగా పెట్టి కేవలము పొలిటికల్ లీడర్లుగా కక్ష తీర్చుకొనే కక్షదారులుగా ఈ కలెక్టర్లు సర్పంచి ఎలక్షన్లలో ఎలా రగడ పెట్టుకుంటారో ఆ ప్రకారంగా వీరు ఉంటున్నారు అంటే మీరు మేము పంపించిన పిల్లకాయలు పరిపాలన బాగా చేస్తున్నారు. మంచి పిల్లకాయలు అని మీరు తృప్తి పడుతూ ఉంటే మీ పిల్లకాయలు చేసే పనులు ఇవి. వారికి తోచినప్పుడు గుళ్లు కొట్టేస్తున్నారు. ఇది ఏమీ కట్టుకథ కాదు. మహబూబ్‌నగర్‌లో జరిగిన చరిత్ర ఏమిటి? ఏదో తెలుగుతల్లి బొమ్మను పెట్టాలని అక్కడ తరతరాలనుంచి ఉన్న గుడిని కొట్టేశారు. పార్లమెంటు ఎలక్షన్సుకు ముందు అది మరీ ప్రతిబింబము కాకుండా ఉండాలనే ఉద్దేశముతో గవర్నమెంటు నుంచి రెండువేల రూపాయలు ఇచ్చి గుడి కట్టించారు. ఈ కలెక్టరు చేసే పని న్యాయమయితే దానికి మీరే డబ్బు ఇచ్చి ఎందుకు కట్టించారా అని నేను అడుగు తున్నాను. ఇదే రకంగా పురావస్తు శిల్పాలు తీసుకువచ్చి పెడతామని సాయంకాలాల పూట, అర్ధరాత్రిళ్లు డి. ఆర్. వోను పోలీసులతో గ్రామాలకు పంపి గుళ్లను కొట్టించి నందులు, విగ్రహాలు తెప్పించుకు పంపించేస్తున్నారు. మీకు ఈ అధికారం ఎవరు ఇచ్చారు? మీరు దొంగలా. కలెక్టర్లు అయినప్పుడు ఆ గ్రామం ప్రజలను ఒప్పించవలసిన అవసరము లేదా. ఇలాంటిదేమీ లేకుండా పోలీసులతో వచ్చి ఎవరైనా అడిగితే అరెస్టుచేస్తాము అన్నారు. ఇది కల్పిత కథకాదు, కట్టుకథ కాదు, మహబూబ్ నగర్ జిల్లాలో, నా కానిస్టిట్యుయన్సిలో ఉన్న కల్వనోల్ ఆ గ్రామం-లోనంది గుడి నుంచి ఆ ప్రకారంగా కలెక్టరుగారు తెప్పించారు ఈ రకమైన పనులు చేయడాని కేనా మీరు కలెక్టర్లను ఉంచారు అని నేను ప్రశ్నించక తప్పదు. ఇంక ఆర్. డి. వోలు, తాసిల్దార్ల గురించి ఎంత చెప్పినా తనివితీరదు. ఈ చక్కెర కోటాలు ఉన్నంత వరకు ఈ తాసిల్‌దారులు మజాలు ఉడాయిస్తూనే ఉంటారు. ఈ చక్కెర కోటాలు పత్రమంగా నెల నెలకు పంపకము కావు. ఇంటిమేషన్లు కూడా లేటుగా ఇస్తారు. కనీసం నెల ఒక్కొంటికి 56 నుంచి 100 సంచుల వరకు పెద్ద కోటాల నుంచి 20 నుంచి 40 సంచుల వరకు చిన్నకోటాల నుంచి ఉండేట్లుగా మిగిలిస్తారు. కొందరు ఏజెంట్లను నుంచి చేసుకొని సం. ఒక్కొంటికి 100 రూపాయలు తీసుకొని లేవు కాకుండా ప్రజలకు ఉపయోగ పడేటట్లు ఇస్తున్నట్లు, ఉదారంగా ఇస్తున్నట్లు ప్రవర్తిస్తు

న్నారు. ఇదంతా క్లియర్‌గా బ్లాకు మార్కెటు జరుగుతున్న విషయము. ఈ రకంగా ఎన్ని సందర్భాలు, ఎన్ని విషయాలు కలక్టర్స్ దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినా వీటిని అరికట్టడానికి ఎటువంటి చర్యలు తీసుకున్న పాపాన పోలేదు. పీనల్ ఇంటరెస్టు ఈ మధ్య రద్దు చేశాము అది జూన్ 30వ తేదీ వరకే ఉంటుంది అన్నారు. చాలా సంతోషం. ఆ తరువాత కూడా ఎప్పుడో ఒకప్పుడు వసూలు చేయవలసినది కాబట్టి ఎవరయినా ఒకవేళ పే చేస్తాము అంటే పీనల్ ఇంటరెస్టు లేకుండా తీసుకొనడానికి ఆదేశాలు ఇవ్వాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. 10 సంవత్సరములు మించినటువంటి అప్పులు కొన్ని ఉన్నాయి. చాలా పేద రైతులు, బీదవారు తెలంగాణా ప్రాంతములో తీసుకున్న అప్పులు.

(బెల్)

ఛైర్మన్ :—మీరు వైండప్ చేస్తున్నారు గనుక మిగతావి కూడా కవరు చేయండి.

శ్రీ కె. రంగదాసు :— ఈ అప్పులను మిత్తీ లేకుండా అసలు మాత్రమే తీసుకొనేటట్లు, పెనాల్టీసు ఏమీ లేకుండా చేయాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈనాములు రద్దుచేయాలి అన్నారు. శ్రీశైలం ప్రాజెక్టులో మునిగి పోతున్న గ్రామాలను ముందు పరిశీలించి ఆ ఈనాముల రద్దు విషయం పట్టాలే చేస్తారో లేకపోతే పట్టాలు చేయడానికి మీరు విలంబన జరిగేటట్లయితే పట్టాదారుకు ఇచ్చే పద్ధతిని ఈనాముదారులకు కాంపెన్‌సేషన్ ఇవ్వవలసిందిగా కోరుతున్నాము. దాదాపు ఆరు సంవత్సరముల నుంచి ప్రభుత్వ దృష్టికి తెస్తూ ఉన్నప్పటికి ఎటువంటి చర్య తీసుకోలేదు. ఒక సంవత్సరము తరువాత భూములు అన్నీ మునిగిపోతాయి. కాబట్టి అలాటివారికి కాంపెన్‌సేషన్ వచ్చేట్లుగా చూడాలని కోరుతున్నాము. ఈ ఈనాము దారులను పట్టాదారులుగా చేయడం మీరు అనుకున్నంత సులభం కాదు. ప్రతి ఎకరానికి కొంత సంబళం ఇస్తేగాని తాసిల్దారు ఈనాముకు పట్టా కానివ్వని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కాబట్టి ఈ దౌర్జన్యకరమైన పరిస్థితులలో ఈ లంచ గొండి తనము విధానం ఉన్నంతవరకు మీరు అనుకున్నట్లుగా పనులు జరుగుతాయి అనుకోడానికి వీలులేదు. కాబట్టి ఈనాములు రద్దయి పట్టాలు కావాలంటే ఒక డేటు ఫిక్సుచేసి ఆ డేటులోగా పూర్తి కాకపోతే ఏరేన్ తీసుకుంటామని నిశ్చితముగా ఉత్తరువులు ఇవ్వాలని కోరుతున్నాను. ఇంక రిజిస్ట్రేషను స్టాంపు విషయంలో దానికి చెల్లించే ఫీజుకు డబల్ చెల్లిస్తేనే కాని అక్కడ రిజిస్ట్రేషను కావడానికి వీలు లేదు. లేకపోతే అసలు కావడానికి వీలులేదు. ఎంత మొనగాడు వెళ్లినా సరే అంతకంటె మించి జరిగే అవకాశం లేదు. ఇంక భూముల వాల్యుయేషను వేయ డంలో బ్రహ్మాండముగా వేశారు. ఉదాహరణకు నేను ఒకటి చెపుతాను. బాగల్లులో మంచి భూములు ఏకరానికి 20 వేలు. మరి పనికిరాని తువ్వ భూములకు కూడా 20 వేలు వేశారు. ఇది ఎట్లా చేస్తున్నారు. బంగారానికి, ఇనుముకు ఒకటే ధర

వేసి ఈ ప్రకారంగా మీరు పన్నులు చెల్లించండి అంటే ఇదేనా మీరు ఇచ్చిన సంవత్సరంగా పరిపాలనలో నేర్చుకొన్న సోషలిస్టు విధానమని నేను ప్రశ్నిస్తున్నాను. కనీసం వీటిని సవరించండి.

12- Noon అధ్యక్షా, సేల్సుటాక్సు విషయంలో – దీనిని మన ఫైనాన్సు మినిష్టరుగారు చేపట్టిన తరువాత కొంత మెరుగైయిందని చెప్పకతప్పదు, అయినప్పటికి, లీకేజ్ యింకా చాలా ఎక్కువగా వున్నది. సేల్సు టాక్సు ఆఫీసర్ తాలూకా హెడ్ క్వార్టర్సుకుగాని, జిల్లా హెడ్ క్వార్టర్సుకుగాని వెడితే చాలా యింక ఆయన అక్కడ వున్నన్నాళ్లూ దుకాణాలు బంద్, దుకాణాలన్నీ మూతపడతాయి హోటల్ గదిలోనో ఇతర రహస్యకేంద్రంలోనో వుంటారు ఏజెంట్లు. ముట్టజెప్పవలసినవి ముట్టజెప్పితే తాలూకాకు యిన్ని వేలు, జిల్లాకు యిన్నివేలు ఆ విధంగా ముట్టజెప్పవలసినది ముట్టజెప్పితే లెక్కలన్నీ సరిగా వుంటాయి, రూల్సు రిటాక్సు అయిపోతాయి. లేకపోతే ఎవరయితే లంచం యివ్వడో వాడు నాశనం అయిపోతాడు. మంత్రిగారు తమ క్రింద విజిలెన్సు శాఖవుంటే వారిని పంపించి పరిస్థితి తెలుసుకోవడం అవసరం. విజిలెన్సు శాఖ అంటే-మంత్రి సుబ్బారాయుడు గారి క్రింద కూడా ఒకటి వుంది, వారు ఉస్మాన్ గంజ్‌కు వెళ్ళి జప్తు చేస్తూవుంటారు. వారు యిచ్చేది యిచ్చేస్తే అన్నీ సక్రమంగా జరిగిపోతాయి. ఎవరయినా దౌర్భాగ్యుడు యివ్వకపోతే జప్తు జరిగిపోతుంది రెండు రోజులు ముందుగానే తెలియజేస్తారు. వాళ్ల అక్కడ చక్కగా సర్దుకుంటారు ఇలాంటి విజిలెన్సుశాఖ వారిని పంపించకుండా, సరియైన వారిని పంపించి, పరిస్థితి పూర్తిగా తెలుసుకుని యిటువంటి వాటిని అరికట్టడానికి ప్రయత్నించమని చెబుతున్నాను.

చివరిగా. అబ్కారి శాఖ మంత్రిగారి డిమాండ్సుపై మాట్లాడతాను. మొత్తం మీద, లాస్టియర్ 45 శాతం కల్లు దుకాణాలు కో-ఆపరేటివ్ సొసైటీస్‌కు యిచ్చారు దాదాపు రెండు వేల కేసులు పట్టుకున్నారు. దీనిలో, కొన్ని కేసు లో శిక్షించడం జరిగిందని, కొన్ని కేసులు నడుస్తున్నాయని అన్నారు. సొసైటీస్‌కు యిచ్చిన తరువాత, ప్రభుత్వం యొక్క సదుద్దేశాన్ని తమ క్రింద వున్న అధికారులు మాత్రము ఆచరణలో పూర్తిగా వ్యతిరేకంగా చేస్తున్నారు. ఆ సొసైటీస్ వారిని నాశనం చేస్తున్నారు, వారికి యిచ్చే మామూళ్ల వెనక యీకొనుగోళ్ల చేసిన వారెవరయితే వున్నా అంటే కాంట్రాక్టర్సు ఎవరయితే వున్నారో, వారికంటే పది పదిహేను రూపాయలు ఎక్కువ యిచ్చినప్పటికి, యిప్పటికీ ఆ కాంట్రాక్టర్సు యొక్క ఏజెంట్సుగానే అధికారులు పనిచేస్తున్నారు. ఆ కాంట్రాక్టర్సు చెప్పిన విధంగా యీ సొసైటీస్‌ను భగ్నం చేయరు, చేయడానికి, రద్దుపరచటానికి భవిష్యత్తులో తిరిగిఆక్షన్ పెట్టటమే మంచిదనే విధంగా చేయడానికి యీ ఆఫీసర్సు తయారుచేస్తున్నారు. ఈ విషయంలో మంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని-హక్కిమాలిఖానా యీత చెట్లపై పన్నెండు రూ.లు, తాటిచెట్లపై పదిహేను రూ. లు వసూలు చేస్తున్నారు, వారికి వస్తర్దు యిస్తున్నారు అందులో 50 పర్సెంటు అధికారులకు యిస్తేగాని తక్కినది రైతులకు ముట్టడం లేదు.

కమక యీ విషయమై మంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, యీ హక్కేమాలిఖానా ఎక్కడయితే వసూలు చేస్తున్నారో అక్కడి రైతులకు యిది పూర్తిగా చెందేటట్లు చూడాలి.

ఇంక, డిపోలు, వాటికి సప్లయి చేస్తున్న సారా విషయం వుంది. డెప్యూటీ తహసిల్దారు స్థాయిలో ఇది జరుగుతున్నది. ఇది యిచ్చేచోటనే నీళ్లు పోసి, కల్తీ చేసి యిస్తున్నారు. మూడు నాలుగు కిరోసిన్ డబ్బాల నీళ్లు పోసి అమ్ముకుంటున్నారు ఇదే వచ్చిన స్టాకు అని అంటున్నారు. ప్రభుత్వ విధానము ఏమిటి ? మీ ఉద్యోగుల ద్వారా యిచ్చే దానిలోనే యీ విధంగా కల్తీ చేసి యిస్తుంటే. ఇంక వాళ్లు తీసికెళ్లి యింకా మరికొన్ని నీళ్లు పోసి అమ్మకం ఏమి చేస్తాడు, ఇటువంటి వాటిని అరికట్టడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని చేయవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. రంగారెడ్డి :— అధ్యక్షా, నాకు సంబంధించిన రెండు ముఖ్యమైన డిమాండ్సు పై మాత్రం గౌరవ సభ్యులు ప్రస్తావన చేశారు. ఒకటి-కమర్షియల్ టాక్సు, సేల్సుటాక్సు గురించి, దీని విషయంగా తొలుత మాట్లాడిన శ్రీరాములు గారు, యిప్పుడే ముగించిన రంగదాసు గారు కూడా కొంత బాగా జరిగిందనే మాట చెప్పినప్పటికి, నా మట్టుకు నేను ఆ క్రెడిట్ తీసుకోదలచుకోలేదని మనవిజేస్తున్నాను. సేల్సుటాక్సు, కమర్షియల్ టాక్సు కలెక్షన్స్ పెరిగినవి. ఆదాయం పెరిగింది. ఆదాయం పెంచడమేగాక, డిపార్టుమెంటు క్షుణ్ణంగా పనిచేసే విధానం కూడా రూపొందించాలని ఎప్పటికప్పుడు ప్రయత్నం చేస్తూనే వున్నాం. కొంతలో కొంతవరకు బాగు పడింది. ఇంకా ఎంతో చేయవలసివున్నదనే మాట నేను కూడా అంగీకరిస్తున్నాను. ఈ సందర్భంలోనే శ్రీరాములుగారు-కేరళలో ఒక కమిటీని వేశారు. వారు కొన్ని సూచనలు చేశారు, వాటిని చూశారా ? అని అడిగారు ప్రభుత్వం వద్ద వున్నదేమో నని నేను చూశాను ; లేదు. వెంటనే తెప్పించమని నేను చెప్పాను అవి వచ్చిన తరువాత, వారేమైనా సూచనలు చేసివుంటే, వాటిని పరిష్కరించుకుని యింకా ఉచ్చితంగా నడవడానికి ప్రయత్నం చేస్తామని మనవిజేస్తున్నాను.

అట్లాగే, సిటీలో యింకా లీకేజ్ వుందని అన్నారు. సిటీలోనే గాక, యింకా యితర పెద్దపెద్ద ప్రదేశాలలో లీకేజ్ వుందని, రావలసినది వున్నదని మాకు తెలుసు, దానిని ఏ రూపంలో నిరోధించగలమనేది ఆలోచిస్తున్నాం. అందుకు కూడా ప్రయత్నిస్తున్నాం. అందుకని నేను గత పర్యాయం కూడా కొంత స్టాఫ్ ఇంక్రీజ్ చేయవలసి వుంటే, కాబినెట్ ముందుకు తీసికెళ్ళాను ; స్టాఫ్ ఎన్‌హాన్స్ చేశాము. దాని ఫలితమేమిటి ? నాలుగైదు లక్షలు స్టాఫ్ పై అధనంగా ఖర్చు అయినా, 40 కోట్లకు ఆదాయం పెరిగిందని కూడా మనవి చేస్తున్నాను. ఇంకా వీరిలో అనేస్టీ రావాలనే విషయం మాకు తెలుసు ; అందులోని యిబ్బంది కూడా తెలుసు. అందరూ కరప్టు అని చెప్పడం న్యాయంకాదు. అలాగే అందరూ దైవాంశ సంభూతులు, న్యాయంగా చేస్తున్నారు అని చెప్పడం కూడా న్యాయంకాదు. ఏమైనప్పటికి, యిక్కడ గౌరవ సభ్యులు చేసిన సూచనలు, యితర రాష్ట్రాలలో వారు అనుసరిస్తున్న విధానాలయితే నేమి, దీనిపై వేసిన కమిటీలు, వారు చేసిన సూచనలు కూడా తెప్పించి తప్పకుండా మన రాష్ట్రంలో కూడా యీ లీకేజ్ వుండకుండా చేయడానికి తగు చర్యలు తీసుకుంటామని సవినయంగా మనవిజేస్తున్నాను.

రెండవది-పెన్షన్స్ గురించి ప్రస్తావించారు. పెన్షన్స్ గురించి మేము చాలా గట్టి చర్యలు తీసుకున్నాము. దీనియొక్క ఫలితం కూడా-ఇప్పుడు రిటైర్ అవుతున్న ఆఫీసరున్న-యింతకుముందు ఎన్ని సంవత్సరాలు పట్టేదో, ఇప్పుడు ఎంతకాలం పడుతున్నదో ప్రభుత్వఉద్యోగులను మీరు విచారిస్తే ఆ విషయం కూడా తెలుస్తుంది. పెండెన్సీ వున్న కేసులు చాలావరకు తగ్గించి,—ఒకప్పుడు పది సంవత్సరాలనుంచీ పెండెన్సీ వున్నవి వున్నాయి; వాటిని తగ్గించి-అందుకుగాను ఒక స్పెషల్ ఆఫీసర్‌నువేసి, ఎక్కడయినా యిబ్బంధి వుంటే, రూల్సు ఎక్కడయినా రిలాక్స్ చేయవలసివచ్చినా, లిబరలైజు చేయవలసి వచ్చినా చేసి, ఆ విధంగా యిందులో ఆలస్యాన్ని తగ్గించడం జరిగిందని మనవి జేస్తున్నాను. అంతేగాక, అసలు గవర్నమెంటు ఆఫీసర్ రిటైర్ అయ్యేనాటికే అతనికి పెన్షన్ పేపర్సు యిచ్చి, రిటైర్ అయిన మాసములోనే పెన్షన్ డ్రా చేసే అవకాశం వుంచాలని ఆ స్కీము కూడా రూపొందించాము. రిటైర్ అయే ఆఫీసరు- ఆయన రిటైర్ కావడానికి 18 మాసాలకు ముందే ఆయన పెన్షన్ పేపరు, కన్‌సర్న్డు ఆఫీసర్సు నుంచి, ఆయన వద్ద నుంచి తెప్పించి, ఆయన పెన్షన్ డ్రా చేసుకోవడానికి సిద్ధం చేసే విధానం. యిప్పుడు రూపొందించినది అమల్లో వుంచి అది ఎట్లా అమలు జరుగుతున్నదో పరిశీలించడానికి ప్రత్యేకంగా ఒక స్పెషల్ ఆఫీసర్ నియమించి, ఆ కార్యక్రమాన్ని కూడా చేయడం జరుగుతున్నదని మనవి జేస్తున్నాను: అంతేగాక, భవిష్యత్తులో రిటైరు కాబోయే 1200 మంది ఆఫీసర్స్ పెన్షన్ పేపర్సు రెడీగా వున్నవని కూడా యీ సందర్భంలో చెప్పాలి. యింకా కొన్ని కేసులలో వెరిఫికేషన్ సరిగా రాకుండా వుండే పరిస్థితి వుంది. ఒకప్పుడు వారు డ్రా చేసిన లోన్సు ఆపీ వుంటాయి. అందువలన, యీ కారణంగా ఎవయినా ఫుల్ పెన్షన్ డ్రా చేయడానికి అవకాశం లేకపోతే, యాంటిసిపేటరీ పెన్షన్ డ్రా చేయడానికి వీలుగా వుండే విధానం రూపొందించి వారికి రావలసిన దానిలో 80 పర్సెంటు పెన్షన్ డ్రా చేసే అవకాశం కూడా యిందులో యిమిడి వుంది. ఆ విధంగా 90 పర్సెంటు వరకు పెండెన్సీ లేకుండా చేశామని స్టాటిస్టిక్స్ చెబుతున్నవి. ఇంక, దీనిని పూర్తి చేసి, ఆయన రిటైర్ అయిన మాసంలోనే తనకు రావలసిన పెన్షన్ డ్రా చేసే విధంగా రూపొందిస్తున్నామని గౌరవ సభ్యులకు మనవి జేస్తున్నాను.

12-10 p.m. శ్రీ. కె. రంగదాసు :— ఒక తెలుగు పండితుడు రిటైర్ అయి 7 సంవత్సరములు అయింది. విసిగి వేసారి పోయిన సంవత్సరం బడ్జెటు సమావేశంలో ముఖ్య మంత్రి గారికి, ఫైనాన్స్ మినిష్టరుగారికి, ఎడ్యుకేషన్ మినిష్టరుగారికి వారి మొరలు అందించడం జరిగింది. 15, 20 రోజులలో చేస్తాము అన్నారు. 7 సంవత్సరాలు అయింది. రేపో మాపో చచ్చిపోతాడేమో కూడ. చంద్రమౌళీశ్వరశర్మ, తెలుగు పండిట్, కొల్లాపూర్.

శ్రీ పి. రంగారెడ్డి :— సెంట్రల్ గవర్నమెంటు బ్యాంకు ద్వారా పే మెంట్ చేసేది ఉన్నది, అది ఈ ప్రభుత్వం ఎందుకు అమలులో పెట్టరని ఓంకార్‌గారు వారి ఉపన్యాసంలో చెప్పారు. నేను చెపుతున్నాను. మనకు కూడ ఆ స్కీము వున్నది. పెన్షన్ డ్రా చేస్తున్నారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా స్కీమ్‌లో నేషనలైజ్డ్ బ్యాంక్సు ద్వారా జారీ చేయాలని వున్నది. All Scheduled Banks

including Co-operative Banks are these in our scheme. Indeminity and powers of attorney is required in our schemes. వారు కొన్ని ఫార్మాలిటీస్ పెట్టారు. దానిని సింప్లిఫై చేసి వారికి ఉన్న విధానాన్ని అమలులో పెట్టాలని ప్రయత్నం చేస్తున్నాము. Already it is inforce and the simplified procedure is under the consideration of Government of India. అట్లాగే మరొకటి కూడా ఆలోచనలో వున్నది. ఇదివరకు చిన్న చిన్న ఉద్యోగస్థులకు 50 రూపాయల వరకు మని ఆర్డర్ చేసే పద్ధతి వున్నది. ఇటీవల కొంచెం పెంచడం జరిగింది. 150 రూపాయల వరకు మని ఆర్డర్ చేసి పంపించడమనే పద్ధతి ఆలోచిస్తున్నాము. మని ఆర్డర్ కమిషన్ గవర్నమెంటు భరిస్తుంది.

శ్రీ ఎం. నాగిరెడ్డి :— 300, 400 రూపాయలు పెన్షన్ డ్రా చేసేవారు మని ఆర్డర్ కమిషన్ పెట్టుకునేందుకు సిద్ధంగా ఉన్నారు. 70 ఏండ్ల వృద్ధులు. వారు రాలేరు. వారికి మని ఆర్డరుద్వారా పంపిస్తారా ?

The Pensioner is ready to pay the Money Order Commission from his pocket.

శ్రీ పి. రంగారెడ్డి :— చూస్తాము. అది వ్రాయమనండి. బాంక్సు బ్రాంచెస్ కూడా పెరుతున్నాము. ఎం ఓ. కమిషన్ అంటే ఎంత అవుతుందని వారి ఉద్దేశ్యం ? ఈ రెండు విషయాలు గౌరవసభ్యులు ప్రస్తావన చేసినారు. కనుక నా డిమాండును పాస్ చేయాలని కోరుతున్నామ.

శ్రీ ఓంకార్ :— ఫ్రీడమ్ ఫైటర్సుకు పొలిటికల్ పెన్షన్సు పాస్ చేయడంలో సెక్రెటేరియట్‌లో డబ్బులు యిచ్చినవారి ఫైల్సు కదులుతున్నాయి. మిగిలిన వారివి కదపడంలేదు. ఏళ్ళ తరబడి అట్లాగే పడి ఉంటున్నాయి. ఇప్పుడు కూడా బాగా పేరుకొని పోయాయి. ఫ్రీడమ్ ఫైటర్సుమ దృష్టిలో పెట్టుకొని తొందరగా అయ్యేటట్లు చేస్తారా ?

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— పెన్షన్లలో విషయంలో భర్తలు చనిపోతే వారి భార్యలు పెన్షన్ తీసుకోవాలంటే సంవత్సరాల తరబడి తిరుగుతూ ఉంటే కూడా కావడం లేదు.

శ్రీ పి. రంగారెడ్డి :— అది కూడ చూస్తాము. పెన్షన్‌దారుల కష్టాలు తెలుసు. ఓంకార్‌గారు చెపుతూ డబ్బు యిస్తేనే ఫైల్ కదులుతుందని అన్నారు. డబ్బు యివ్వవద్దు యివ్వకుండానే ఫైల్ కదిలేటట్లు చూస్తాము.

శ్రీ పి. వరసారెడ్డి :— అధ్యక్షా, రెవెన్యూ డిమాండుపైన 18 మంది గౌరవ సభ్యులు దయతో సలహాలు యిచ్చినందుకు నా కృతజ్ఞతలు. ప్రథమంగా డిస్ట్రిక్టు అడ్మినిస్ట్రేషన్‌లో మౌలికమైన మార్పులు రావాలని, డిప్యూటి లీడర్ ఆఫ్ ది అపోజిషన్ శ్రీరాములుగారు చెప్పారు. డిస్ట్రిక్టు అడ్మినిస్ట్రేషన్ 5 టయిర్‌సిస్టమ్ వున్నది. విలేజ్ అడ్మినిస్ట్రేషన్, రెవెన్యూ యిన్‌స్పెక్టరు, తాసిల్దారు, డిప్యూటీ కలెక్టరు,కలెక్టరుఉంటున్నారు విలేజిఅడ్మినిస్ట్రేషన్, తాసిల్దారు,కలెక్టరు ముగ్గురు వరకు

పరిమితం చేసినట్లయితే అన్నిపనులు త్వరగా జరుగుతాయి. యిది ఎందుకు ఆలోచించి చేయకూడదు సూచిస్తాను. డిస్ట్రిక్టు అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించి ఆలోచించినట్లయితే తాలూకాను దృష్టిలో పెట్టుకుంటే తాలూకాలో కనీసం 300,400 గ్రామాలు ఉంటాయి. డ్రై లాండ్ ఏరియాలోగాని, అప్‌లాండ్ ఏరియాలోగాని, ఏజన్సీ ఏరియాలోగాని నాలుగుపందలు గ్రామాలు ఉంటాయి. అక్కడ ఉండే విలేజి ఎస్టాబ్లిష్‌మెంట్‌గాని అక్కడ ఉండే అనేక కార్యక్రమాల గురించిగాని తాలూకా హెడ్ క్వార్టర్సు నుంచి, యిక్కడ నుంచి అడ్మినిస్ట్రేషన్ కంట్రోల్‌లో పెట్టి అజమాయిషి చేయాలంటే అది సాధ్యం కాదని మనవి చేస్తున్నాను. రెండవ విషయం రెవెన్యూ యినస్పెక్టర్స్ గురించి ఈ రోజున రెవెన్యూ యినస్పెక్టరు, 30, 40 గ్రామాలకు పోవాలి రెవెన్యూ యినస్పెక్టర్సును రీఆర్గనైజ్ చేసినట్లయితే అదనంగా గ్రామ స్థాయిలో ఉండే కార్యక్రమాలుగాని, వారికి ఉండే యిబ్బందులుగాని త్వరలో పరిష్కారం కావడానికి సాధ్యం అవుతుందా ? రెవెన్యూ యినస్పెక్టర్ అనే కాడర్‌ను తీసివేసినట్లయితే ఎఫెక్టివ్ సూపర్ విలేజ్ లెవెల్ అడ్మినిస్ట్రేషన్‌లో ఉండడానికి వీలు లేదు. నూకల రామచంద్రా రెడ్డిగారి కమిటి రిపోర్టు ననుసరించి రెవెన్యూ యినస్పెక్టరు ఎల్.డి.ఆర్.ఐ కాకుండా అడ్మినిస్ట్రేషన్ కంట్రోల్ కంటే కార్యక్రమాలు అన్నిసక్రమంగా నెరవేర్చ వచ్చునని సూచించారు. ఆ రికమెండేషన్సు యాక్సెప్టు చేసి యు డి. ఆర్ ఐ యిదివరకే వేశారు రాష్ట్రం మొత్తం మీద క్రమేణ ఫేజ్‌డ్ ప్రోగ్రామ్‌లో యుడి డి.ఆర్.ఐస్.ను పెడతాము ఆర్గనైజేషన్ ఆఫ్ పవర్ అన్నప్పుడు కమీషనర్ ఆఫ్ లాండ్ రెవెన్యూ వచ్చినప్పుడు క్షుణ్ణంగా పరిశీలన చేసి, దాదాపు 1050 మంది రెవెన్యూ యినస్పెక్టర్సు ఉంటే ఆదాయం ప్రాతిపదిక తీసుకొని, వయబుల్ యూనిట్సుగా రెవెన్యూ ఫిర్కా ఉండాలి. అన్నప్పుడు 1700 పైన రెవెన్యూ యినస్పెక్టర్సు ఉన్నప్పుడు అందు బాటులో అన్ని కార్యక్రమాలు ఉంటాయని సూచన చేయడం జరిగింది ప్రభుత్వం కాబినెట్‌లో ఒప్పందం అయింది ఈ సంవత్సరములో సపడని డబ్బు లేనందువల్ల దానిని డిఫర్ చేయడం జరిగింది. రెవెన్యూ యినస్పెక్టర్సు ఎఫెక్టుగా—పడడానికి వారి రిక్రూట్‌మెంట్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ తీసుకొని ఆరు నెలలు ట్రెయినింగ్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. ఈ డబ్బు శాంక్షన్ అయినట్లు ఉంటే తప్ప రెవెన్యూ రీఆర్గనైజేషన్ ఫిర్కాలలో జరటానికి సాధ్యం కాదని మనవి చేస్తున్నాను. డిప్యూటి కలెక్టరును తీసి వేయాలని తెలవిచ్చారు. ఇంతకు ముందు కూడా సెంట్రల్ ఎడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్స్ కమిటి వారు (హనుమంతయ్య కమిటి) కూడ ఆర్.డి.ఓ.ను తీసివేసినట్లయితే బాగా ఉంటుంది.డైరెక్టు కాంట్రాక్టు తాసిల్దారుకు కలెక్టరుకు ఉంటే బాగా ఉంటుందని తెలవిచ్చారు డిప్యూటి కలెక్టరు కేవలం పోస్టు ఆఫీస్ కాదా అన్నారు. ఓనామ్సుగాని, ఎసైన్‌మెంట్ పాలసీస్ గురించి గాని, ఫస్టుక్లాసు మేజిస్ట్రేట్‌గా గాని. వీటన్నిటికి కాన్‌సన్‌ట్రేట్ చేసి రెండు తాలూకాలలో మూడు తాలూకాలలో యినస్పెక్ట ఓవర్ ది works of the తాలూక్స్ గాని, లాండ్ ఎక్విజిషన్ కార్యక్రమాలలో గాని కలెక్టరుకు డిప్యూటిగా ఉంది కాని కాంపాక్టు ఏరియాస్‌లో పని చేయడం వల్ల అనేక

కార్యక్రమాలు ముందుకు సాగడానికి అవకాశం వున్నది. కలెక్టరు కేవలం అడ్మినిస్ట్రేషన్ స్థాయిలో ఉంటాడు. జిల్లా అన్ని స్థాయిలలో టూర్ చేసి ఎఫెక్టివ్‌గా కార్యక్రమాలు చూడవలసిన అవసరం ఉంటుంది. అది కలెక్టరుకు సాధ్యం కాదు. మన రాష్ట్రంలో జిల్లాలలో గ్రామాలు ఆ మూల నుంచి ఈమూలకు ఉంటాయి. అక్కడ నుంచి హైదరాబాదు దగ్గరగా ఉంటుంది. జిల్లాలో గ్రామాలకు ఆ మూల నుంచి ఈ మూలకు వెళ్ళడంలో ఎక్కువ కష్టం వున్నది. ఇదివరలో కేంద్రం నియమించిన ఎడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్స్ కమిటీ వారు వచ్చి నప్పుడు కూడా ఈ విషయం వచ్చింది. ఇతర రాష్ట్రాలకు మనకు ఒక తేడా ఉంది. ఇక్కడ జిల్లాలు పెద్దవిగా ఉన్నాయి యు. పి. లో మాదిరి కాంపాక్టు జిల్లాలు చేసినట్లే ఈ మిడిల్ టయర్‌ను తీసివేయడానికి వీలుంటుందేమో అనే అభిప్రాయం వచ్చింది. ఒక్కొక్క జిల్లాలో యావరేజిన 15 లక్షల జనాభా ఉంటుంది. యావరేజిన 10 తాలూకాలుంటాయి. వీటన్నిటిని జిల్లాలెవెలు నుంచి ఒకే వ్యక్తి చూడాలంటేకాదు. రెండు సంవత్సరాలక్రితం ఆర్.డి.ఓ. పోస్టు ఉండాలా అక్కరలేదా అని కేబినెటులో వచ్చినప్పుడు పూర్తిగా చర్చించడం జరిగింది. చివరకు ఆర్.డి.ఓ. ఉండడం అవసరమని తీర్మానించడం జరిగింది. లాండ్ ఎక్విజిషను కేసులు, ఈనాం కేసులు 38-ఇ క్రింద కార్యక్రమాలు ఇవన్నీ ఆర్.డి.ఓ లు చూస్తారు. ఐనప్పటికి ఇంకా తొందరగా జరగడం లేదు అని అభిప్రాయం ఉంది. వారిని తీసివేస్తే ఈ కార్యక్రమాలు ఇంకా డిలే అవుతాయి. ఇప్పుడుండే సిస్టంను ఇంకా స్ట్రీమ్ లైన్ చేసి త్వరలో కాగితాలు కదలటానికి ఇంకా తొందరగా సమస్యలు పరిష్కారం కావడానికి ప్రయత్నం చేయవచ్చును. అంతేకాని సిస్టంనే మార్చివేసే మనం అనుకున్నంతగా కూడా రావలసిన ఫలితాలు రాకపోవచ్చునని నేను అనుమానిస్తున్నాను. నిజమే, అప్పీలు ఉన్నాయి గ్రామం నుంచి తహసిల్దారుకు తహసిల్దారునుంచి ఆర్.డి.వో కు ఈ విధంగా ఉన్నాయి. ఐతే జిల్లా లెవెలుకు సంబంధించి ఎసైన్మెంట్స్ విషయంలో డిప్యూటీ కలెక్టరు ఫైనల్ అథారిటీ అన్నాము తరువాత ఏమైనా రివిజనుకు రావచ్చును కాని తిరిగి ఆర్ డి వో వద్దకుకాని కలెక్టరు వద్దకుగాని ఎసైన్మెంట్ గురించి వెళ్ళనక్కరలేదు ఎందువల్లనంటే కలెక్టరుకుండే పవర్సు ఈ విషయంలో నోటిఫికేషను ద్వారా డిప్యూటీ కలెక్టరుకు అప్పగించడం జరిగింది. 1960 నుంచి అదే ప్రొసీజరు కంటిన్యూ చేస్తున్నాం పటా రైట్స్‌కు సంబంధించి సక్సెషన్ కేసులుంటాయి ఇటువంటి విషయాలలో ఎప్పుడోకాని పైకి రావడం ఉండదు. పెద్ద సంఖ్యలో వస్తాయని అనుకోడం లేదు. ఐనప్పటికి లా కమిషనుకు ఒక ప్రతిపాదన చేయడం జరిగింది.

Any order that is passed by any Authority subordinate to the Collector, there must be only one Appeal to the Collector and that is Revision. ఎక్కడైతే ఆర్.డి.వోకి అలాంటి పవర్సు అప్పగిస్తామో అక్కడ కలెక్టరు వరకు రావు కాని ఎక్కడ అప్పగించమో అక్కడ కలెక్టరువరకు రావలసి ఉంటుంది. They must me to the Collector and normally, we can not restrict to make a general rule that one appeal should lie because normally

రివిజనరీ పవర్సు కలెక్టర్లకు ఇదివరకే ఉన్నాయి కనుక తహసిల్దారు ఆర్డర్ల మీద రివిజనరీ పవర్సు ఉపయోగించాలంటే ఆవిధంగా రిస్ట్రిక్టుచేయడం బాగుండదని సూచించడం జరిగింది. జిల్లా కలెక్టర్ల పవర్సు గురించి గౌరవ సభ్యులు కొందరు అతి తీవ్రంగాను కొందరు సూచనప్రాయంగాను మాట్లాడుతూ అనేక పవర్సు ఇవ్వడంవల్ల కలెక్టరు ఒక కింగ్ ఘూ-రి డిక్టేటోరియల్ పవర్స్ ఎక్సర్‌సైజు చేస్తున్నారని అన్నారు. ఇదివరకు కూడా కలెక్టర్ల పవర్సు గురించి చర్చలు జరిపాము. కలెక్టర్లకు వేరే పవర్సు లేవు. గౌరవసభ్యులు ఈ విషయమై ఏ విధంగా ఆలోచిస్తున్నారో తెలియదు. The Collector is made responsible for implem-nting all the developmental activities in the district that are envisag d at the state level. అంతేగాని ఆయనకు ప్రత్యేకమైన పవర్సు లేవు. ఆయన పాలసీలు ఫార్ములేట్ చేయడు. డైరెక్టరేటులోనే ఫార్ములేట్ అవుతాయి. అగ్రికల్చర్ డైరక్టరేటులో డైరెక్టరు నిపుణులతో కూర్చుని వాటర్ రిసోర్సెస్ దృష్టిలో పెట్టుకుని ఎక్కడ ఏ పంట వేస్తే బాగుంటుందో డిసైడ్ చేస్తాడు. దానిని కలెక్టరు జిల్లాలలో అమలు చేయిస్తాడు. ఇరిగేషను గురించి కూడా కలెక్టరు ఏ ప్రాజెక్టు శాంక్షను చేయడు. రివెన్యూకు సంబంధించి ఆదాయం ఎంత వస్తుంది మొదలైన వివరాలలోనికి వెళతాడు. ఎంత ఖర్చు ఐనది, ఇంకా ఎంత జరగాలి ఇవన్నీ చూసి కోర్డినేట్ చేస్తాడు. He will not say, "All right, this project now is sanctioned", ఈ విధంగా హెడ్స్ ఆఫ్ డిపార్టుమెంట్సు నిర్ణయించిన వాటినే అమలు చేయడం జరుగుతుంది. ఇక్కడ డైరక్టరు కూర్చుని శ్రీకాకుళంలో ఎఫెక్టివ్ కంట్రోలు చేయగలుగుతాడా? చిత్తూరులో కాని ఆదిలాబాదులోకాని ఏమి జరుగుతుందో చెప్పగలడా? డైరక్టరుగా ఉండేవారు మాత్రం ఎవరు? ఆయన ఐ. ఏ. ఎస్. ఆఫీసరే కొంచెం సీనియరు, జూనియరు తేడా ఉండవచ్చు. Policies are formulated at the State level. He is made responsible for its implementation at the district level. అక్కడ ఎవరినో ట్రాన్స్‌ఫర్ చేశారని అనవచ్చు. Transferring one officer from one block to another block, from one taluk to another taluk, is not a new power that we have given now. If you say that Collector is 'all powerful' and 'king pin' in the district, it is not correct District Collector has become an institute from times immemorial. ఎందువల్ల జిల్లా కలెక్టరుకు ఇవన్నీ అప్పగించామంటే దానికి కారణం ఉంది. నూకల రామచంద్రారెడ్డిగారి రిపోర్టులో చెప్పారు The experiment has successfully given results and has borne good results. కలెక్టర్ ఆఫ్ టాక్సెస్ అనో కలెక్టరు ఆఫ్ లా అండ్ ఆర్డర్ అనో పెట్టుకుందామా? ప్రధానమైన అంశం ఏమిటంటే — ఆర్థికోన్నతి కోసం ప్రజల క్షేమం కోసం అభివృద్ధి కార్యక్రమాల కోసం జిల్లా లెవెలులో ఒకరు బాధ్యత వహించేట్లు చేయాలి తప్ప అన్ని ఇక్కడ మంచే ఉత్తరువులు పంపి చేయాలంటే సాధ్యం కాదు ఈనాడు కలెక్టరు ఆల్ పవర్‌ఫుల్, ఎవరు చెప్పినమాట, వినడం లేదని గౌరవ సభ్యులు అన్నారు. ఎవరైనా ఏదైనా చెప్పినప్పుడు తప్పకుండా వినవలసిందే. చెప్పింది ప్రతిదీ ఆచరణలో పెట్టాలంటే సాధ్యం కాదు. సాధ్యం కాకపోవచ్చును. మనం ఏదైనా చెప్పినప్పుడు

ఏమి అర్థం చేసుకుంటున్నాడని చూడవలసిందేకాని ఎక్కువ అధికారాలున్నాయని ముక్కలు ముక్కలు చేసి ఎవరూ కోఆర్డినేట్ చేసే అఫీషియల్ జిల్లా లెవెల్‌లో చేస్తే ఎవరి శ్రేయస్సుకో అర్థం కావడం లేదు. It is only a question of psychic condition of a person. శాసన సభ్యులుకాని ఇతర ప్రజా ప్రతి నిధులుకాని ప్రజల ఆవేదనలను సమస్యలను చెప్పవలసిందే. వినవలసిందే. ఎటూ యింప్లిమెంటేషన్ జరుగుచున్నదో సమీక్ష చేసి రాష్ట్రస్థాయిలో పాలసీ మేకర్సుగా ఏదైనా చేయవలసిందే తప్ప నాన్-అఫీషియల్స్ ఎగ్జిక్యూటివ్ పార్టిసిపెంట్స్‌గా ఉండే విధానం మనది కాదు. అటువంటి విధానం ఎప్పుడైనా వస్తే అది వేరు విషయం. ఇప్పటి విధానం కాదు. If we want to see that the development must go forward we must make one person responsible at the district level. If every M. L. A. and every public representative must be a part and parcel of the executive at the district level means, it is not possible. Unless we give responsibility to enforce certain policies which we consider and approve in the House.

Sri A. Sriramulu : — Sir, Mr. P. Narsa Reddy seems to have misunderstood some of the opinions expressed in this House. it is not the opinion of the members of the House that the Collector should not be given powers. Collector must be given all powers, that is the recommendation of the Central Administrative Reforms Committee also. The comments made in this House relate to, the way in which some of the ametuer Collectors have been exercising that power. You may kindly see that some of the Collectors have not risen to the occasion to implement the tasks entrusted to them.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఇప్పుడు అసలు మనం దీనిమీద ఊరికే చెప్పడం లాభం లేదు. పంచాయతీరాజ్ ఎనాక్టుమెంటు ఒకటి జరిగింది. దాంట్లో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు జిల్లా పరిషత్తుకి వస్తాడు. కమిటీలు సబ్ కమిటీలు ఉంటాయి. దాదాపు డెవలప్‌మెంటల్ ఏక్టివిటీస్ చాల భాగము అతని చేతిలోనికి పోయినప్పుడు కలెక్టరుకి బర్డెను తగ్గుతుంది. మీరు ఎంత సేపు చెప్పినా ఎగ్జిక్యూటివ్‌ది చెబుతున్నారు. కాని ఆల్టర్‌నేట్ సిస్టమ్ వచ్చినప్పుడు కలెక్టరు ఆల్ పవర్‌ఫుల్ కావక్కరలేదు. డెవలప్‌మెంటల్ ఏక్టివిటీస్ అన్నీ దాని క్రిందకు పోతాయి రెవిన్యూ విషయాలు ఉంచే కలెక్టరుకి ఉండవచ్చు ఎడ్యుకేషన్ పోతుంది. అది అనేక రూపాలలో ఫంక్షన్ చేస్తుంది. ఆల్టర్‌నేటివ్ అని చెబుతున్నాము.

* శ్రీ పి. నర్సారెడ్డి :—గౌరవసభ్యులు శ్రీరాములుగారు అల్లా అన్నారని నేను అనలేదు. అనేక మంది గౌరవసభ్యులు మాట్లాడారు కదా వారు ఎవరు అన్నది పేరు తీసుకొని చెప్పలేదు. శ్రీరాములు గారు తెలవిచ్చారు. 8 సంవత్సరాలు లేకుండా కలెక్టర్లు అయ్యారన్నారు. పది సంవత్సరాలు ఉండాలి అన్నారు. 8 సంవత్సరాలలో పనిచేసినవారు మెగ్నానిమస్‌గా పనిచేశారు.

He has put forth all the programmes of weaker sections on war-
12 30 p.m. footing and we must be proud of that. We will have to give a kudos to a person who does his job well. We just cannot keep quiet because he is an officer, when he is involved in development activity. If the Chief Minister or any other Minister goes there, sees their activity and if he says a good word for the activity done by the Collector as a matter of appreciation, it would give him more incentive to work. It not is if any body going there is trying to cajole or flatter the Collector. If that is the meaning taken out of it, it is very unfortunate because it is, not any inspection of the Collectorate ; the Minister does not inspect. It we go there and inspect and say that he has done very well it is a different matter. Suppose a Collector has taken great pains in geting loans from the banks, in distributing buffaloes, in distributing cattle, suppose he distributed a fairly good amount as loan in record time; and if in a function a good word is said about him, are we doing any thing wrong ? Does it come under impropriety ? I do not think so.

*Sri C.V.K. Rao* :—You can say all the good words. But psychologically, the servility of the Minister is there. It is also our responsibility to point out to the Ministers that as far as officials are concerned.

*Chairman* —There is no point in interrupting. Let him complete his reply. Then you can ask for clarification.

**Sri P. Narsa Reddy*:—My continuity of thought will be lost, Sir, if I am interrupted on every point. If they don't want me to reply, I will keep quiet and then the Demands can be voted.

Another point was that a person who has served for 10 years in other departments must be posted as Collector. Experience has shown that persons who have served for 8 years have not done bad.There might be a few cases where a Collector who has been asked to do a particular thing has not done it. We are not holding brief for each and every person or Collector. There have been cases where they have done exemplary work also. There might have been some mistakes and these mistakes shall be corrected and the administration of the Government is not at all going to keep quiet if the responsibility that is entrusted to district administration is not fulfilled properly and in time.

Before I move out on this subject, I want to make a small submission Mr. A. Sreeramulu, the Deputy Leader of Opposition has said that the Administrative Staff College gentleman had gone to some villages and found that the impact of revenue administration was not felt. I am at a loss to understand, because this largely depends upon the manner

in which one looks at things. What is the impact. The Revenue Inspector or Patwari or Tahsildar is at the sp t w here a fire accident occurs. He is on the spot when a cyclone comes. He is on the spot if there is a natural calamity. If any complaint is made regarding any extortion or any such thing, he is ready to act. When the question of implementation of rural indebtedness was there, he was tou ing. When the question of enforcement of minimum wages for agricultural labour came up, how he was there. Now the question is how best the impact can be made. Our Deputy Leader of Opposition himself said that we have got an American-oriented bureaucracy. The Administrative Staff College (we cannot hold any brief) may be American oriented. Suppose, persons with that orientation want to go to the village and stay in what manner the impact is to be made. I would have very much invited them to go to the villages, when the State was rocked by cyclone. I was there for 8 days in coastal district. How fast the Collectors moved is a matter for appreciation for the entire House. And we must be proud that all the Government servants right from the peon to the District Collector, did yeoman service, went round the villages in thunder, shower and rain and exemplary work was done in Nellore District in the matter of distribution of distress taccavi, in the matter of giving special payments for those who have unfortunately lost their lives under unusual circumstances. Rice was made available, so that they may not starve. So much work was done. Government distributed Rs. 8 crores. Did any hon. member complain that all these Rs. 8 crores were swallowed by so me body ? The District Collector arranged teams of four or five officers to each village to distribute distrese taccavi so that it cannot be said afterwards that one officer went and swallowed the amount . Four or five officers going there and distributing the amount had a good effect. Speedy work was done. Had the Administrative Staff College gentleman gone there at that time they would have seen for themselves the impact of district administration, how they helped the people at the time of dire need. I do not mean to say that all that is being done is so well that no body is unhappy.

Our people are too anxious to develop their economic standardes They want loans from banks ; they want land ; they want sub-division of land, survey to be done. And then it is not confined to a few persons. The entire mass of humanity is involved in trying to better themselves. We are trying to help them to see that they improve their economy and become better citizens. Merely to say that there has been no impact of the district administration or the people are feeling that administration is not there, I respectfully submit, Sir, cannot be a true version.

Coming to the village officer level, i has always been a point for discussion that this vilfage a admmis'ration system must be removed lock, stock and barrel. It is very good, Sir, I can ren ove it. But what is the alternative ? Shall we accept the Unithan Committee Report and appoint one man as a clerk on Rs. 300 to be in charge of 5 villages ? Here, we have two or three persons who are in charge of one village; yet we are not able to see things through. How can one person drawing Rs. 300 go round five villages and have 'ajmaish' or grip of things ? I had made the study of Karnataka State and other States where the village administration has been changed. To my dismay (I do not want to cast aspersions on any body) I had noticed in Karnataka where a clerk was appointed, tha the again employed, the old bandicoots the karnams and paid him some money. He was carrying out all the business and this man was simply singing. So if we are to finish this system, then it must be replaced by a system, which must give better resuslts.

*Sri A. Sreeramulu* :-Sir, the work :—'bandicoot' is an unparliamentary word and it cannot be used here.

**Sri P. Narasa Reddy* :—I am sorry sir. I do not mean any thing bad.

So far as village administration is concerned, Sir, we have made a change. The change is that we have prescribed a minimum qualification of S.S.L.C. and we are giving them an incentive of Rs. 5 per head and also a bonus of five years. Notwithstanding his age, he can appear for any job as a L.D.C. so that he may not be confined to the village level. He must have the incentive. Secondly, a person who stays there for longer time, naturally develops greater vested interests. So it is better to have an educated person and give him incentive to go forward. This is what Mr. Nukala Ramachandra Reddy Administrative Reforms Committee has said. We are following it. Thirdly earlier the village karnam and mali patel post was confined to two or three categories of people. Now we have said that in a division as a unit, the second appointment of the village officer shall be from the weaker sections a harijan, a girijan or a backward class man for which the Social Welfare Department has trained about 400 or 500 people in various districts so that this programme can progress. Therefore, we should try to see that these programmes will be fruitfuo.

12-40 p.m. The other point which was under attack was about land assignment. It is true that we have issued pattas to the extent of about 22 lakh acres. So far as assignment is concerned, the rule is that the Government land must be first sub-divided. Then it must be surveyed, plots must be made and it must be handed over to the landless

poor. This is the programme. Although in vogue right from 1954 upto 1969, we could not make much head way because of the lengthy procedure and it was a stupendous work. The work was not going on satisfactorily probably because the staff could not be deployed effectively in all areas. So in 1969, a crash programme was introduced by which the normal procedure was given a go-bye, by which on a hand-map by the revenue inspector, 'gett' numbers were being allotted to several persons and the survey sub-division was made latter In Telangana there has been another great difficulty. All Government land was never surveyed. It was left over because in the Nizam days it was always felt that a landlord or pattadar could generally extend the boundary. After the survey which usually occurs after 20 or 25 years that man would be made liable to pay tax on the extra lard that the occupies. In that way the lands that were left over and which belonged to the Government, were not surveyed. These are the two or three reasons due to which the crash programme which was put in by the Government could not be put through. I cannot say that it has been perfectly distributed or that wherever certificates have been given, land was made available. I agree that there might be certain deficiencies. But this assignment programme cannot be treated as an isolated act of one taluk or one district. It is a mass movement Sir, for the entire State where an area of 20 to 25 laksh acres belonging to Government is to be given to landless poor. Notwithstanding the subdivision, an order is being given to particular persons. In that the help of all public leaders, of the hon. members and other well meaning citizens in the village or taluk level is required so that we make this a success, because distribution of land, as some hon. members have said, is not a question of mere fancy. It is a question of fact where the Government is determined to see that government land is given to landless poor. Our hon. members say that not a single acre is given. But let them go to Chittoor and see for themselves the land colonisation scheme of banjar land. About 140 schemes have been organised and harijans are holding the land. Let them go to Nizamabad, in which district, Smt. J. Eswari Bai's constituency is there. There are 100 such schemes. They have given special loans, subsidies, community irrigation wells. And let any body go to Visakhapatnam, Krishna, Medak, or Hyderabad District. In every district, wherever it has been possible, all banjar lands have been given. Then proper arrangements have been made to see that necessary aid is given to all those assignees so that they may fruitfully, utilise the land that is given to them.

We have given special staff for survey and sub-division. On an average we have 50 to 80 deputy surveyors in the districts and an equal number of surveyors. They have been working whole-heartedly. We have also deployed survey parties to agency areas, to see that wherever any complaint comes it must be attended to. At the district level, it is not left only to the Tahsildar to see that possession is given. The D.R.O. is made responsible and he is taking action for that. Therefore, it must not be taken as an isolated act or an act which the Government professes without taking this hon. House into confidence. Only at the instances of this August House, this programme has been put into effect. Land Assignment Committees with the concerned M.L.A.s have constituted right from 1970. Many hon. members have taken interest and they have pointed out many defects which have been corrected. Here also, if there are any pattas to be given, if there are any impediments, no body is coming in the way of the hon. members to bring such cases to the notice of the district administration or the State Administration because we do not claim that whatever act is done we are so perfect without any lacuna or mistake in that.

The other point is about Section 38-E of the Hyderabad Tenancy Act. Some hon. members have said that pattas under 38-E were unnecessarily delayed for 30 years. If casually any body sees, this Act was passed in 1953. It was no doubt true. But when this Act was sought to be implemented, when protected tanants were sought to be given full ownership, the High Court struct it down on the ground that when this Act was passed, the Governor's assent was not taken due to which the State Government went to Supreme Court to revalidate the Act. The Supreme Court upheld the Act. Right from 1970 onwards the matter of giving pattas to protected tenants has been on the anvil. No doubt from the last two years we have made a great drive and one lakh tenants have been given ownership right over 4 lakhs acres. Some hon. member was of th view that these protected tenants have sold the land to poor people and constructed houses in Banjara hills at Hyderabad. That was exactly the purpose, perhaps, that they have gone to the High Court and contested the matter in the Supreme Court. They said that the High Court has given finding in their favour and went on selling land which did not belong to them. The land belonged to protected tanants and these people by force sold it to others upon the mistaken fact that it is their land and they have tried to dupe them. It is no doubt true that the purchaser will have to see what he is puchasing, whether the land which is being sold belongs to that person, etc. But unfortunately some people on the village side may not know all the laws. We are now trying to do whatever we can. Specially in Nalgonda district this seems to be on a larger scale than in other

districts, because in other districts there has been no complaint. In Nalgonda perhaps the land lords have been very successful to see that land which must come under section 38-E (Protected Tenancy) was sold to poor tenants by telling them that the land belongs to them. We would try to set that right to the extent possible under the law and see that we successfully implement this programme. The law provides that the Tahsildar and the D.R.O. are responsible to get the protected tenants their possession. Government have issued instructions that registers of protected tenants shall be maintained at Tahsil level. Wherever any complaint comes, it is the responsibility of the Tahsildar and the D.R.O. to see that he is put under suspense. Unfortunately, no particular incident has been brought to our notice. It was said that land lords are trying to hinder. Naturally they will try to hinder. Who would welcome the tenants becoming owners and cultivate the land which is in their possession ? So far as section 38-E is concerned, I do not think there has been any great lacuna.

Regarding inams, some hon. Members said there must be a time limit for inams ; we have limited the time till October because the enquiry under inams has been a protracted one. The inamdars have contested the matter up to Supreme Court. In order to see that we will not be subjected to further litigation we have formulated the rules and executive instructions to see that the poor who are in possession of the lands would get pattas and persons who are given even benefit of purchase from inamdars are given patta. Of course the right of inamdars of ownership over the inams or the right to compensation to the property shall not be there because if he alienates the land and if he has sold the lands he will not get compensation as directed by the Supreme Court. We are vigorously trying to fulfil the obligations that have been cast. 12-50 p.m.

Hon. Members were of the view that a holder of 2 to 2 1/2 acres of wet and 5 acres dry must be exempted from land revenue. We have already taken a decision of exempting a person from land revenue who is liable to pay Rs. 10. That would include a person for about to 2 to 3 acres. If you have this yard-stick Mr. Sriramulu's estimate of loss of Rs.5 acres is on the lesser side because firstly the moment it is thought of, there would be many sub-divisions and fragmentation would take place ; this would naturally go to Rs. 10 crores. It is not as if we want to enforce it by force or any such thing. After all what is the land revenue and the cesses that we have to-day. We have now put down commercial crop assessment and we are saying that uniform water rates are imposed on persons who are utilising Government water.

So far as Nagarjunasagar is concerned, it is a peculiar case. Now persons who want to get better advantage want that dry and wet componant must be mixed. Anantharaman Committee's report suggested that we must separate and he also suggested that it must be separated throughout the State. So we have taken a decision that at least for the projects which are now being constructed and for the ayacut which would now be irrigated we would accept Anantharaman Committee's report and treat dry land as it is and take land revenue and have water cess for the water given. That would be better and more scientific.

Regarding joint pattas it is true that there has been delay in this because if you could kindly visualise the difficulty of the survey staff at the Tahsil level, they have to go to survey the house-sites, the surplus lands, the banjar lands assignments and also the joint patta system. All this being done by the staff at the same time is naturally causing some delay and part from this in joint patta splitting matters the joint pattadars must also co-operate with the authorities. We have posted special staff for all the areas where there are more joint pattas. Unfortuantely they had not co-operated. Earlier the rule was that they must pay first and then have the hearing. That was another bottleneck ; we have removed that. We have said that only after joint patta is split and the land is surveyed and demarcated we will collect it as land revenue.

Mr. Nagireddy has made certain suggestions that the taluks and the blocks must be co-terminous. This is being gone into and a Committee was appointed ; we have come to the conclusion that it must be done in a phased programme ; it is not at once we can have this co-terminous programme ; this is costing the State Exchequer about Rs. 2 crores. We have pruned it and the pruning would only bring it down to Rs. 150 lakhs. In view of last year's drought and cyclone and in view of the depleted State finances we thought it is better to defer it for some time.

Regarding conversion of unassessed waste into assessed waste it is now delegated to the Deputy Collectors. Mr. Nagireddy wants it to be delegated to the Tahsildar. Normally an officer of the rank of Deputy Collector must look into this because the communal [illegible] that is required in a village normally would have to be taken into account before the conversion is straightaway accepted. Secondly there are so many porambokes, donka porambokes and other [illegible] which are good for the community at large. So in order that a [illegible]

deal would be given to the villagers in the enjoyment of these properties which are meant for the community at large we thought that the R. D. O. must be the proper person.

So far as registration is concerned, hon. Members have said that the Registration Department is a den of corruption. It is easy to say. That would only dampen the spirits of the persons who are working. We have put 5 Vigilance squads-at Visakhapatnam, Eluru, Guntur and Hyderabad and they have been going round the Sub-Registrar's offices to see that no S. F. D. A., loanee or any other person is put to any hardship. The hon. Deputy Leader has said that he has referred to last year's notes but such water has flown through the Godavari in one year and there has been a change. I would just read out the points on which the Cabinet has taken a decision. So far as the registration fee for issue of encumbrance certificate is concerned, the small land-holders in respect of the following transactions have been exempted. Instrument of mortgages executed by members in favour of co-operative institution by small landholders ; small land-holder is one whose total holding does not exceed 10 acres wet and 25 acres dry ; then, instruments of mortgages executed by members in favour of co-operative societies, of non-agriculturist class meant for weaker sections when the loan amount does not exceed Rs. 10,000 ; transactions between co-operatives on the one hand and co-operative banks and financial institutions on the other ; instruments executed by members of the co-operative housing societies in favour of such co-operatives for loans up to Rs. 15,000 under low-income group we have taken adequate care because the policy of the Government is to give maximum help to the weaker sections. In pursuance of that policy various steps have taken and there can be no doubt about it.

The hon. Member Mr. Omkar has referred to a case in his constituency. There was a dispute between the political sufferer and his alienees and the Harijans. Political sufferer was given 12 years back in Banaganpalle. Subsequently that political sufferer sold it. That case was referred to the Court. The Court said there was a condition that the political sufferer should not sell it, and therefore it had held the transaction invalid. But in appeal the District Court had not agreed with the sub-court. Ultimately it came to the Government. The Board said that the political sufferer ought not to have sold it ; the issue was whether 5% gairon existed in that village or not. When it came to the Government we have remanded back. We have not decided either in the favour of the political prisoner or anybody saying that it might be decided whether there is 5% land and whether the Harijans whom the land was given in 1971-72 so that both could

be accommodated, i. e., the persons to whom the Eksaar permission was given and also the political sufferer to whom this land was given. We would assure the hon. Member and this House that injustice, would not be done.

So far as freedom-fighters pension is concerned, the hon. Leader of the Opposition said that there has been collusion and that many people are getting away with it. I would say that Government has been vigilant enough and in the case as many as 36 persons who have taken this freedom-fighters pension, their pension has been stopped by the State Government. We have referred it to the Central Government also and if I read and the list district-wise it would take time.,. We are always trying to help all the freedom-fighters. The hon. Member said that the subject of freedom-fighters is in the Revenue Department. We are merely a post-office ; whenever a freedom-fighter application came for pension it was straightaway sent to the Central Government. It was the Central Government who always put queries and who sent back to us for enquiry. Naturally for these points which they have raised we have to get information from the District authorities. It is not as if somebody's palm should be greased and that is why there is delay. There are hundreds of applications now. Even if an application is rejected, it is again brought forth. Therefore there has been delay. I hope hon. Members would agree and withdraw their cut motions.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—అధ్యక్షా, పట్టా పాస్ బుక్కు అనేటటువంటివి,
1-00 p. m. రెవిన్యూ కోడ్, విలేజి మాన్యువల్ గురించి గత 5 సంవత్సరాలనుంచి శాసనసభ
సమావేశాలలో లాండు రెవిన్యూ పద్దు వచ్చినప్పుడల్లా చర్చ జరగడం, ప్రభుత్వం
తప్పకుండా అమలులోకి తీసుకొని వస్తామని చెప్పడం జరుగుతున్నది. కాని పట్టా
పాస్ బుక్ స్వరూపం ఇంతవరకు కూడా లేదు. ఎప్పుడో బ్రిటిష్ కాలంలో
పబ్లిష్ చేసిన విలేజి మాన్యువల్ తప్ప అప్ టు డేట్ లేదు. రెవిన్యూ కోడ్
కూడా తయారు కాలేదు. వీటి గురించి ప్రభుత్వం ఆలోచన చేసి ఏదైనా కార్య
క్రమం రూపొందిస్తుందా? 1974లో ఆంధ్ర ప్రదేశ్ టెనన్సీ యాక్టుకు అమెండు
మెంటు పాస్ చేసాము. కాని దానిని అమలు జరిపే గెజిట్ ఇంతవరకూ ఇష్యూ
కాలేదు. దానివల్ల కనీసం 10 లక్షల మంది టెనంట్సు పర్మనెంటు రైట్ ఆఫ్
అక్యుపెన్సీ కోల్పోయారు. అందుచేత దానిని ఎప్పుడు అమలులోకి తీసుకొని
రావడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుంది ?

*Sri P. Narasa Reddy :—So far as the passbooks are concerned we have issued 27.23 lakh pass-books but we have slowed down because on the Punjab pattern we want to include the map of the land and also see if the registration entries could be brought in long with valuation and other details which we had already prescribed relating to extent etc. A group of officers were sent to the Punjab Government

to get all the details but that would take much time and therefore we thought that after the land ceiling matters are over we will have that. The same applies for the Tenancy Act. We have deferred it for the present because enquiries simultaneously with regard to land ceiling and tenancy may create some problems. First the land record has to be brought uptodate. That is first on our agenda and the rest could only be finished after the work relating to ceilings is over: otherwise we fear there might be some manipulation.

కుమారి ఎమ్. కమలమ్మ :— అధ్యక్షా, సర్వీసు ఇనాములను ఎప్పుడు ఎబాలిష్ చేస్తారు ? వాటిని మార్చి లోపల పట్టాలు చేస్తారా ? మా దగ్గర హసన్‌నహర్ అనే కాలువ ఉంది. దానిలో ఎప్పుడూ నీళ్ల రావు. అటువంటి చోట తరిమీద పన్ను వేస్తున్నారు. అది మాఫీ చేయడానికి ఆలోచన చేస్తారా ?

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— యిప్పుడు 27 లక్షలు పంచాము, ఇంకా 4 లక్షలు మిగిలింది, అది కూడా పంచుతామని అన్నారు. ఎక్కడెక్కడ పంచారో ఆ డిటెయిల్స్ ఇస్తే బాగుంటుంది. పాస్‌బుక్ విషయంలో ఇంకో 30 సంవత్సరాలు అయినా కూడా వస్తాయో రావో ? ఇప్పటికి 30 సంవత్సరాల నుంచి ఇస్తాము అంటు న్నారు. కాని ఇంతవరకూ ఆ కార్యక్రమం జరుగలేదు. ఆ పాస్‌బుక్ ఇస్తే ఆ రైతుకు ఎంత భూమి ఉన్నది లోన్సుకు వెళ్లిన చోట తెలుస్తుంది. లోన్సు దొరుకు తాయి. ఇక విలేజి ఆఫీసర్సుకు 50,60 రూపాయలు ఇస్తే వారు ఏమి పని చేయ గలుగుతారు ? అది చాలక వచ్చినటువంటి రెవిన్యూ కాజేస్తున్నారు. కాబట్టి వారికి వేతనం పెంచాలి. దాని విషయంలో మీరు ఏమి చెబుతారు ?

